ప్రజాస్వామ్యబద్ధంగా నడవాల్సిన మనఫెడరల్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన రెండు మార్పులు అందరూ పరిగణనలోకి తీసుకొని లాభనష్టాలను బేరీజు వేసుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రజాస్వామ్య పరిధిలో ఏర్పడిన రాజ్యాంగం మనది. రాజకీయ పార్టీలు ఎన్నికల ద్వారా అధికారంలోకి వస్తాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వతంగా ఒకేపార్టీ నిలదొక్కుకోవడానికి రాజ్యాంగ పరిధిలో కాకుండా పరిపాలనా యంత్రాంగం పరిధిలో, చట్టసభలో నిర్ణయాలు అనుకూలంగా తీసుకోవాలనుకోవడం తప్పులేదు. కానీ ప్రాథమిక రాజ్యాంగ సూత్రాలను అతిక్రమించకూడదు. ఆ ఎరుకతో ప్రజాస్వామ్య విలువలను ఎన్నుకోబడిన ప్రభుత్వాలు పాటించకతప్పదు. పాటించనప్పుడు, హక్కుల పరిరక్షణలో గళం ఎత్తకతప్పదు. ప్రజలను ఎడ్యుకేట్ చేయవలసిన బాధ్యత మీడియా మీద, ప్రజాస్వామ్య పరిరక్షకుల మీద ఉంది. సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి అన్ని విధాలా బాధ్యుడై, జవాబుదారీగా ఉండే సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ (సి.ఇ.సి)ని ఎంపిక చేసే ప్యానల్‌లో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (ప్రధానమంత్రి నేతృత్వంలో) ప్రతిపక్ష నాయకుడితోపాటు సభ్యులుగా పార్లమెంట్ చట్టాన్ని ఈ విషయంలో తెచ్చేంతవరకూ ఉండాలని సుప్రీంకోర్టు మార్చి నెలలో రూలింగ్ ఇచ్చింది. కానీ ఆగస్టు 10, 2023న కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లులో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రధానమంత్రి ఎంపిక చేసిన కేబినెట్ మినిస్టర్, ప్రతిపక్ష నాయకుడు సెలక్షన్ ప్యానల్‌లో ఉండాలని ప్రతిపాదించింది. ఇది వివాదాస్పదంగా మారింది. సహజంగానే విపక్షాలు గగ్గోలు పెడ్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తమను సమర్థించే, తమ చెప్పుచేతల్లో ఉండే సెంట్రల్ ఎలక్షన్ కమిటీని ఏర్పరిచే ఈ విధానాన్ని ప్రతిపక్షాలే కాదు, చాలా మంది తప్పుపడుతున్నారు. అయితే మరికొందరు సుప్రీంకోర్టు రూలింగ్‌ను సపోర్ట్ చేసేవారు కూడా అసలు సమస్యే లేదు. కావాలని పనిలేని మేధావులు దీన్ని సమస్యగా సృష్టిస్తున్నారు. నిజానికి కోర్టు చెప్పింది ఒకటయితే విషయానికి రంగుపులిమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని సమస్య కానిదానిని సమస్యగా చిత్రీకరిస్తున్నారు.సుప్రీంకోర్టు అన్నదల్లా ఒక్కటే. ఇంతవరకూ ఈ విషయంలో ఎందుకు చట్టాన్ని చేయలేదు. రాజ్యాంగం ఈ విషయంలో చట్టం చేయాలని సూచించింది కదా! మీరు చట్టం చేసేవరకూ మేము సూచించిన ప్రకారం ప్యానల్ సి.ఇ.సిని, ఇ.సిలను ఎంపిక చేస్తుంది. అంతవరకూ ప్యానల్‌లో సభ్యులు మేము చెప్పిన విధంగా ఉంటారు. పార్లమెంట్‌కు చట్టాలు చేసే అధికారం ఉంది. సుప్రీంకోర్టుకు ఆ చట్టాలను న్యాయపరిధిలో సమీక్షించే అధికారం ఉంది అని మాత్రమే చెప్పింది అని అంటారు. అసలు సమస్య ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ నియామకాలలో తమకు అనుకూలంగా వ్యవహరించే వారినే ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, అదే నిజమైతే ఇది పెద్ద సమస్యగానే భావించకతప్పదు. ప్రజాస్వామ్య విధానాలను ప్రభుత్వం బలహీనపరిచే ఏ అంశాన్ని అయినా, చట్టాన్ని అయినా కోర్టులు, ప్రజాభిప్రాయాలు సరిచేయక తప్పదు. సుప్రీంకోర్టు 2017లో ఇచ్చిన ఒక జడ్జిమెంట్‌లో చట్టం లేకపోయినా ఎలక్షన్ కమిషన్ పనితీరును ముఖ్యంగా కొత్తగా స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎలక్షన్ కమిషనర్ సుకుమార్ సేన్ మొట్టమొదటి ఎలక్షన్‌ను నిర్వహించిన తీరును ప్రశంసించింది. అదే విధంగా శేషన్,ఎలక్షన్ కమిషన్ మీద ప్రజలు గౌరవాన్ని పెంపొందించుకునేలా పనిచేశారని కూడా మెచ్చుకుంది. ఎగ్జిక్యూటివ్, కమిషన్‌లోని సభ్యులను, చీఫ్‌నూ సెలెక్టు చేయడం (ఇంతవరకూ రాజ్యాంగంలో చెప్పినట్లుగా కమిషన్‌ను చట్టప్రకారం ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టకపోవడం వల్ల)జరుగుతున్న విధానాన్ని మార్చక తప్పదన్న సూచనను సుప్రీంకోర్టు చేయడం సహేతుకమే! ఐఎయస్ ఆఫీసర్లను, ఇతర బ్యూరోక్రాట్స్‌ను సభ్యులుగా నియమించడం వల్ల ఇప్పటి వరకూ ఎన్నో విషయాల్లో విమర్శలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు రాజ్యసభలో ప్రతిపాదించిన బిల్లులోనిఅంశం ఒక విషయాన్ని స్పష్టపరుస్తున్నది.ఆ బిల్లు చట్టమవుతే, ప్రధాన మంత్రి, తోటి మంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఆ ప్యానల్‌లో ఉన్నా తమకిష్టమైన ఎలక్షన్ కమిషనర్లను నియమించుకొనే అవకాశాన్ని పొందుతారు. ఇది ఎంతవరకు సమంజసం? శేషన్ లాంటివాళ్లు నూటికో కోటికో ఒక్కరు ఉంటారు.ఏకసభ్య కమిషన్‌గా ఉన్నప్పుడు శేషన్ పని విధానం నిక్కచ్చిగా ఉండేది. త్రిసభ్య కమిషన్‌గా మారినప్పుడు శేషన్ లాంటివారు కూడా బలహీనంగా మారకతప్పని పరిస్థితి చూశాం. సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్ పాటించడానికే బిల్లు ప్రభుత్వం తీసుకొని వచ్చింది. పార్లమెంటులో ఏ విధంగా చర్చలు జరుపుతారో చూడాల్సి ఉంది.ఎన్నికలు పక్షపాత రహితంగా నిర్వర్తించాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్‌ది. దానిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కొత్తగా స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో ఎన్నికల కమిషన్ ఒకటి ఉందని, ఎన్నికలు సక్రమంగా నిర్వహించే బాధ్యతా, సర్వహక్కులు ఉన్నాయని చాలా మందికి తెలియదు. ఇప్పుడు అందరికీ అవగాహనలో ఉన్న విషయం ఎన్నికల కమిషన్‌లో ఎవరు ఉన్నా ప్రభుత్వాల చేతుల్లో కీలుబొమ్మలు కాకూడదని.మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఎన్నికల కమిషనర్‌ను తొలగించడం. ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులో సి.ఇ.సిని తొలగించాలంటే సుప్రీంకోర్టు జడ్జిని తొలగించే విధానాన్నే పాటించాలి. ఇ.సిలను కూడా ఆ విధంగానే తొలగించాలి అని ఉంది. కానీ నిపుణులు బిల్లులోని ఈ అంశాన్ని అంగీకరించడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 క్లాజ్ 5 ప్రకారం సి.ఇ.సి, ఇ.సిల సర్వీసు విధానాలను పార్లమెంట్ చట్టంగా తేవాలి. కానీ సి.ఇ.సి విషయంలో సుప్రీంకోర్టు జడ్జీని తొలగించే విధానాన్ని పాటించాలి. ఇ.సిలను తొలగించడం, సి.ఇ.సి సిఫార్సుమేరకు ప్రసిడెంట్ ఆఫ్ ఇండియా చేయవచ్చా? రాజ్యాంగంలోని ఈ నిబంధనను పార్లమెంట్ సవరించలేదు. రాజ్యాంగం సవరిస్తేనే అది సాధ్యం. ఇలాంటివి కూలంకషంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా వివాదరహితమైన, నిష్పాక్షికతను పాటించే కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఉంటేనే ప్రజలలో ఎన్నికలన్నా, ప్రజాస్వామ్యం అన్నా విశ్వాసం సడలదు. ఆ బాధ్యత ఏ పార్టీ అధికారంలో ఉన్నా తీసుకోకతప్పదు. అప్పుడే రాజ్యాంగాన్ని పది కాలాలపాటు ప్రజాశ్రేయస్సు కోసం ప్రజాస్వామ్య విలువల కోసం నిలిపినవాళ్లమవుతాం.ఎలక్షన్ కమిషన్ అంశంలోని మార్పుని అటుంచితే మరో ముఖ్యమైన మార్పు కేంద్ర ప్రభుత్వం ఆలోచనలలో ఉందని మీడియా బహిర్గతం చేయడం వల్ల ఆ అంశం చర్చనీయాంశంగా మారటమే కాదు ప్రజాస్వామ్యానికి మరో సవాలుగా మారబోతున్నదా అన్న అనుమానాలకు కూడా తావిస్తున్నది. సిబిఐని ఇడిని (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను) అంటే రెండు సంస్థల అధినేతలను చీఫ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కిందికి తెచ్చి ప్రధానమంత్రికి రిపోర్టు చేసేవిధానాన్ని ఆలోచిస్తున్నారని ప్రభుత్వ వర్గాల వల్ల తెలుస్తున్నది. అది నిజమో కాదో పూర్తిగా తెలియదు. సార్వత్రిక ఎన్నికలు కొన్ని నెలల్లో జరగబోయే ముందు సిబిఐ, ఇడి చర్యలు ప్రతిపక్షాలే కాకుండా కోర్టులే విమర్శిస్తున్న ఈ తరుణంలో ఇలాంటి చర్యను కేంద్రప్రభుత్వం తలపెట్టే మరిన్ని విమర్శలకు తావిచ్చినట్లవుతుంది. సంజయ్‌కుమార్ మిశ్రాను సి.ఇ.వోగా (ఆయన ఇ.డి డైరెక్టర్ పదవి సెప్టెంబర్ 15కు ముగుస్తుంది) ఈలోపు నియమిస్తారనే ఊహాగానాలకు మీడియా తెరలేపింది. ఇ.డి, ఆర్థిక నేరాలతోపాటు, మనీలాండరింగ్, ఫారిన్ ఎక్చేంజ్ మానేజ్‌మెంట్ యాక్ట్ విషయాలను చూస్తుంది. సి.బి.ఐ అవినీతి కేసులను పరిష్కరిస్తుంది. ఈ రెండు వ్యవస్థల కేసులు 'ఓవర్ లాప్' అవుతున్నాయన్న విషయాన్ని దృష్టిలోఉంచుకొని ప్రభుత్వం ఈ ఆలోచన చేస్తున్నట్లుగా వినికిడి. మిశ్రా ఈ పదవిలోకి వస్తారన్న వదంతి మరిన్ని విమర్శలకు దారితీస్తుంది.ఇ.డిగా 2018 నుంచి ఉన్నారు. మిశ్రా పదవీకాలంలో చాలామంది విపక్ష నాయకులు కేసులు ఎదుర్కొన్నారని అంటారు. బిజెపికి అందుకే ఈ అధికారి దగ్గరయ్యారని విపక్షాలు ఆడిపోసుకుంటున్నాయి. సుప్రీంకోర్టు కూడా ఈ అధికారి పదవిని పదేపదే పొడిగించటాన్ని ఖండించడమే కాకుండా 'వీరొక్కరేనా ఈ పదవిని నిర్వహించడానికి అర్హులు' అన్న రీతిలో కూడా ప్రశ్నించింది. ఇన్ని విమర్శల మధ్య కేంద్ర ప్రభుత్వం మిశ్రాకు ఈ కొత్త పదవిని కట్టబెట్టాలన్న ఆలోచనను చాలా మంది హర్షించలేకపోతున్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత కేంద్రప్రభుత్వం ఇలాంటి విమర్శలను ఎదుర్కొనటం కొంచెం ఇబ్బంది కలిగించే పరిణామమే. అయితే ప్రజాస్వామ్యం మనదేశంలో మనగలగటానికి కారణం వివేచనను, జ్ఞానాన్ని తోసిరాజనే ప్రభుత్వాధినేతలు లేకపోవడం. ఎమర్జెన్సీ విధించిన ప్రధాని ఇందిరాగాంధీ, వేలసంవత్సరాల్లో కూడా అలాంటి చర్య ఉండదు అని విపరీత పరిణామాలకు కారణమైన ఎమర్జెన్సీని ఉపసంహరించుకొని ఎన్నికలు పెట్టడమే కాకుండా అపజయాన్ని ధైర్యంగా స్వీకరించింది. అదేవిధంగా వాజ్‌పాయ్ లాంటి నాయకులు ప్రజాస్వామ్య పరిధులు దాటడానికి ఎన్నడూ సాహసించలేదు. సాధ్యమైనంతవరకు సమన్వయంతోనే పాలన సాగించి ప్రజలకు ప్రీతిపాత్రులయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి కూడా తన పార్టీని బలోపేతం చేయాలనే ప్రయత్నిస్తారు తప్ప ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, ఆచరించడానికే కృషిచేస్తారనే విశ్వాసం ప్రజలలో ఉంది. అందుకనే రెండుసార్లు విజయఢంకా మోగించి మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మెజార్టీ ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ చర్యా తలపెట్టరనే నమ్మకం ఉంది. ఆ విధంగా ఉండాలని, అప్పుడే ప్రజాస్వామ్యం ఈ దేశంలో బలంగా వేళ్లానుకుంటుందని ఆశిద్దాం. ●

# జీవనోపాధి కల్పించలేని చదువులు వ్యర్థం!

బుగ్గన మధుసూదనరెడ్డి

కోటి విద్యలు కూటి కోసమే అంటారు కానీ ఎంతో విలువైన డిగ్రీ చదువులు సైతం పొట్ట నింపలేని దారుణ పరిస్థితి. కేంద్రంలో ఏ ప్రభుత్వమున్నా ఏమున్నది గర్వకారణం. అటు యుపిఏ సర్కారు అయితేనేమి ఇటు ఎన్డీయే సర్కారు అయితేనేమి దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించడంలో వారి విద్య అర్హతకు తగ్గట్లు ఉద్యోగం కల్పించడంలో మాత్రం మనదేశ పాలకులు ఘోర వైఫల్యం చెందుతూనే ఉన్నారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి వాటి ద్వారా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండిపోయి ఉన్న పరిశ్రమలే సమస్యల వలయంలో చిక్కుకొని దేశవ్యాప్తంగా మూతపడుతుంటే ముఖ్యంగా గత రెండేళ్లు కరోనా మహమ్మారి విలయతాండవం చేయడంతో ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో చాలా పరిశ్రమ యజమానులు చేతులెత్తేసి ఆయా పరిశ్రమలను షట్‌డౌన్ చేసేశారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. మరీ దేశవ్యాప్తంగా మూతపడిన చిన్న, పెద్దతరహా పరిశ్రమల పునరుద్ధరణకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం, ఆయా పరిశ్రమలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంలో మన కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతారాహిత్యంతో, నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుండటం అటు పరిశ్రమల యాజమాన్యాలు, ఇటు అందులో ఉద్యోగం కోల్పోయిన నిరుద్యోగులు కూడా ఈ దారుణ వైఖరి ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు అనేది ఎవరూ కాదనలేని పచ్చి నిజం. మరోవైపు ఎన్నికలముందు దేశవ్యాప్తంగా ఆయా పార్టీల నాయకులు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తాం మీ జీవితాలలో వెలుగు నింపుతాం అని వాగ్దానం చేసిన



ఆ నోటి నుండే తీరా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు తమ ఇంటిని చక్కబెట్టుకోవాలనే పేరాశ, దురాశతో కొంత మంది నాయకులు ఉన్న పరిశ్రమలలోనే రాజకీయాలు నడిపేకాసులు దండుకొని ఆ పరిశ్రమల, ఫ్యాక్టరీల ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా మోసపూరిత వ్యక్తిత్వంతో నిరుద్యోగుల ఉసురు తీస్తున్న వైనం కూడా చాలా హాస్యాస్పదమైన, సిగ్గుచేటైన విషయం. ఇలా ఏ విధంగా చూసినా చదువుకున్న పేద, మధ్యతరగతి యువత తమ పొట్టనింపుకోవడం, తనకున్న విద్యతో డిగ్రీలతో తన కుటుంబ సభ్యులను పోషించుకోవడం కూడా గగన కుసుమంగా పరిణమించడం అత్యంత బాధాకరం. అయితే కొద్దోగొప్పో ఆస్తులు ఉన్న చదువుకున్న యువతకు నిరుద్యోగం అనేది పెద్ద సమస్యగా పరిణమించదు. అదే ముందూ వెనుక ఏమి లేని చదువుకున్న నిరుపేద, మధ్యతరగతి యువత ఎటూ పాలుపోలేని స్థితిలో వ్యవసాయ కూలీలుగా, ఆయా పరిశ్రమలలో కార్మికులుగా మారిపోయే దారుణ పరిస్థితులను కల్పించుకుంటున్నారు అనేది అక్షరసత్యం. ఏదిఏమైనా ఈ నిరుద్యోగ సమస్య మూలాన యువత ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి చదివించిన తల్లిదండ్రులకు సరైన న్యాయం చేయలేక సతమతమవుతున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఏదైనా జీవనోపాధి కల్పించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే దేశవ్యాప్తంగా ఉన్నత చదువులు అభ్యసించిన పేద, మధ్యతరగతి యువత జీవనోపాధి లభించక తీవ్ర నిరాశ నిస్పృహాలకులోనై మరో గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గు చూపే ప్రమాద పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం.ఇక దేశవ్యాప్తంగా అలాంటి దౌర్భాగ్యస్థితి ఏర్పడకుండా ఉండాలంటే ఈ ఎన్డీయే ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జీవనభృతి కల్పించి యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలి.నిరుద్యోగ యువత బతుకుచిత్రం మారాలి.వారు తిండి,బట్టకు, గూడుకు ఎలాంటి ఢోకా లేకుండా జీవించే రోజు ఒకటి రావాలని మనమంతా కోరుకుందాం. ●

# స్కూళ్లలో మొబైల్‌ఫోన్ల నిషేధం సాధ్యాసాధ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరగతి గదుల్లో మొబైల్ ఫోన్ల వినియోగం, వినియోగ సమయం, నియంత్రణ కోసం మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యాసంస్థలలో మొబైల్ ఫోన్ వినియోగం కోసం జారీ చేసిన మార్గదర్శకాలు ఏమిటంటే ఏ ఉపాధ్యాయుడూ మొబైల్ ఫోన్లను తరగతి గదులకు తీసుకువెళ్లకూడదు. ఉపాధ్యాయులు బోధనా సమయాల్లో సొంత ప్రయోజనాల కోసం వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం నిషేధించబడింది. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయునితో సహా ఉదయం వారి వారి హాజరును వేసిన వెంటనే తమ మొబైల్ ఫోన్లను సైలెంట్ మోడ్‌లో ఉంచాలి. ఒక ఉపాధ్యాయుడు బోధన కోసం మొబైల్ ఫోన్‌ను ఉపయోగించాలని భావిస్తే దాని గురించి తాను ముందుగానే తమ లెసన్‌ప్లాన్‌లో మొబైల్ ఎందుకు ఉపయోగించాలనుకుంటున్నామో రాసి ప్రధానోపాధ్యాయుని దగ్గర ఆ లెసన్‌ప్లాన్‌లో సంతకం చేయించుకొని ధ్రువీకరించుకున్న తర్వాత మొబైల్‌ని ఉపయోగించాలి. ఇది స్పష్టంగా పేర్కొన్న విద్యా లక్ష్యాల ఆధారంగా ఉండాలి. ఏదైనా అనివార్య కారణాల వల్ల మొబైల్ ఫోన్ తీసుకోవాల్సిన సందర్భం వచ్చినప్పుడు ఉపాధ్యాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. సరైన కారణాలను నిర్వహించాల్సిన రిజిస్టర్‌లో నమోదు చేయాలి. కారణం కచ్చితంగా వివరంగా ఉండాలి. పరిపాలనా బాధ్యతలలో మొబైల్ వినియోగం గురించి వివరణ ఏమిటంటే మొబైల్ వినియోగం అవసరమయ్యే అడ్మినిస్ట్రేటివ్ పనులు, ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు మార్కింగ్ యాప్, మధ్యాహ్నభోజన పథకం, జగనన్నగోరు ముద్ద, ఇతర సూచించిన కార్యకలాపాలు బోధన సమయం ప్రారంభానికి ముందే చేయాలి. అనగా ఉదయం 9.30కి ముందు లేదా సాయంత్రం 4గంటల తర్వాత మాత్రమే వాడాలి. ఈ నియమాలను అనుసరించకపోతే ఎటువంటి క్రమశిక్షణా చర్యలు అమలు చేస్తారంటే స్కూళ్లలో మొబైల్ ఫోన్ నిషేధం ఆదేశాలను పాటించకుంటే అటువంటి చర్యలను తీవ్రంగా పరిగణించబడి కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఏ ఉపాధ్యాయుడు అయినా బోధనా సమయంలో సెల్‌ఫోన్



వినియోగ విధానాన్ని ఉల్లంఘిస్తే ఈ కింది దశలలో చర్యలు తీసుకోబడతాయి. స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగించడం మొదటి సారి గమనించినప్పుడు ప్రధానోపాధ్యాయులు లేదా పర్యవేక్షణాధికారి ద్వారా ఉపాధ్యాయుని మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. పాఠశాల రోజు ముగిసే వరకు ఆఫీసు గదిలో ఉంచబడుతుంది. రోజు చివరిలో ఇంకోసారి ఈ నేరాన్ని పునరావృతం చేయకూడదని వారిని మందలించి వారి ఫోన్ వారికి ఇవ్వడం జరుగుతుంది. మరలా రెండవసారి కూడా మొబైల్ ఫోన్ టీచర్ వినియోగిస్తుంటే ప్రధానోపాధ్యాయులు ద్వారా మొబైల్ ఫోన్ లాక్కోబడుతుంది. మండల విద్యాశాఖాధికారికి ఈ విషయాన్ని తెలియపరచి పాఠశాల రోజు ముగిసే వరకు ఆఫీసురూమ్‌లో ఉంచబడుతుంది. తర్వాత తగు వివరణ ఇచ్చి మండల విద్యాశాఖాధికారి దగ్గర నుంచి ఉపాధ్యాయులు తమ ఫోన్‌ని తీసుకోవాలి. మరలా మూడవసారి కూడా మొబైల్ ఫోన్ వాడితే ఫోన్ స్వాధీనం చేసుకొని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపడం జరుగుతుంది. తప్పు చేసిన ఉపాధ్యాయులు తగు వివరణ ఇచ్చి ఆ వివరణని తమ సర్వీసు పుస్తకంలో నమోదు చేసి తమ మొబైల్ ఫోన్ తీసుకోవలసి ఉంటుంది. స్కూళ్లలో మొబైల్ ఫోన్ల నిషేధం శుభపరిణామంగా చెప్పవచ్చు. దీనివల్ల ఉపాధ్యాయులు తమ బోధనా సమయాన్ని పూర్తి స్థాయిలో తరగతి బోధనకే వినియోగించే వెసులుబాటు కలుగుతుంది. అయితే ప్రతీరోజూ అనేక ఆన్‌లైన్ పనులు ఉపాధ్యాయులపై ఉంచి మొబైల్ ఫోను వినియోగంపై నిషేధం విధించిన మాత్రాన ప్రభుత్వం అనుకున్న లక్ష్యం చేరకపోవచ్చు. విద్యార్థుల అడ్మిషన్స్, అటెండెన్స్, మధ్యాహ్నభోజన పథకం నిర్వహణ, టాయిలెట్స్ మెయింటెనెన్స్ పర్యవేక్షణ, జెవికె కిట్లు పంపిణీ, షూ కొలతలు,నాడునేడు సంబంధించిన యాప్స్, పరీక్ష మార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, గతంలో స్కూలులో నిర్వహించే ఫార్మేటివ్ పరీక్షా ప్రశ్నాపత్రాలను కూడా మొబైల్‌లో వాట్సాప్ ద్వారా పంపించిన పరిస్థితి ఉంది. అదే విధంగా ఉపాధ్యాయులకు డ్యూటీ ఆర్డర్స్ కూడా వాట్సాప్ ద్వారా పంపించిన సందర్భాలు ఉంటున్నాయి. గతంలో ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ ఆన్‌లైన్ దీక్ష యాప్ ద్వారా ఉపాధ్యాయులు పూర్తి చేశారు. ఉపాధ్యాయుల శిక్షణకోసం, సమావేశాల కోసం యూట్యూబ్, వెబెక్స్ లాంటి ఆన్‌లైన్ సాధనాలు వినియోగిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ మొబైల్ ఫోన్ వినియోగంపై నిషేధం విధించడంతో ప్రయోజనం ఎంతవరకు సఫలీకృతం అవుతుందో చూడాలి. ప్రతిరోజూ ఏదో ఒక ఆన్‌లైన్ పనులు అత్యవసరం అంటూ ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్లు వినియోగించేలా చేయడం తగదు. కాబట్టి ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనులు పూర్తిగా తగ్గించి తర్వాత మొబైల్ ఫోను వినియోగంపై నిషేధం విధించాలి. ●

# యుకెలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సమస్య

## వందల విమానాలు రద్దు!



**లండన్, ఆగస్టు 29:** యూకేలోని ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో తాజాగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు కావడమో, ఆలస్యంగా నడవడమో చోటు చేసుకొంటున్నాయి. భారీ సంఖ్యలో ప్రజలు యూకే విమానాశ్రయాల్లో పడిగాపులు కాస్తున్నారు. అంతేకాకుండా యూకేకు రావాల్సిన విమానాల్లో కూడా జాప్యం చోటు చేసుకోవడంతో వేలాది మంది విదేశాల్లోనే చిక్కుకుపోయారు. ఈ సాంకేతిక సమస్యను కొన్ని గంటల వ్యవధిలోనే సరిచేశారు. కానీ విమానయాన సర్వీసుల్లో, ఎయిర్‌పోర్టుల్లో జాప్యం కొనసాగుతోంది. ఈ పరిస్థితి కొన్ని రోజుల పాటు కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిపై హీత్రూ విమానాశ్రయం ఓ ప్రకటనల విడుదల చేసింది. 'విమాన సర్వీసు షెడ్యూల్ అమల్లో అంతరాయం ఏర్పడింది. దీంతో మంగళవారం టిక్కెట్లు బుక్‌చేసుకొన్న వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు విమానయాన సంస్థను సంప్రదించండి' అని వెల్లడించింది. ఇకర గాట్విక్ ఎయిర్‌పోర్టు మాత్రం మంగళవారం నుంచి సాధారణ షెడ్యూల్‌లో విమానాలను నడపాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తోంది. కానీ ప్రయాణికులు విమానాల స్టేటస్‌ను ఎయిర్‌లైన్స్ వద్ద ధ్రువీకరించుకొని బయల్దేరాలని వెల్లడించింది. లూటన్ ఎయిర్ పోర్టులో షెడ్యూల్ జాప్యాలు నెలకొన్నాయి.

యూకేలోని నాట్స్ తొలుత ఆటోమేటెడ్ ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్‌లో సమస్యను సోమవారం మధ్యాహ్నం గుర్తించింది. దాదాపు నాలుగు గంటల పాటు ఇది మొరాయించినట్లు తెలుస్తోంది. దీంతో విమానాల షెడ్యూల్ ఆటోమెటిక్ వ్యవస్థలో సమస్యలు మొదలయ్యాయి. ఈ కారణంగా సిబ్బంది మాన్యువల్‌గా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో జాప్యం మొదలైంది. ఈ లోపాన్ని గుర్తించిన వెంటనే సరిచేసినట్లు నాట్స్ వెల్లడించింది. కాకపోతే విమాన ప్రయాణాలు సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని తెలిపింది. ప్రస్తుతం బ్రిటిష్ ఎయిర్‌వేస్, వర్జిన్ అట్లాంటిక్, టీయూఐ తదితర సంస్థల విమాన ప్రయాణాల్లో జాప్యం నెలకొంది. దీనిపై నాట్స్ స్పందిస్తూ, 'మేము ఈ లోపం కారణంగా ప్రభావిత సర్వీసులను సాధారణస్థితికి చేర్చేందుకు విమానయాన సంస్థలు, సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాం. మా ఇంజినీర్లు జాగ్రత్తగా ఫ్లైట్ ప్లానింగ్ సిస్టమ్ పనితీరును గమనిస్తున్నారు. మేము సాధారణ స్థితికి చేరతాం' అని వెల్లడించింది. ఫ్లైట్ రాడార్ 14 ప్రకారం లండన్‌లోని హీత్రూ ఎయిర్‌పోర్టులో సోమవారం ఒక్క రోజే 142 విమాన సర్వీసులు రద్దు కాగా, 289 సర్వీసుల్లో జాప్యం నెలకొంది. ఇక గాట్విక్ ఎయిర్‌పోర్టులో 111 విమానాలు రద్దు కాగా, 253సర్వీసుల్లో జాప్యంజరిగింది. మొత్తంగా యూకేకు రాకపోకలు జరిపే 1200 విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. దాదాపు మొత్తం మీరు 2,00,000 మంది ప్రయాణికులు దీనికి ప్రభావితమై ఉంటారని అంచనా వేస్తున్నారు. బ్రిటన్‌కు చెందిన ఎకానమీ ఎయిర్‌లైన్స్ సంస్థ ఇజిజెట్ మంగళవారం 80 విమానాలను రద్దుచేసింది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ 60 విమానాలు రద్దు చేసింది.



# కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి

## 11 యేళ్లకుపైగా తగ్గుతోన్న జీవితకాలం

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని ఢిల్లీ కొనసాగుతున్నట్లు తాజా అధ్యయనంలో పేర్కొన్నది. ప్రస్తుత కాలుష్య స్థాయి ఇదే రీతిలో కొనసాగితే ఇక్కడి ప్రజలు 11.9 యేళ్ల జీవితకాలాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపింది. యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన 'ది ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్'లో ఈ వివరాలు వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన కాలుష్య స్థాయిల కంటే ఇక్కడ చాలా ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది.

దేశంలో 67.4 శాతం మంది కాలుష్య స్థాయిలు ఎక్కువంగా ఉన్న ప్రాంతాల్లోనే జీవిస్తున్నారని తాజా నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా పిఎం 2.5 కారణంగా దేశ ప్రజల సరారి ఆయుర్దాయం 5.3 యేళ్లు తగ్గిపోతోందని తెలిపింది. ఢిల్లీని ప్రపంచలోనే అత్యంత కాలుష్య నగరంగా పేర్కొన్న ఎక్యూఎల్ఐ.. డబ్ల్యుహెచ్‌వో ప్రమాణాలతో పోల్చి ఇక్కడున్న 1.8 కోట్ల మంది ప్రజలు తమ జీవితకాలంలో 11.9 యేళ్లను ఈ కాలుష్యం కారణంగా కోల్పోనున్నారని తెలిపింది. అత్యంత తక్కువ కాలుష్యమున్న పంజాబ్‌లోని పఠాన్‌కోట్ జిల్లాలోనూ ప్రమాదకర కాలుష్య స్థాయిలు (పిఎం 2.5) డబ్ల్యుహెచ్ఒ ప్రమాణాల కంటే ఏడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇక్కడి ప్రజల ఆయుష్షు కూడా 3.1 యేళ్లు తగ్గిపోతుందని అంచనా వేసింది.

ఉత్తరాదిన కాలుష్యానికి భౌగోళిక, వాతావరణ అంశాలు కారణమైనప్పటికీ.. మానవ ప్రమేయంతోనూ భారీ స్థాయిలో కాలుష్యం పేరుకుపోతోందని తెలిపింది. దేశంలో మిగతా ప్రదేశాలతో పోలిస్తే ఇక్కడి జనాభా సాంద్రత మూడురెట్లు ఎక్కువగా ఉండటం, తద్వారా వహనాలు, నివాస ప్రాంతాలు, వ్యవసాయ సంబంధిత పనులతో కాలుష్యం మరింతగా పెరిగిపోతోందని పేర్కొంది. కాలుష్యం కారణంగా బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, చైనా, నైజీరియా, ఇండొనేసియా దేశాల్లోని ప్రజలు ఒకటి నుంచి ఆరేళ్లకుపైగా తమ జీవితకాలాన్ని కోల్పోతునా్రని తాజా నివేదిక వెల్లడించింది.

# ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఆసక్తి

## ఇస్రో ట్విటర్ ఖాతాలో ట్రెండ్ అవుతున్న శ్రీహరికోట




ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు ఉపకరణాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 29 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2న ప్రయోగించనున్న ఆదిత్య ఎల్1పై దేశంలో ఆసక్తి పెరిగింది. ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగం సరికొత్త చరిత్ర సృష్టించడంతో సూర్య పరిశోధనల కోసం ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్1 ఎప్పుడెప్పుడా అని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇందుకు తగ్గట్లే ఇస్రో ట్విట్టర్ ఎక్స్‌లో శ్రీహరికోట పేరు ట్రెండవుతోంది. సెప్టెంబర్ 2 మధ్యాహ్నం 11.50 గంటలకు జరగనున్న పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను ప్రయోగించనున్నారు. ఆ సమయంలో పిఎస్ఎల్‌వి ప్రయోగ వీక్షణ కోసం అప్పుడే ఆన్‌లైన్ దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి ప్రయోగ సమయం రోజే ఎల్1 పరిధిలోకి ఉపగ్రహం చేరే అవకాశాల్లేవు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రాంజ్-1 (ఎల్1) అనే చోట హాలో కక్ష్యలో ఉపగ్రహం చేరి సూర్యుడిపై పరిశోధనలు చేస్తుంది. ఇందుకుగాను నాలుగు నెలలకు పైగా సమయం పడుతుంది.

చంద్రయాన్-3 అంచలంచెలు దాటుకొని 3 లక్షల 80 వేల కిలోమీటర్లు చేరేందుకు 41 రోజుల సమయం పట్టింది. ఇది ప్రస్తుతం సుమారు నాలుగింతల ప్రయాణం ఎక్కువ చేయాల్సి ఉంది. అయితే భూకక్ష్యలో సౌర కక్ష్యలో తిరిగే అవసరం లేకుండా అంతరిక్ష కక్ష్య నుంచి నేరుగా లాగ్రాంజ్-1 ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్న కారణంగా నాలుగు నెలల సమయం సరిపోతుందని కొందరు అంటున్నారు. ఈ ఆదిత్య ఎల్1లో ఏడు ఉపకరణాలను సూర్య పరిశోధనల కోసం పంపిస్తున్నారు. వాటిని ఇప్పటికే రాకెట్ శీర్షభాగంలో ఉన్న ఆదిత్య ఎల్1లో అమర్చి ఉన్నారు. అమెరికా, జపాన్, యూరోపియన్ స్పేస్ ఏజన్సీ, చైనాల తర్వాత సూర్య పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న 5వ దేశం మనది. సూర్యగోళం నుంచి ప్రసరించే అత్యంత శక్తివంతమైన కాంతి ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు వీలుగా ఆదిత్య ఎల్1లో అమర్చిన ఏడు పేలోడ్లు పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ఇందులో నాలుగు పేలోడ్లు నేరుగా సూర్యుడిని అధ్యయనం చేస్తే మిగతా మూడు పేలోడ్లు సమీపంలోని సౌర రుణువులు, అయస్కాంత క్షేత్రాల గురించి శోధిస్తాయి. అందుకనే వీటిని రెండు విభాగాలుగా ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో అమర్చి ఉన్నారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్ఎల్‌వి సి-57 ప్రయోగం జరగనుంది. ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి లాంచ్ రిహార్సల్స్ అనంతరం గురువారం వర్చువల్ విధానంలో ఎంఆర్ఆర్ సమావేశం జరపనున్నారు. శ్రీహరికోటలో ప్రస్తుతం ఆదిత్య ఎల్1 ప్రయోగంపై ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు.

### మూడు కొత్త చట్టాలు అముల్లోకి వస్తే

# ఏ కేసు రెండేళ్లకు మించి కొనసాగదు

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**గాంధీనగర్, ఆగస్టు 29:** నూతనంగా మార్పులు చేసిన ఐపిసి, సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలు ద్వారా ఎటువంటి కేసైనా తీర్పు రావడానికి రెండేళ్లకు మించి పట్టదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. గాంధీనగర్‌లోని వెస్ట్రన్ జోనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ 26వ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఈ సమావేశానికి గుజరాత్, మహారాష్ట్ర, గోవా, దాద్రా, నగర్ హవేలీ, డామన్ దయ్యూలకు చెందిన ముఖ్య మంత్రులు, పాలకులు భూపేంద్ర పటేల్, ఏక్‌నాథ్‌షిండే, ప్రమోద్ సావంత్, ప్రఫుల్‌పటేల్ హాజరయ్యారు. అలాగే మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, పశ్చిమ జోన్‌లోని వివిధ రాష్ట్రాల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఇటీవల పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కొత్త బిల్లులు .. భారతీయ న్యాయ సంహిత బిల్లు-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బిల్, 2023, భారతీయ సాక్ష్య బిల్, 2023 ఉభయ సభలఆమోదం పొందిన తర్వాత ఏ కేసు కూడా రెండేళ్లకు మించి కొనసాగే అవకాశం ఉండదని, తద్వారా 70 శాతం న్యాయ వ్యవస్థపై వ్యతిరేక భావాన్ని తొలగించగలుగుతా మని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఉటంకిస్తూ ఓ అధికార ప్రకటన వెలువడింది.

# ఇమ్రాన్‌కు తోషాఖానా కేసులో శిక్ష నిలిపివేత



**ఇస్లామాబాద్, ఆగస్టు 29:** పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి, పాక్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. తోషాఖానా కేసులో ఆయకు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు నిలిపివేసింది. తోషాఖానా అవినీతి కేసులో తనకు పడ్డ శిక్షను రద్దు చేయాలంటూ ఇమ్రాన్ దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ పూర్తి చేసిన హైకోర్టు సోమవారమే తీర్పును రిజర్వ్ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అమిర్ ఫారూఖ్, జస్టిస్ తారీఖ్ మహ్మద్ జహంగిరిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ప్రకటించింది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగాఉన్న సమయంలో ఆయనకు వచ్చిన బహుమతులను 'తోషాఖానా' నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అమ్ముకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలోనే కేసు నమోదైంది. ఈ కేసులో ఇస్లామాబాద్‌లోని జిల్లా, సెషన్స్ కోర్టు ఆగస్టు 5న ఇమ్రాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించింది. అంతేకాకుండా ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. తీర్పు వెలువడిన వెంటనే అరెస్టయిన ఇమ్రాన్, ప్రస్తుతం పంజాబ్ ప్రావిన్స్‌లోని అటక్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేయగా, ఇస్లామాబాద్ హైకోర్టు దీన్ని నిలిపివేసింది.

# 'ఇందిరాగాంధీ చంద్రుడి వద్దకు చేరుకున్నప్పుడు'!

## మరోసారి తడబడిన మమత



**కోల్‌కతా, ఆగస్టు 29:** పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ మరోసారి తడబాటుకు గురయ్యారు. మాజీప్రధాని ఇందిరాగాంధీ చంద్రుడి పైకి వెళ్లారంటూ వ్యాఖ్యానించి నెట్టింట ట్రోలింగ్‌కు గురయ్యారు. ఇటీవల భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 విజయం గురించి వెల్లడిస్తూ ఆమె ఇదే తరహాలో మాట్లాడారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో సోవియట్ యూనియన్‌కు చెందిన రాకెట్‌లో భారత్‌కు చెందిన రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లారు. దీని గురించి మమతా బెనర్జీ తాజాగా మాట్లాడుతూ 'ఇందిరాగాంధీ చంద్రుడి వద్దకు చేరుకున్నప్పుడు అక్కడినుంచి హిందుస్థాన్‌ఎలా ఉందని రాకేశ్‌ను అడిగారు. ప్రపంచంలోనే ఉత్తమంగా ఉందని ఆయన బదులిచ్చారు' అంటూ ఆమె ఓ కార్యక్రమంలో మాట్లాడేశారు. వాస్తవానికి రాకేశ్ శర్మ వెళ్లింది అంతరిక్షంలోకి కానీ ఆమె మాత్రం చంద్రుడిపైకి అని ప్రస్తావించారు. అదీనూ ఇందిరా గాంధీ వెళ్లారని ప్రస్తావించడం విశేషం. దీంతో ఆమె వ్యాఖ్యలపై పలువురు విమర్శలు గుప్పిస్తు న్నారు. ఇటీవల చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంలో కూడా ఇలాగే మమత మాట్లాడుతూ, రాకేశ్ శర్మ గురించి ప్రస్తావించారు. అయితే రాకేశ్ శర్మకు బదులు రాకేశ్ రోషన్ అని అన్నారు. దాంతో బాలీవుడ్ నటుడు, నిర్మాత రాకేశ్ రోషన్ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చారు. దాంతో నెట్టింట్లో మీమ్స్ హల్‌చల్‌చేశాయి.

# ఇండోనేషియాలో 3 భారీ భూకంపాలు

**బాలి, ఆగస్టు 29:** లోపల అగ్నిపర్వతాలతో ఉన్న ఇండోనేషియాలో మరోసారి భారీ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 7గా నమోదైంది. మంగళవారం ఉదయం 4 గంటలకు ఈ భూకంపం వచ్చినట్లు తెలిపారు. దీని తర్వాత బాలీ తీరంలో 6.1 తీవ్రతతో మరో భూకంపం, ఆ తర్వాత లొంబోక్ దీవుల్లో 6.5 తీవ్రతతో మూడో భూకంపం వచ్చాయి. మొదటి భూకంపం బాలికి ఉత్తరాన సముద్ర లోతుల్లో వచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మొలాజికల్ సెంటర్ (ఇఎంఎస్‌సి) తెలిపింది. ఇండోనేషియా మటారమ్‌కి ఉత్తరాన 203 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఇది భూమికి 516 కిలోమీటర్ల లోతులో ఉందని తెలిసింది. అంత లోతులో రావడం వల్లే ఉపరితలంపై పెద్దగా సమస్య ఏదీ రాలేదు. అందువల్ల ఈ భూకంపాల వల్ల ఎలాంటి సునామీ సమస్యా లేదని అమెరికా జియోలాజికల్ ఏజెన్సీలు తెలిపాయి. బాలీలో అంతర్జాతీయ పర్యాటకులు భూప్రకంపనలను ఫీల్ అయ్యారు. వారంతా హోటళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. అయితే అక్కడ ఏ భవనాలూ దెబ్బతినలేదని తెలిసింది. ఇండోనేషియా అగ్నిపర్వతాలతో కూడిన భూమిపై ఉంది. అందువల్ల లోపల అగ్నిపర్వతాలు తరచూ పేలడం, బద్ధలవ్వడం వంటివి జరుగుతున్నాయి.



# చైనాలో 25యేళ్లలోపు పెళ్లి చేసుకుంటే రివార్డ్

**బీజింగ్, ఆగస్టు 29:** చైనాలో జననాల రేటు గణనీయంగా తగ్గుతుండడంతో స్థానిక యంత్రాంగాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. తాజాగా 25 లేదా అంతకంటే తక్కువ వయసులో వివాహం చేసుకునే యువతులకు రివార్డు అందనుంది. జెజియాంగ్ రాష్ట్రంలోని చాంగ్షాన్ కౌంటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన చైనా ప్రస్తుతం తగ్గిపోతున్న జననాల రేటుతో కలవరపడుతోంది. ఈ క్రమంలోనే యువతులు తగిన వయసులో వివాహం చేసుకునేందుకు, పిల్లలను కనేలా ప్రోత్సహించే చర్యల్లో భాగంగా చాంగ్షాన్ నగదు ప్రోత్సాహకాన్ని తీసుకువచ్చింది. 25 లేదా అంతకంటే తక్కువ వయసులో వివాహం చేసుకునే యువతులకు దానిని అందించనుంది. అయితే అది మొదటి వివాహం అయి ఉండాలి. నగదు పథకం కింద వెయ్యి యువాన్లు ఇస్తుంది. ఆ తర్వాత కూడా పిల్లల సంరక్షణ, విద్య విషయంలోనూ సబ్సిడీలు ఇచ్చి జంటలకు ఆర్థికంగా సహకరించనుంది. చైనాలో స్త్రీ, పురుషుల కనీస వివాహ వయసు 20, 22గా ఉంది. ప్రజలు చిన్న కుటుంబాలకు అలవాటు పడడం, జీవన వ్యయాలుపెరగడం, సాంస్కృతిక మార్పులు వంటి కారణాలతో పెళ్లి చేసుకునే జంటల సంఖ్య తగ్గిపోతోంది. 2022లో చైనా పౌర సంబంధాల వ్యవహారాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2021తో పోలిస్తే 2022లో వివాహం చేసుకునే వారి సంఖ్య 10.5 శాతం తగ్గిపోయింది.

2021లో 7.63 మిలియన్ల జంటలు వివాహం చేసుకోగా, 2022లో 6.8 మిలియన్ల జంటలు పెళ్లిళ్లు చేసుకున్నట్లు తెలిపింది. 1986 నుంచి ఇప్పటివరకు చైనాలో నమోదైనవివాహాల్లో గతేడాదే అతి తక్కువ వివాహాలు జరిగినట్లు వెల్లడించింది. అలాగే సంతానోత్పత్తి రేటు అతి తక్కువగా ఉంది. 2022లో అది 1.09కి పడిపోయిందని గణాంకాలు వెల్లడించాయి.

# దేశంలో కరోనా తాజాకేసులు-23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,056కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,618మంది కోలుకోగా 1509 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,648కి చేరగా, 80,21,908 మంది వరకు కోలుకున్నారు. 1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,212కి చేరింది.అందులో 68,34,251 మందికోలుకున్నారు.71,949మంది మరణించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

### తనిఖీలు నిర్వహించిన భద్రత సిబ్బంది

**శంషాబాద్ ఆగస్టు29, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది.ఈ ఘటన సోమవారం ఉదయం జరగగా..విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎయిర్‌పోర్టులో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి కంట్రోల్ రూమ్‌కు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చాడు. ఈ వ్యక్తి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తన కుమారుడు పొరపాటున ఆ మెయిల్ పెట్టాడని క్షమించాలని వేడుకున్నాడు. అయినప్పటికి భద్రతా సిబ్బంది పోలీసులు అన్ని విధాలుగా విచారణ ప్రారంభించారు.బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్‌తో సిఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు మొత్తం తనిఖీలు నిర్వహించారు.చివరకు బాంబు లేదని అధికారులు తేల్చారు. మెయిల్ ఆధారంగా దుండగుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# 'రాహుల్ చెప్పింది నిజమే'

## చైనా మ్యాప్‌పై సంజయ్ రౌత్ వ్యాఖ్యలు



**ముంబై, ఆగస్టు 29:** భారత భూభాగం విషయంలో చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. అరుణాచల్ ప్రదేశ్, అక్షాయ్ చిన్ వంటి వివాదాస్పద భూభాగాలను తమ దేశంలో అంతర్భాగంగా పేర్కొంటూ ఓ మ్యాప్ విడుదల చేసింది. ఇది భారత్‌లో రాజకీయ దుమారానికి తెరలేపింది. దీనిపై శివసేన (యుబిటి) ఎంపీ సంజయ్ రౌత్ స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. లడఖ్‌లోకి చైనా ప్రవేశించిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు నిజమేనని తేలిందన్నారు. 'మన ప్రధాని మోడీ ఇటీవల బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కొంతసేపు ముచ్చటించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే చైనా ఈ మాప్‌ను విడుదల చేసింది. లడఖ్‌లోని ప్యాంగ్యాంగ్ లోయ వద్ద చైనా మన భూభాగాన్ని లాక్కుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని అర్థమవుతోంది. ఇప్పుడు చైనా అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తోంది. మీకు ధైర్యముంటే, చైనాపై సర్జికల్ దాడులు చేయండి' అంటూ మోడీ ప్రభుత్వంపై రౌత్ ధ్వజమెత్తారు.

ఇటీవల లడఖ్‌లో పర్యటించిన సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 'లడఖ్ ఒక వ్యూహాత్మక ప్రాంతం. ఇక్కడ వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా లాక్కుందన్న విషయం స్పష్టం. స్థానికులందరికీ ఈ విషయం తెలుసు. అయితే లడఖ్‌లో ఒక్క అంగుళం కూడా చైనా ఆక్రమించలేదని ప్రధాని మోడీ చెప్పడం బాధాకరం. ఇది అబద్ధం' అని వ్యాఖ్యలు చేశారు. దీన్ని ఉద్దేశిస్తూనే రౌత్ తాజాగా విమర్శలు చేశారు. ఇదిలా ఉండగా, 2023 సంవత్సరానికి సంబంధించి చైనా సోమవారం ఓస్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేసింది. సరిహద్దుల్లోని వివాదాస్పద ప్రాంతాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, అక్షాయ్ చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా ఆ మ్యాప్‌లో సూచించింది. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. ఇప్పటికే భారత్ పలుమార్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయినా చైనా తన తీరును మార్చుకోలేదు.

# కాలం చెల్లిన ఇమ్మిగ్రేషన్ మార్చండి

## యుఎస్ కాంగ్రెస్‌ను కోరిన బైడెన్ ప్రభుత్వం

**వాషింగ్టన్, ఆగస్టు 29:** అమెరికాలో కాలం చెల్లిన ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మార్చాలని బైడెన్ కార్యవర్గం దేశ కాంగ్రెస్‌ను కోరింది. ఈ విషయాన్ని శ్వేత సౌధం సోమవారం వెల్లడించింది. ప్రస్తుత విధానంలో కొన్ని తాత్కాలిక వీసాలపై ఉన్న ఉద్యోగులు ఉపాధి కోల్పోతే, కొత్త ఉద్యోగం వెతుక్కోవడం, వేరే రకం వీసా పొందడం లేదా స్వదేశానికి వెళ్లడానికి కేవలం 60 రోజుల వ్యవధి మాత్రమే ఉంటోంది. 'కాలం చెల్లిన దయనీయమైన ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మార్చాలని ఇప్పటికే చాలా సార్లు కాంగ్రెస్‌కు చెప్పాం. 20 యేళ్ల క్రితం మార్పులు జరిగిన తాత్కాలిక వీసా విధానం మొత్తాన్ని అప్‌డేట్ చేసే విషయంలో మేము చాలా స్పష్టంగా ఉన్నాం. కాంగ్రెస్ దాని పని అది పూర్తి చేసి, చట్టాన్ని ఆమోదించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం మనం ఉన్న 21 శతాబ్దానికి అనుగుణంగా వీసా విధానాలను మార్చాల్సిన అవసరం ఉంది' అని శ్వేత సౌధం ప్రెస్ సెక్రటరీ కరీన్ జేన్ రోజువారీ ప్రెస్‌మీట్‌లో పేర్కొన్నారు.

జోబైడెన్ అధికారంలోకి వచ్చిన తొలిరోజే ఇమ్మిగ్రేషన్ చట్టంలో నాలుగో సవరణను ముందుకు తీసుకొచ్చారని కరీన్ గుర్తుచేశారు. ఆయన ఇమ్మిగ్రేషన్ చట్టంలో నాలుగో సవరణను ముందుకు తీసుకొచ్చారని కరీన్ గుర్తుచేశారు. ఆయన ఇమ్మిగ్రేషన్‌లో మార్పులపై చాలా పట్టుదలతో ఉన్నారన్నారు. ఈ కాలం చెల్లిన వ్యవస్థ మార్చాల్సిన అవసరం ఉందని బైడెన్ బలంగా భావిస్తున్నారన్నారు.

# జగనన్న విద్యా దీవెనతో ప్రతి ఇంటా విద్యాదీపాలు

ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాత వార్త :** చదువులతో పేదరికాన్ని ఎదిరిద్దాం ప్రతి ఇంట్లో విద్యాదీపాలు వెలిగిద్దాం ప్రతి ఇంట్లో విద్యాదీపాలు వెలిగిద్దాం అన్న పవిత్ర లక్ష్యంతో రూపొందించిన జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుతుండడంతో రాష్ట్రంలోని ప్రతిఇంటి విద్యా దీపాలు వెలు గుతున్నాయని రాజ్యసభ సభ్యుడు వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన పలు అంశాలపై స్పందించారు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యాదీవెన వసతి దీవెన కింద నాలుగేళ్లలో చేసిన ఖర్చు రూ. 15,600 కోట్లు చేసిందని విద్యారంగంలో సమూల మార్పుల కొరకు ఏకంగా 69, 266 కోట్లు చేసిందని అన్నారు.

**దొంగ ఓట్ల నమోదులో చంద్రబాబు వరల్డ్ ఛాంపియన్**

ఒలింపిక్స్‌లో దొంగ ఓట్ల నమోదు పోటీ ఉంటే చంద్రబాబే వరల్డ్ ఛాంపియన్ అని విజయసాయిరెడ్డి అన్నారు. ఓటర్ల జాబితాలో చంద్రబాబు చేసిన దుర్మార్గా లన్నీ వైఎస్‌ఆర్‌సీపీ సాక్ష్యాధారాలతో సహా ఇసికి వివరించిందని అన్నారు.

**ఓటమికి సాకులు వెతుక్కుంటున్న టిడిపి**

2024లో జరగబోయే ఏపీ ఎన్నికల్లో ఓటమికి టీడీపీ ఇప్పటి నుంచే సాకులు సిద్ధం చేస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం బోగస్ ఓటర్లపై కథలు అల్లారు. రేపు ఈవీఎంలను ట్యాంపరింగ్, ఆ తర్వాత లెక్కింపు సమస్యలే అం టారు. మొదటి సంవత్సరం న్యాయవిద్యార్థి కూడా ఇవన్నీ భారత ఎన్నికల కమిషన్ ఆదేశం కిందకు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం కాదని చెప్పగలరన్నారు.

# ఎన్టీఆర్ పేరు శాశ్వతం కావాలి

- మానవసేవే మాధవసేవ స్ఫూర్తితో ప్రజలకు సేవలు
- గిరిజన ప్రాంతాల్లో 10 చోట్ల ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**కుప్పం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మానవసేవయే మాధవసేవ, ప్రజలే దేవుళ్లు అని దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో తాము ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు మాజీ సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున సంజీవని ఆరోగ్య కేంద్రం, మొబైల్ క్లినిక్ వ్యాన్ (ఆరోగ్యరథం)ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రసంగించారు. సేవా కార్యక్రమాలు చేపట్టాలని భావించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ట్రస్ట్‌ను స్థాపించారన్నారు. ప్రస్తుతం ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం అందించడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామన్నారు.
ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే తాము ముందుంటామని చెపే ్పందుకు గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలో పాడేరు, రంపచోడవరం వంటి పది గిరిజన ప్రాంతాలను ఎంపిక చేశామని అక్కడ కూడా ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఎన్ట్ఆర్ ట్రస్ట్ తరపున హైదరాబాద్ గండిపేటలో స్కూల్, మహిళలకు ప్రత్యేక కాలేజ్ ఏర్పాటు చేశామన్నారు. తాను సాధారణ గృహిణి అని అయితే చంద్రబాబునాయుడు మంత్రిగా ఎంపికైన సందర్భంలో తాను పెద్ద చదువులు చదవకపోయినా తనకు ట్రస్ట్ బాధ్యతలు అప్పగించారన్నారు. మహిళలు అనుకున్నది సాధిస్తారని అందుకు దేవుడు కూడా దారి చూపుతాడని వ్యాఖ్యానించారు. మహిళలు తమ రంగాల్లో పనులను వాయిదా వేసే ఆలోచనలో ఉండరన్నారు. కుప్పంలో పసుపు -కుంకుమ కార్యక్రమం చేపట్టిన తెలుగు మహిళలను అభినందించారు. నారా లోకేష్ మంగళగిరిలో సంజీవని ఆరోగ్య కేంద్రం ఏర్పాటుచేశారని అదే సమయంలో కుప్పంలో ప్రజలకోసం కూడా ఆరోగ్య కేంద్రం ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని పేర్కొన్నారు. సంజీవని ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ప్రాంతాల్లో తప్పకుండా మొబైల్ క్లినిక్ వ్యాన్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. తమ తండ్రి దివంగత ఎన్టీఆర్ పేరిట వంద రూపాయల కాయిన్‌ను రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అంశాన్ని తమ అక్క పురంధేశ్వరి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. దివంగత ఎన్టీఆర్ పేరు ఎల్లప్పుడూ ఉండాలని తమ కోరిక అన్నారు. కుప్పంలో ఇంటి నిర్మాణం కొంత ఆలస్యమైందని ఇంటి నిర్మాణం పూర్తయితే కుప్పానికి సైతం తాము వసా ్తమన్నారు. ప్రజల అభిమానం గొప్పగా ఉంటుందన్నారు. సంక్రాంతి పండగకు నారావారిపల్లికి తమ కుటుంబాలు వెళ్తాయని అక్కడ గడిపే వారం రోజుల సమయంను ఏడాదిపాటు మాట్లాడుకుంటామని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్, పిఇఎస్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంఆర్ దొరస్వామినాయుడు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, శాంతారాం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, స్థానిక నేతలు, తెలుగు మహిళ నేతలు పాల్గొన్నారు.



కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

## ఎపి సిఆర్‌డిఎ పరిధిలోని గ్రామాల నుంచి 500మీ.లోపే

# లేఔట్లకు అనుమతి నిబంధన ఎత్తివేత

**పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు**

**విజయవాడ, ఆగస్టు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్‌డీఏ) పరిధిలోని గ్రామాల నుంచి 500 మీటర్ల లోపే లేఅవుట్లుకు అనుమతినివ్వాలన్న నిబంధనలను ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ మేరకు పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులను జారీ చేసారు. ఫీజుల రూపంలో ఆదాయం కోల్పోవడంతో పాటు ఆర్థిక కార్యకలాపాల, అభివృద్ధిపై ప్రభావం చూపుతున్నందున ఈ నిబంధనను ఎత్తివేయాలన్న సీఆర్‌డీఏ ప్రతిపాదన చేసింది.స్థిరాస్థి వ్యాపారులు ఈ నిబంధనలను ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. విజయవాడ, గుంటూరు, తెనాలి డెవలప్‌మెంట్ అథారిటీ (వీజీటీఎంయూడీఏ) పరిధిలోని వ్యవసాయ భూముల్లో నివాసాల అభివృద్ధికి 2009లో అనుమతించారు. గ్రామాలకు 500ల మీటర్లలోపు వరకే ఇలాంటివి ఆమోదించాలని నిబంధన పెట్టారు. వీజీటీఎంయూడీఏ స్థానంలో ఏపీసీఆర్‌డీఏ ఏర్పడ్డాక గ్రామాలకు 500 మీటర్ల లోపు వేసే లేఅవుట్లనే అనుమతించాలని 2017లో నిర్ణయించారు.ఆ నిబంధనను ప్రభుత్వం ఇప్పుడు తొలిగించింది. ఈ నిబంధనను వెంటనే అమలులోకి రానున్నది.దీని వలన ఫీజుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగే అవకాశం ఉంది.సీఆర్డీఏ పరిధిలోని స్థిరాస్తి(రియల్ ఏస్టేట్) వ్యాపారులకు ప్రయోజనం లభిస్తుంది.సుదీర్ఘకాలం నుంచి ఈ నిబంధన ఎత్తివేత అంశంపై తర్జనభర్జనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా వాటిని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది.



## పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు మూడురోజులు జరిపించిన పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించిన ఈ పవిత్రోత్సవాల్లో మంగళవారం ఉదయం సంపంగిప్రాకారంలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరిజలం, చందనంతో సుగంధద్రవ్యాలతో విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయంత్రం ఉత్సవమూర్తులను ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఈ పవిత్రోత్సవాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,ఆలయ పేష్కార్ శ్రీహరి,అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆలయంలో కల్యాణోత్సవం ,ఊంజల్‌సేవ,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంరణ సేవలను టిటిడి మూడురోజులు రద్దు చేసింది.

## 'గిడుగు' జయంతి మనమంతా గర్వించదగ్గ పర్వదినం: లోకేష్

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు వెలుగు గిడుగు వేంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవటం మనమంతా గర్వించదగ్గ పర్వదినమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. వ్యవహారిక తెలుగు భాషని సామాన్య జనం చెంతకి చేర్చిన మహానుభావుడుని ఈ సందర్భంగా స్మరించుకుందామన్నారు. అమ్మలాంటి తెలుగు, జాతికే వెలుగు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

# మొక్కులు తీర్చుకుంటున్న హారోంహార భక్తులు

- కిటకిటలాడిన సుబ్రమణ్యంస్వామి ఆలయాలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిట లాడాయి. ఆడిమాసంలో ఆడికృత్తిక సంద ర్భంగా భక్తులు విశేష సంఖ్యలో మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఆడికృత్తిక సందర్భంగా మొక్కులు తీర్చుకోవటానికి ఇబ్బంది పడిన వారు తరువాత మూడవ మంగళవారం మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ౹కూడా పసుపు పచ్చ దుస్తులు ధరించి కావడితో కుటుంబసభ్యులతో కలసి మొక్కులు తీర్చుకున్నారు.ఓ వైపు పంబజోళ్ళ వాయిద్యాలతో హారోం హర అంటూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయం లో భక్తుల సంఖ్య కూడా గణనీయంగా కనబడింది.

**కిటకిటలాడిన సుబ్రమణ్యంస్వామి ఆలయాలు**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# దేవుని చెంత సేవాభాగ్యం అదృష్టం

టిటిడి బోర్డు సభ్యులుగా మిలింద్‌కేశవ్‌నర్వేకర్, సౌరభ్‌బోరా ప్రమాణం

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భక్తులకు సేవచేసే భాగ్యం కలగడం తమ అదృష్టంగా



భావిస్తున్నామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని టిటిడి బోర్డు సభ్యులు మిలింద్‌కేశవ్‌నర్వేకర్, సౌరభ్‌బోరా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం 53వ పాలకమండలిలో మహారాష్ట్ర నుండి సభ్యులుగా నియమితులైన వీరిరువురూ మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు.ఉదయం వీరికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం స్వాగతం పలికి స్వామివారి బంగారువాకిలిలో ప్రమాణస్వీకారం చేయించారు. మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్, పేష్కార్ శ్రీహరి, తిరుపతి నగరపాలక సంస్థ ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి నూతన బోర్డు సభ్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు.



## టిటిడికి ద్విచక్రవాహనం విరాళం

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి హీరోమోటోకార్ప్‌సంస్థ గ్లామర్ ద్విచక్రవాహనాన్ని విరాళంగా అందించింది. 97వేల రూపాయలు విలువైన ఈ ద్విచక్రవాహనానికి సంస్థ ప్రతినిధి విజయ్‌కన్నన్ ,టిటిడి తిరుమల డిఐ జానకిరామిరెడ్డి ప్రత్యేక పూజలు చేసి వాహనం తాళం,రికార్డులను అందజేశారు.

## ఎన్టీఆర్ స్మారక నాణెం.. తెలుగుజాతికి దక్కిన గౌరవం

**తిరుపతిలో టిడిపి నేతల ఆనందం**

**తిరుమల, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడుగా...రాజకీయాల్లో సంచలనం సృష్టించి తెలుగుప్రజల ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిచెప్పిన



మహానీయుడు ,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అని, ఆయన పేరున స్మారకనాణెం తీసుకురావడం తెలుగుజాతికి దక్కిన గౌరవంగా తిరుపతిలో టిడిపి నేతలు పేర్కొన్నారు. తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహాయాదవ్, రాష్ట్రపార్టీ కార్యదర్శులు సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, దంపూరి భాస్కర్, బుల్లెట్‌రమణ, నగరపార్టీ అధ్యక్షుడు వట్టికుంట శంకరనారాయణ, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మహేశ్ యాదవ్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, కుమారమ్మ, ఊట్ల సురేంద్రనాయుడు, ఊకా విజయకుమార్, సింగంశెట్టి సుబ్బరామయ్య, ఆనంద్‌యాదవ్, కృష్ణయాదవ్,వెంకీరాయల్, నాగమణి, సింధుజ తదితరులు మంగళవారం ఉదయం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు. ఎన్టీఆర్ స్మారకనాణెం విడుదల తెలుగుప్రజలకు గర్వకారణంగా తెలిపారు.

## 65వ జాతీయ రహదారిపై కారు దగ్ధం

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

**విజయవాడ.ఆగస్టు29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్టణం సమీపంలోని కిలేశపురం దగ్గర 65వ జాతీయ రహదారిపై రన్నింగ్ కారులో మంటలు చెలరేగాయి,విజయవాడ నుంచి హైదారబాద్‌కు కారు వెళ్తుండగా ఈ ప్రమాద ఘటన చోటుచేసు కుంది. కారు నలుదిశలో ఒక్కసారిగా మంటలు కమ్ముకోవడంతో డ్రైవరు అప్రమత్తమై వాహనాన్ని నిలిపేసాడు. ప్రయాణికులను చాకచక్యంగా కిందకు దింపేసాడు, దాంతో ప్రయాణికులు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. గ్యాస్ లీకవ్వడంతో ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. డ్రైవరు ఇది గమనించే లోపలే మంటలు కారును చుట్టుముట్టాయి. కారు వెనుక వస్తున్న వారు ఇది గమనించి హెచ్చరించడంతో డ్రైవరు అలెర్ట్ అయ్యాడు,కారును రోడ్డు పక్కన నిలిపివేసి రిమోట్‌ను వెంటనే ఆపరేట్ చేసి అందులో ఉన్న ప్రయాణికులను దింపేసాడు.వారు అత్యంత జాగ్రత్తగా మంటల నడుమ కిందకు దిగి ప్రాణాలు దక్కించుకున్నారు.అందరు చూస్తుండగానే కారు నడిరోడ్డుపై పూర్తిగా దగ్ధమైంది.



జాతీయ రహదారిపై దగ్ధమవుతున్న కారు

# ఆత్మీయతకు ప్రతిరూపం హరికృష్ణ

- మాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** నిండైన ఆత్మీయతకు, ఆత్మాభిమానానికి ప్రతిరూపం నందమూరి హరికృష్ణ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, శాసన సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, మంత్రిగా ప్రజలకు పార్టీకి ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆత్మీయుడు హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

**నిబద్ధతకు మారుపేరు నందమూరి హరికృష్ణ**

**టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన వర్ధంతిలో నేతల నివాళి**



హరికృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పించిన నేతలు

మాజీమంత్రి, రాజ్యసభ మాజీ సభ్యుడు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి హరికృష్ణ వర్ధంతిని మంగళ వారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పలువురు నేతలు హరికృష్ణ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళుర్పించారు.
హరికృష్ణ రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను ఈసందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు. హరికృష్ణ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్రమీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవీ రమణ, టిడిపి బ్రాహ్మణ సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, టిడిపి కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యులు షేక్ హసన్‌బాషా, హెచ్‌ఆర్డీ సభ్యులు రాజేంద్రప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు దేవినేని శంకర్‌నాయుడు, గంటా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆయన మేనల్లుడిగా ఆత్మీయత పొందటం నా అదృష్టం : లోకేష్**

నిబద్ధతకు నిలువెత్తు రూపం హరి మామయ్య అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళులర్పిం చారు. దూకుడు ఆయన నైజం, కోపం తాత్కాలికం,ప్రేమ శాశ్వతం అని పేర్కొన్నారు. ఆయన మేనల్లుడిగా ఆయన ఆత్మీయత పొందటం నా అదృష్టం అని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా చేపట్టిన పదవులకే వెన్నె తెచ్చిన ఆయన లేని లోటు తీర్చలేనిదని, హరి మామయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళుర్పిస్తున్నానని పేర్కొంటూ లోకేష్ ట్వీట్ చేశారు.



హరికృష్ణ చిత్రపటానికి నివాళులర్పించిన అచ్చెన్నాయుడు, పీతల సుజాత తదితరులు

## హరికృష్ణ ఆశయసాధనకు కృషి

**మాజీమంత్రి అచ్చెన్నాయుడు**

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు నందమూరి హరికృష్ణ రాష్ట్రానికి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. మంగళ వారం అచ్చె న్నాయుడు నివాసంలో హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరి ఆయన సాధనకు పార్టీ కృషిచేస్తుందన్నారు. మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మరొకసారి ఛైర్మన్ ఆఫ్ ది పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఆన్ ట్రాన్స్పోర్ట్, టూరిజం అండ్ కల్చర్‌గా నియమితులైన పూజ్యులు, పెద్దలు, వైఎస్ఆర్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నా గురుతుల్యులు, రాజ్యసభ సభ్యులు గౌరవనీయులు వి.విజయసాయిరెడ్డికి ఇవియే నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి తెలియజేశారు.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

## వైసీపీలో పలువురు చేరిక

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఆధ్వర్యంలో...



11లో

## జగనన్న విద్యా దీవెనతో ప్రతి ఇంటా విద్యాదీపాలు

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

చదువులతో పేదరికాన్ని ఎదిరిద్దాం ప్రతి ఇంట్లో విద్యా దీపాలు వెలిగిద్దాం ప్రతి ఇంట్లో విద్యా దీపాలు వెలిగిద్దాం అన్న పవిత్ర లక్ష్యంతో రూపొందించిన జగనన్న విద్యా దీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబరె్స్మెంట్ అందుతుండడంతో రాష్ట్రంలోని ప్రతి ఇంటి విద్యా దీపాలు వెలుగుతున్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన పలు అంశాలపై స్పందించారు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యాదీవెన వసతి దీవెన కింద నాలుగేళ్లలో చేసిన ఖర్చు రూ. 15,600 కోట్లు చేసిందని విద్యారంగంలో సమూల మార్పుల కొరకు ఏకంగా 69, 266 కోట్లు చేసిందని అన్నారు.

**దొంగ ఓట్లు నమోదులో చంద్రబాబు వరల్డ్ ఛాంపియన్**

ఒలింపిక్స్‌లో దొంగ ఓట్లు నమోదు పోటీ ఉంటే చంద్రబాబే వరల్డ్ మిగతా 11లో

## ఈదలపాక బోనంగి ఎస్టేట్ భూములు కబ్జా చేస్తున్న ఎమ్మెల్యే అనుచరులు



### స్థానిక నాయకులు... చోద్యం చూస్తున్న రెవెన్యూ పోలీసు యంత్రాంగం

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో భూ కబ్జాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రభుత్వ భూములు ఎస్టేట్ భూములు ఇనాం భూములు, ఈదలపాక భోనంగి జమీందార్ జంగాల నారాయణరావు సొంత భూములను కూడా దోచుకోవడంలో ఎమ్మెల్యే అనుచరులకు తిరుగులేకుండా పోయింది. దీనివల్ల ఎన్నో సంవత్సరాల నుంచి కోర్టు చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్న ఈదులపాక బోనంగి జమిందార్ జంగాల నారాయణరావు వారసులకు న్యాయం జరగడం లేదు...కానీ కబ్జా రాయుళ్లకు భూమిని అంటకట్టడంలో స్థానిక అధికారులు కానీ నాయకులు కానీ వెనుకడుగు వేయడం లేదు. వివరాల్లోకెళ్తే ఈదులపాక భోనంగి రెవెన్యూ పరిధిలో ఎస్టేట్ భూములను ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేస్తున్నారని అలాగే తనకు సంబందించిన 610 ఎకరాల జిరాయితీ భూములు కూడా కబ్జాలకు పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్‌కు మిగతా 11లో



## పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

### విశాఖ పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి



11లో



## విశాఖ కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ కొత్త ఆఫీస్ బేరర్లు ఎంపిక



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖపట్నం కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ నిర్వహించి రెండు సంవత్సరాల కాలానికి 2023-2025కి కొత్త ఆఫీస్ బేరర్‌లను ఎన్నుకుంది. కొత్తగా ఎన్నికైన ఆఫీస్ బేరర్లు మిరియాల వేణుగోపాల్, ప్రెసిడెంట్ సినర్జీ షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈవో డైరెక్టర్, సాగి ప్రశాంత్ వైస్ ప్రెసిడెంట్ మెగా సీ షిప్పింగ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, కంచర్ల రోహిత్ సెక్రటరీ కె రామబ్రహ్మం సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈవో, జాయింట్ సెక్రటరీ పి ఆశిష్ క్రిస్టియన్, మెరిలిన షిప్పింగ్ అండ్ మిగతా 11లో

## మన దేవాలయం - మన హక్కు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఎంపీ జీవీఎల్



11లో

## కాటేసిన మద్యం మత్తు

- పెందుర్తి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు





- మందుకొట్టి మితిమీరిన వేగంతో ప్రయాణం
- యానాంకు చెందిన ఐదుగురు యువకులు ప్రయాణం
- ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు - నుజ్జునుజ్జయిన కారు



11లో

## ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త చందనమోహన్‌రావుకు సతీవియోగం



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

గత 40 సంవత్సరాలుగా చందన బ్రదర్స్‌ను నెలకొల్పి అనంతరం సిఎంఆర్‌గా రూపాంతరం చెంది తెలుగు రాష్ట్రాలలో అనేక శాఖలను విస్తరించడంలో ముఖ్యభూమిని పోషించిన చందన మోహనరావు ఆయన ధర్మపత్ని సుబ్బలక్ష్మీ కృషి ఎంతో ఉంది. మంగళవారం చందన సుబ్బలక్ష్మీ స్వర్గస్తులైనారు. నగరంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రజా ప్రతినిధులు చందన మోహనరావును మరియు మావూరి వెంకటరమణను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## విశాఖ ఎన్ఐఏ కోర్టులో కోడి కత్తి కేసు విచారణ

- వచ్చే ఎన్నికల్లోనూ ప్రచార అస్త్రంగా కోడికత్తి కేసు! - ఐదేళ్లవుతున్నా దొరకని బెయిల్
- బెయిల్ కోసం ఎదురు చూస్తున్న జనిపల్లి శ్రీనివాసరావు
- సీఎం జగన్ విశాఖ కోర్టుకు హాజరు కావాలంటూ న్యాయవాది పిటిషన్





11లో

## పారదర్శకంగా పోలీసు నియామ పరీక్షల నిర్వహణ

- ఆధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నాం
- విశాఖపట్నం రేంజ్ డిఐజీ హరికృష్ణ - కైలాసగిరి ఏఆర్ పోలీస్ మైదానంలో అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు - 589 మంది అభ్యర్థుల హాజరు

11లో

## అక్రమ మద్యం విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా



- 79 డిఫెన్స్ మద్యం సీసాలు స్వాధీనం

11లో

## ఇకో-వైజాగ్ అభివృద్ధికి ప్రజా స్పందన స్ఫూర్తిదాయకం : మేయర్

### ఇకో- వైజాగ్ బీచ్ వాక్‌లో పాల్గొన్న బిసిసిఐ ప్రెసిడెంట్ రోజర్, బిన్నీ, జిల్లా కలెక్టర్, డాక్టర్ ఏ.మల్లికార్జున, ఇండియన్ క్రికెటర్ శ్రీకర్ భరత్, ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి



11లో



## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఎట్టిపరిస్థితుల్లో అడ్డుకుంటాను

### ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ.పాల్



జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ.పాల్ విశాఖలో నిరవధిక దీక్ష చేపట్టారు. రూ.8 లక్షల కోట్ల విలువైన పరిశ్రమలను కేవలం రూ.4వేలకోట్లకు తన మిత్రుడికి అప్పగించాలనే ప్రధాని మోదీ ప్రయత్నాన్ని ఎట్టిపరిస్తితుల్లోను అడ్డుకుంటానన్నారు. 'కోర్టు నాకు అవకాశం ఇస్తే రూ.లక్షల కోట్లు విరాళాలుతెచ్చి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడంతో పాటు 10 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తానన్నారు.



## శ్రీప్రకాష్‌లో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

### జాతీయక్రీడా దినోత్సవ వేడుకలు



పాయకరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త

గిడుగువెంకటరామ్మూర్తి పంతులు 161వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరుపుకున్న తెలుగుభాషాదినోత్సవ వేడుకలు అలాగే జాతీయక్రీడా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాహితీవేత్త రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ కార్యకర్త మహమ్మద్ అబ్దుల్ అజీజ్, తెలుగు విశ్రాంత ఉపాధ్యాయులు యాజ్ఞవల్క్యశర్మ శ్రీప్రకాష్ విద్యాసంస్థల హెచ్‌ఆర్ డైరెక్టర్ విపిఎస్‌బి బంగార్రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ విద్యార్థులంతా తెలుగుభాషపట్ల మమకారాన్ని కలిగి ఉండాలని తెలియచేసారు. పోతన పద్యాలను చదవడానికి ఇబ్బందిపడే ఈరోజుల్లో విద్యార్థులు ఉన్నారని వారి దృక్పథం మార్చుకుని చక్కనివిద్యసాహిత్యాన్ని చదవాలని తెలియచేసారు. గురజాడ అప్పారావు అందరికీ ఆదర్శప్రాయులని ఆయనను ఆదర్శంగా తీసుకుని మనమంతా సాహిత్యాన్నిఅభివృద్ధి పరచు కోవడానికి కృషిచేయాలని చెప్పారు. దేశభాషలందు తెలుగులెస్స అన్న శ్రీనాథకవిసార్వభౌములు కుమారసంభవం ఓ కావ్యాల్లో మొట్టమొదటిసారిగా ఎలుగెత్తి చాటారని అనంతరం శ్రీకృష్ణదేవరాయులు వారు ఆమాటను రుజువు పరచారని తెలియచేసారు. అనంతరం తెలుగుభాషాదినోత్సవం పురస్కరించుకుని పాఠశాలవిద్యార్ధులకు నిర్వహించిన బాలగేయాలు చిత్రలేఖనం చిత్రాల పరిశీలన రామాయణం వీటిపై క్విజ్‌పద్యపఠనం తదితర పోటీలలో విజయం సాధించిన విద్యార్ధులకు జాతీయక్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డిశ్రీనివాస్, ప్రధానోపాధ్యాయిని అపర్ణ, తెలుగు ఉపాధ్యాయులు విద్యార్ధులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో టిడిపీలో నూతన ఉత్తేజం : నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రమాకుమారి

పాయకరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త



మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనయుడు లోకేష్ యువగళంపేరుతో చేస్తున్న పాదయాత్ర ద్వారా తెలుగుదేశంపార్టీలో నూతన ఉత్తేజం కనిపిస్తుందని పాయకరావుపేట నియోజకవర్గమహిళా అధ్యక్షు రాలు రమాకుమారి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీపాండు రంగ స్వామిదేవస్థానం ఆవరణలో లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర 200రోజులు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని లోకేష్‌కు మద్దతు ఇస్తున్నారని ఇది తెలుగుదేశం పార్టీవిజయానికి సంకేతం అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకుని టిడిపి అధికారంలోనికి వచ్చిన తర్వాత వారిసమస్యలు తీర్చేందుకు లోకేష్ కృషిచేస్తామని హామీ ఇస్తున్నారన్నారు. ఈసందర్భంగా లోకేష్‌కు రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసారు. అక్కాచెల్లెళ్ళ ఆశీస్సులు ఎప్పుడూ లోకేష్‌కు ఉంటాయని రాఖీపౌర్ణమి సందర్భంగా బుధవారం అక్కాచెల్లెళ్ళు అందరూ లోకేష్‌కు ప్రత్యేకపూజలు చేసి రాఖీ కట్టేందుకు సిద్దం అవుతున్నారని అన్నారు. లోకేష్‌కు ఆభగ వంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని రమాకుమారి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, టిడిపి నాయకులు యాళ్ళవరహాలబాబు, పల్లావిలియంకేరి, సూరాసుబ్రహ్మణ్యం, చింతకాయల రాంబాబు, భాస్కరచౌదరి, జూరెడ్డిప్రసాద్, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, లెక్కలగోవిందు, మలి పెద్దివెంకటరమణ, చిక్కాలశ్రీను, ఆది, పెన్నింటిసూరిబాబు, బొందుకాశీవిశ్వనాధం, గంపలచినరాజు, పిర్లకళ్యాణి, మంజులూరిదుర్గాప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖాగ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం

పాయకరావుపేటరూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ ఇంచార్జు వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు రామ్మూర్తిపంతులు జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటంవద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. విశ్రాంత లెక్చరర్ సీతారామరావు తెలుగు భాషా వైభవాన్ని వివరించారు. తెలుగుభాష గురించి అనేకమంది కవులు గొప్పగా వర్ణించారని దేశభాషలందు తెలుగులెస్సగా శ్రీకృష్ణదేవరాయలు చెప్పేవారన్నారు. తెలుగుభాష తల్లిగర్భంలోనే పుట్టిందని శిశువు ముందుగానే తెలుగు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కాకరకృష్ణ, అప్పారావు, కుమార్ గ్రంథాలయకమిటీసభ్యులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో జాతీయ క్రీడాదినోత్సవాలు

మాకవరపాలెం ఆగస్టు 29 ప్రభాతవార్త



హాకీ క్రీడాకారుడు లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తారని భారత మాజీ సైనికుడు బాక్సింగ్ కోచ్ ఆర్.సన్యాసిరావు అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం జరుపుకున్నారు. అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సన్యాసిరావు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడలకున్న గాయాలవుతాయని కొంతమందిలో అపోహ ఉందన్నారు. బాక్సింగ్ శిక్షణలో సైతం శరీరానికి ఎటువంటి గాయాలు కాకుండా రక్షణ దుస్తులు ధరించడం జరుగుతుందన్నారు. బాక్సింగ్ క్రీడపట్ల ఆసక్తిగలిగినవారు ప్రతీ ఒక్కరికి ఉచితంగా త్వరలో శిక్షణ నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతుందన్నారు. ఆసక్తి అవకాశ ం ఉన్నవారు తనను సంప్రదించాలని సన్యాసిరావు తెలిపారు. కార్యక్రమంలో జాన్‌చంద్ హాకీ క్రీడాకారుడను ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్క విద్యార్థి క్రీడల్లో శిక్షణ పొందాలన్నారు. శరీరం దృఢంగా ఉంటేనే ఆరోగ్యం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో 75కేజీల విభాగంలో వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో బహుమతులు పొందిన బొంతు మౌనిక 32కేజీల విభాగంలో నాలుగు బంగారు రెండు వెండి పతకాలు సాధించిన ఎం.లోవలక్ష్మిని పాల్గొని ఇంజనీరింగ్ విద్యార్ధులకు స్ఫూర్తిగా నిలిచారు. బాక్సింగ్ కోచ్ సన్యాసిరావుకు బాక్సింగ్‌లో వివిధ పతకాలు సాధించిన బొంతు మౌనిక ఎం.లోవలక్ష్మిలను అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఒడివిఎస్ శాఖాధిపతులు డాక్టర్ శ్రీనివాసరావు అవంతి పరిపాలనాధికారి డానియేల్‌రాజ్ విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా దినోత్సవం

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా భారతి చోడవరం ఆధ్వర్యంలో గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆవరణలో క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. పురుషులకు లాంగ్ జంప్ మరియు షార్ట్ పుట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు సాయంత్రం ప్రేమ సమాజంలో నిర్వహించిన బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రేమ సమాజం ప్రసాద్‌రాజు తిరుపతిరావు, టీవీరమరణ, ప్రసాద్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విజేతల వివరాలిలా వున్నాయి. లాంగ్ జంప్ మొదటి బహుమతి వినయ్‌కుమార్, రెండో బహుమతి మారుతి, మూడో బహుమతి పోలీ నాయుడు, షార్ట్ పుట్ విజేతలు మొదటి బహుమతి యశ్వంత్, రెండో బహుమతి విజయన్‌కుమార్, మూడో బహుమతి శివాజీలు వున్నారు. కార్యక్రమంలో క్రీడా భారతి అధ్యక్షుడు గణేష్ డీఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలబాలికలకు జిల్లాస్థాయి పోటీలు



చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

దివ్యాంగ బాలబాలికలకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలను ఏపి సమగ్ర శిక్ష పాఠశాల విద్యాశాఖ అనకాపల్లి, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ సెంటీనియల్ వారి సమన్వయంతో ఈ నెల 30న బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చోడవరంలో నిర్వహించనున్నారు. జూనియర్ మరియు సినీయర్ స్థాయిలలో మేథో పరమైన వైకల్యం కలిగిన వారికి వినికిడి లోపం కలిగిన వారికి దృష్టిలోపం కలిగిని వారికి మరియు శారీరక వైకల్యం కలిగిన వారికి రన్నింగ్ షార్ట్‌పుట్ సాఫ్ట్‌బాల్, స్లోవాకింగ్, డిస్క్ త్రో, లాంగ్‌జంప్, జూవలిన్‌త్రో, అసిస్టెడ్ వాకింగ్ వంటి క్రీడలను నిర్వహించనున్నారని జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం.వెంకటలక్ష్మమ్మ తెలిపారు. జిల్లాలో వున్న 6 నుంచి 18 సంవత్సరాల లోపు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. అలాగే దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జెరాక్స్ తో హాజరు కావాలాన్నారు.

## విద్యార్థికి చెవి వినికిడి పరికారాన్ని అందజేసిన ఎంపి సత్యవతి

కశింకోట ఆగష్టు 29, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం గ్రామనికి చెందిన బోదెపు మాధవరావు,మోహిని దంపతుల కుమారుడు మనోజ్ పుట్టుక పుండి చెవి వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు.ఈ విషయాన్ని స్థానిక వైసీపీ నాయుకులు ద్వారా అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బివి.సత్యవతికి తెలియజేసారు.స్పందించిన ఎంపి సత్యవతి తన ఎంపి నిధుల నుంచి 5 లక్షల రూపాయలతో చెవి వినికిడి పరికరాన్ని కొనుగోలు చేసి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థి తల్లిదండ్రులకు అందజేసారు.విద్యార్థి చనోజ్ తల్లిదండ్రుల తను చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, మండల వైసీపీ నాయకులుగొల్లవిల్లి శ్రీనివాసారవు,ఉపసర్పంచ్ నాగరాజు,జిల్లా ఆసుపత్రి సూపరిడెంటు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## చోడవరంలో మహిళ సమాఖ్య సమావేశం



చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం చోడవరం గ్రామంలో ఏపీ మహిళ సమాఖ్య సమావేశం కనకమహాలక్ష్మీ అధ్యక్షన జరిగింది. సమావేశానికి ప్రధాన కార్యదర్శి బందుల సుబ్బలక్ష్మీ, అధ్యక్షడులు బూసి పరమేశ్వరి హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ సెక్రటరీలు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసలను అత్యాచారం ఖండిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గౌరవిస్తున్నామని చెబుతూ మహిళలకు రక్షణ లేదు. అనేక చట్టాలు మహిళలు పోరాటం చేస్తూ తెచ్చిన చట్టాలను కూడా ప్రతిష్ట చేయలేదు. కానీ మహిళకు జరుగుతున్న అన్యాయాన్ని కూడా అరికట్టకుండా ప్రయత్నం చేసిన బడా బాబులకే కొమ్ము కాస్తూ ఈ దేశంలో ఒక భారతమాత మహిళ అని చెప్పుకుంటూ మహిళలను కించ పరుస్తూ వున్నారు. వీటన్నిటికీ కారణం మద్యం మత్తులో అత్యాచారాలు జరుగుతున్నాయని జగన్ ప్రభుత్వం నేను అధికారంలోకి వస్తే మద్య నిషేదం చేస్తానని చెప్పిందంతా ఏమైందన్నారు. మద్యనిషేధం చేస్తే ఈ రాష్ట్రానికి దేశానికి మహిళలకు రక్షణ కలుగుతుందన్నారు. చోడవరం మండల కమిటీని మహిళ సమైక్య ప్రెసిడెంట్‌గా గుడివాడ లక్ష్మీ, సెక్రటరీగా గుడివాడ లక్ష్మీ, సెక్రటరీగా సోమర్ల దేవి, మిగిలిన కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

## అంగనవాడి సేవలు ఎలా అందుతున్నాయి?

### 'గంపరాయి'గ్రామాన్ని సందర్శించిన ఐసిడిఎస్‌పిడి సూర్యలక్ష్మి

కొయ్యూరు, ఆగస్టు29, ప్రభాతవార్త



అంగనవాడిసేవలు ఎలా అందుతున్నాయి? సేవలు అందేతీరుపై అభిప్రాయం ఏమిటంటూ? మండలంలోని అంతాడపంచాయితీ, గంపరాయి గ్రామస్థులను ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి ఆరాతీసారు. తమగ్రామానికి అంగన వాడిసేవలు అందుబాటులో లేవంటూ, సరైన రోడ్డు సదుపాయంలేదంటూ, పాఠశాల కావాలంటూ ఇటీవల స్పందన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌కు సర్పంచ్ సుర్లచంద్రరావు, గ్రామస్థులు వేర్వేరుగా విన్నవించడం జరిగింది. దీనితో స్పందించిన జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి మంగళవారం గంపరాయి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని బాలింతలు,గర్భిణీలు,పిల్లలకు పౌష్టికాహారం, ఇతర అంగనవాడిసేవలు ఇఎంసింగధార నుండి అందుతున్నతీరుపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించారు. గ్రామానికి మినీఅంగనవాడికేంద్రం మంజూరుకై సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్లచంద్రరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సునీత, మహలక్ష్మి, పలువురు పంచాయితీపెద్దలు, గంపరాయి గ్రామస్థులు పాల్గొన్నారు. కాగా జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు విద్యాశాఖ,ఇంజనీరింగుశాఖ అధికారులు రేపోమాపో గ్రామాన్ని సందర్శించనున్నట్టు తెలుస్తోంది.

## 'టిడిపి'తో శూన్యం..వైసిపితోనే అభివృద్ధి సాధ్యం!

### మరలా జగన్‌ను ఆశీర్వదించండి-'గడపగడప'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఆగస్టు29, ప్రభాతవార్త

చంద్రబాబు నేతృత్వంలోని టిడిపిప్రభుత్వహయాం లో ప్రజలకు ఒరిగింది శూన్యమని, జగన్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం సాధ్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని మర్రివాడ గ్రామసచివాలయం పరిధిలోని లూసాం, బలభద్రం, తాళ్లపాలెం, దొడ్డవరం గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఈ గ్రామాల్లోని ప్రతీ గడపకు వెళ్లి వారికి ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ,అభివృద్ధిఫలాలను అడిగితెలుసు కున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అమ్మఒడి, రైతుభరోసా, చేయూత, దీవెన తదితర సంక్షేమపధకాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్బంగా ఈ గ్రామాల్లో ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ టిడిపినేతలకు దోచుకోవడం, దాచుకోవడం తప్పా ప్రజల అభివృద్ధి,సంక్షేమంపట్టవన్నారు. టిడిపిప్రభుత్వం హాయాంలో ప్రజలకు ఏమీ ఒరిగిందేమీలేదని, చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు ఏమీలేదని ఆమె దుయ్యబట్టారు. మరలా సిఎంగా జగన్‌ను ఆశీర్వదిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో ముందుకు సాగుతాయన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా జగన్‌వెంటే ఉన్నట్టు సర్వేలు చెబుతున్నాయన్నారు. గ్రామాల్లో ఇంకా నెలకొన్న డ్రైనేజీలు, సిసిరోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామసచివాలయ,వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, బిసిడైరెక్టర్ నాగమణి, సచివాలయకన్వీనర్ బండి సుధాకర్, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, డౌనూరుఎంపిటిసి బిడిజన, సర్పంచులు మాదల సత్యవతి, సోమన్నదొర, పొట్టికశ్రీను, ఎంపిడిఒ లాలంసీతయ్య, తహాశీల్దార్ తిరుమలరావు, ఎస్‌ఎంఐజెయి రామకృష్ణ, ఎంఇఒ రాంబాబు,ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, విద్యుత్‌ఎయి నాగేశ్వర్రావు, ఎపిఎం శ్రీనువాస్, ఎపిఒ రాజు, పంచాయితీకార్యదర్శి ఆగూరుఅశోక్, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, నేతలు మాదలచిన్నారావు ధోని బాబ్జి,పాటిశేఖర్, లాలంశేఖర్,నీలాపుసూరిబాబు, లోవరాజు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు..ఆదుకుంటాం..!

### టిడిపి నేత ఖాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఆగస్టు29, ప్రభాతవార్త



అధైర్యపడవద్దనీ, చేతనైనరీతిలో ఆదుకుంటామంటూ టిడిపినేత ఎస్‌కెబిఖాన్‌కు పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి భరోసానిచ్చారు. గతకొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపిమాజీ అధ్యక్షుడు ఖాన్‌ను మంగళవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపిమండలా ధ్యక్షుడు జల్లిబాబులు, సచివాలయకన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, పాటిశేఖర్, సద్దాసావిత్రి తదితరులు రాజేంద్రపాలెంలోని ఖాన్ స్వగృహానికివెళ్లి పరామర్శించారు. సిఎం రిలీఫ్‌ఫండ్‌కు ధరఖాస్తుచేసుకోవాల్సిందిగా సూచించారు. కావాల్సిన సహాయసహకారాలు అందిస్తామని హామీఇచ్చారు. ఎమ్మెల్యే తనను పరామర్శించడంపై ఖాన్ హర్షం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, ఖాన్ కుటుంబీకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన మలసాల దంపతులు



కశింకోట,ఆగష్టు 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం ఎఎస్‌పేట గ్రామనికి చెందిన మాజీ ఎంపీపీ, మాజీ జట్పీటీసి మలసాల ధనమ్మ,విశాఖడైరీ డైరక్టరు మలసాల రమణారావు,తెలుగు యువత జిల్లా ప్రసధానకార్దర్శి మలసాల కుమార్ రాజా,మలసాల భరత్‌కుమార్,అనకాపల్లి మాజీ ఎంపీపీ గంగుపాం నాగేశ్వరరావు మంగళవారం మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ,ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.వీరికి ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.మలసాల దంపతులు గతంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా రాజరీయం నెరిపారు.మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలుపునకు వీరు ఎంతో కృషి చేసి కశింకోట మండలం నుంచి మెజారీ ట తెచ్చేవారు.మలసాల ధనమ్మ ఎంపీపీగా,జడ్పీటీసిగా పని చేసి నియోజకవర్గంలోనే ఎమ్మెల్యే స్థాయికి రాజకీయంగా ఎదిగారు.ధనమ్మకు ఆర్థిక,అంగబలం ఉన్న నేత.తన స్వగ్రామం ఎఎస్‌పేటలో 50 సంవత్సరాలుగా వీరిదే అధికారం.రమణారావు విషయానికోస్తే విశాఖ డెయిరీ డైరక్టరుగా సేవలందిస్తున్నారు.సౌమ్యుడుగా మంచి పేరు ఉంది.ఒక పర్యాయం ఆర్‌ఈసీయస్ ఛైర్మన్‌గా కుడా సేవలందించారు.ఇక వారా కుమారుడు కుమార్‌రాజా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు ప్రధాన అనుచరుడు తెలుగు యువత జిల్లా ప్రధానకార్యదర్శిగా పార్టీలో క్రియాశీలంగా మెలిగారు.అనకాపల్లి మండలం సీతానగం గ్రామానికి చెందిన గంగుపాం నాగేశ్వరావు మండల ఇన్‌జార్జ్‌గా పని చేసారు.వారి సతీమణి అనకాపల్లి ఎంపీపీగా పని చేసారు.అప్పటి ఎమ్మెల్యే దాడి వీరభద్రరావుకు వీరు ప్రధాన అనుచరులుగా ఉండేవారు.రాకీయంగా ధనమ్మ దంపతులు ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి వైసీపీ ప్రభుతకవం వచ్చిన తర్వాత రాజీకీయంగా స్థబ్థతగా ఉండి,మంగళవారం సిఎం జగన్ సమక్షంలో రాజకీయ రీ ఎంట్రీ ఇచ్చారు.ఈ కార్యమ్రంలో రాష్ట్ర ఔటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్,వైసీపీ జిల్లా అధ్యఓడుడు బొడ్డేడ గ్రపసాద్ ఉన్నారు.

## అరటిసాగులో ఆధునిక పద్ధతులపై శాస్త్రవేత్తలు గిరిజన రైతులకు అవగాహన

రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్రకాలనీ గ్రామంలో మంగళవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు డా.వై.యస్.ఆర్ ఉద్యానవన విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త జి.రామానందం ఆద్వర్యంలో అఖిల భారత పండ్ల తోటల సమన్వయ పథకం ట్రైబుల్ సబ్‌ప్లాన్‌లో భాగంగా అరటి పంట సాగులో ఆధునిక పద్ధతులుపై గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. శాస్త్రవేత్త డా.ఎ.స్నేహలతరాణి రైతులకు అరటి సాగు పద్ధతులుపై వివరించారు. గ్రామానికి చెంది అభ్యుదయ రైతులుగా నువ్వా దేవుడు, నువ్వా నరసింహ, గంపా నాగరాజు, నువ్వా అప్పయ్యమ్మలకు ఉచితంగా గ్రాండ్‌నైన్, కర్పూర చక్రకేళి, పచ్చ అరటి రకాల మొక్కలను అందించారు. అరటిలో పొటాష్ ధాతు లోపం నివారణకు చేపట్టాల్సిన పద్ధతులు, ఆకుమచ్చ, వెర్రి తెగులుపై చేపట్టాల్సిన చర్యలను శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.జి.రామానందం, డా.ఎ.స్నేహలతరాణి, రాజవొమ్మంగి సచివాలయ ఉద్యానవన సహాయకులు పుట్టపల్లి రామరాజు, వై.యస్.ఆర్ విద్యాలయ ఏఇఒ మల్లుదొర కింద్రకాలనీ రైతులు పాల్గొన్నారు.

## జబ్బవాపు నివారణకు బిక్యూ వ్యాక్సిన్ సిద్ధం

### మండల పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్



రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల తొమ్మిది వేల తెల్లజాతి పశువులకు జబ్బవాపు వ్యాదికి గురి కాకుండా ముందస్తుగా బిక్యూ వాక్సిన్‌ను వేయడం జరుగుతుందని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ తెలిపారు. 8,100 డోసులు బిక్యూ వ్యాక్సిన్ వచ్చిందన్నారు. సెప్టెంబరు నాలుగో తేదీ నుండి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంబిస్తామన్నారు. తెల్లజాతి ఆవులు, ఎద్దులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, చూడు పశువులకు వ్యాక్సిన్ వేయకూడదన్నారు. సచివాలయ పశువైద్య సహాయకులు ద్వారా వ్యాక్సిన్ సమాచారం ముందుగా తెలియజేస్తామని, రైతులు ఆరోజున పశువులను అందుబాటులో ఉంచాలని డా.తరుణ్‌కుమార్ కోరుతున్నారు.

## 31న రంపచోడవరంలో ఆర్టీయస్ శిక్షణ : మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో ఈనెల 31 తేదీ గురువారం ఉదయం 10 గంటలకు భాను కళ్యాణ మండపంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఆద్వర్యంలో టిడిపి పార్టీ మండల క్లష్టర్ ఇన్‌చార్జిలు, క్లష్టర్ ఇన్‌చార్జులకు ఆర్టీయస్‌పై శిక్షణ కార్యక్రమం ఉన్నదని రాజవొమ్మంగి మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలియజేస్తున్నారు. బోజన విరామం తరువాత టిడిపి పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 200 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా సంఘీబావ పాదయాత్ర ఉంటుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ తెలిపారు. ఈకార్యక్రమానికి మండల నాయకులు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ ఇన్‌చార్జులు తప్పనిసరిగా హాజరు కావాలని పెద్దిరాజు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధికి విద్యుత్ సర్వీసులకు ఆధార్ అనుసంధానం

### ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల గృహా, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు తమసర్వీసు నెంబరుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని మండల ఇన్‌చార్జి ఏఇ గంటి సురేష్‌కుమార్ తెలియజేస్తున్నారు. ప్రభుత్వ పథకాలైన జగన్నన చేయూత, సబ్సిడీ వివిధ పథకాలను ఆధార్ అనుసందానం ఉపయోగకరమన్నారు. విద్యుత్ సర్వీసు ఎవరిపేరు మీద ఉంటే వారే ఫోన్ నెంబరుతో లింక్ అయిన ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న లైన్‌మెన్లు వలంటీర్లు సహాయంతో ఆధార్‌ను సర్వీసు నెంబరుకి లింక్ చేస్తారన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సురేష్‌కుమార్ కోరుతున్నారు.

## తెలుగు భాషా ఉద్యమ పితామహులు గిడుగు వెంకటరామమూర్తి

### ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా.ఎంఆర్‌ఎన్ వర్మ



విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

తెలుగు భాషా ఉద్యమ పితామహులు గిడుగు వెంకటరామమూర్తి అని ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు డా.ఎంఆర్‌ఎన్ వర్మ అన్నారు. మంగళవారం మద్దిలపాలెం సమీపంలో ఉన్న యూజేఎఫ్ కార్యాలయంలో గిడుగు వెంకటరామ మూర్తి జయందిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రనజల వాడుక భాషాలోకి తీసుకువచ్చి వ్యవహారిక భాషలో ఉన్న తియ్యదనాన్ని సౌలభ్యాన్ని తెలియజేప్పిన తెలియజెప్పిన మహనీయులు గిడుగు రామమూర్తి అని అన్నారు. ఈకార్యక్రమంలో జననేత పత్రిక సంపాదకులు దాసరి శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషులు గిడుగు వెంకటరామమూర్తి అని అన్నారు. తెలుగు వ్యవహారిక భాషలోకి తీసుకురావడం వల్ల అందరికీ సౌలభ్యం ఏర్పడి ఏ కొద్దిమందికో పరిమితమైన విద్యను అందరూ అభ్యసించే విధంగా వీఉ పడిందన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు ఎస్ నారాయణరావు మాట్లాడుతూ గిడుగు వెంకటరామమూర్తి వ్యవహారిక భాష అభివృద్ధికి చేసిన కృషిని తెలయజేశారు. ఈకార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శ్రీవారికి సపన తిరుమంజనం

### -స్వామి వారికి, అమ్మవార్లకు సుందర అలంకరణ

జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానములు, వైదిక విజ్ఞాన విపంచి సంయుక్త ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ టిటిడి కళ్యాణమండపంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి శ్రవణానక్షత్రం సందర్భంగా మంగళధ్వని వేదమంత్రాల నడుమ గోవిందనామస్మరణతో శ్రీవైఖానస ఆగమ సాంప్రదాయంలో పి.రంగనాథ ఆచార్యులు వారి బృందం శ్రీభూ నీలా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారికి అత్యంత వైభవంగా వివిధ నది జాలలతో సుగంధ ద్రవ్యములతో స్నపన తిరుమంజనం (అభిషేకం) నిర్వహించారు. అనంతరం స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి పవిత్రములు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప,దీప నైవేద్య మంగళ హారతి మంత్రపుష్పములు చతుర్వేద పారాయణములతో దివ్యమూర్తులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హిమాంసుప్రసాద్ దంపతులు, శృాండిల్య, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ సత్యమూర్తి, ఎహరిసేవ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదములు మహా ప్రసాదము అందచేసారు.

## నా ప్రాణానికి ఏదైనా అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదే బాధ్యత

### -ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ వ్యాఖ్యానం

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

నాప్రాణానికి ఏదైనా అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దే బాధ్యత అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ వ్యాఖ్యానించారు. మంగళవారం విశాఖ స్టీల్ పాల ంట్ ప్రవేటీకరణ చేయకుండా ఆపాలంటూ నిన్నటి నుంచి నిరాహార దీక్ష ను భగ్నం చేసిన విశాఖ పోలీసులు కే ఏ పాల్ విశాఖలోని కేజీహెచ్ హస్పిటల్ కు తరలింపు తనకు ప్రాణ హాని వుంది అంటూ ఆడియో విడుదల చేశారు. తనకు ఏదైన జరిగితే ముఖ్యమంత్రి దే బాధ్యత అని , విశాఖలోని కేజీహెచ్ హాస్పిటల్ నుంచి తప్పించుకున్న తదనంతరం ఆడియో విడుదల బలవంతంగా కే ఏ పాల్‌కు ట్రీట్మెంట్ ఇస్తున్నారంటూ ఆడియోలో కే ఏ పాల్ ఆవేదన వ్యక్తి చేశారు.

## భవిష్యత్‌లో సిఎండిసి అభివృద్ధి చెంది శతవసంతాలు పూర్తిచేసుకోవాలి

జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త



విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో క్రిస్టియన్ మైనార్టీ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సిఎండిసి ద్వితీయ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ క్యాక్రమంలో ముఖ్యఅతిదులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొన్నారు.ఏదైనా సంస్థను ప్రారంభించడం చాలా సులువు అని, ప్రారంభించిన సంస్తను ప్రజలు ఆదరించే విధంగా అభివృద్ధి చేయడం అనేది చాలా కష్టమైన పని అని అలాంటి పనిని సిఎండిసి సంస్థ క్రైస్తవ ప్రజల ఆదరణతో సాధించిందని రాబోయే రోజుల్లో శతవసంతాలు ఈ సంస్థ పూర్తిచేసుకోవాలనిచెప్పారు. సంస్థ వ్యవస్థాపకులు మంచి గుణాలుకల్గిన వారైతేఆ సంస్థ ఖశ్చితంగా ప్రజాదరణను పొందుతుందని దానికి ఉదాహరణ సిఎండిసి అని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవుల సమస్యలపట్ల చిత్తశుద్దితో పనిచేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రైస్తవ సంఘ కాపరులకు గౌరవ వేతనాన్ని ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఇవ్వడం అభినందించాల్సిన విషయం అని పేర్కొన్నారు.నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమంచమని యేసుక్రీస్తు చెప్పిన మాటలను నిజంచేసే విధంగా ఈ సంస్త ముందకు వెళ్ళడం హర్షించదగ్గ విషయమన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. ఎపిక్రిస్టియన్ అడ్వైయిజర్ ఫాదర్ బాలస్వామి మాట్లాడుతూ క్రైస్తవులంతా ఇటువంటి సంస్థలను ఆదర్శంగా తీసుకోవాలని,ఇతరులకు మేలు చేసే విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేయాలని తెలిపారు.ఆర్‌టిఐ కమిషనర్ జోనాథాన్ మాట్లాడుతు అందరిలో మంచిని చూడడం నీ బలహీనత అయితే ఈ ప్రపంచంలో నిన్ను మించిన బలవంతుడు ఎవరు ఉండరన్న నానుడే నిజం చేసే విధంగాఈ యువనాయకులు ఈ సంస్థను నడిపించడం అభినందనీమన్నారు. సభాధ్యక్షతవహించిన ఫౌండర్ ఆఫ్ సిఎండిసి పండు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.సిఎండిసి డైరెక్టర్ గుణశామ్యూల స్వాగత ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమయ్యింది.ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు నెఇయాఎజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, ఎపి క్రైస్తవ సలహాదారు బాలస్వామి, ఆర్‌టిఐ కమిషనర్ జోనాధాన్ పాల్గొన్నారు. సిఎండిసి ట్రెజరర్ రాంబాబు చౌదరి, రాష్ట్రంలోని 26 జిల్లాల ప్రతినిధులు,విజయవాడ వైఎస్సార్‌కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేకంగా అసుస్ స్టోర్ ఏర్పాటు

అల్లిపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా బ్రాండ్ వాణిజ్య కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా తైవనీస సాంకేతిక సంస్థ అసుస్ ఇండియా నేడు తమ ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్‌ను రాజమహేంద్రవరంలో ప్రారంభించింది. ఈనూతన ప్రత్యేకమైన స్టోర్ 295చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండటంతో పాటుగా మొత్తం శ్రేణి ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్స్ హార్డ్‌ఏర్ అందుబాటులో ఉంచుతుంది. వీటిలో అసుస్ ప్రతిష్టాత్మకమైన ఉత్పత్తులు అయినటువంటి వివోబుక్ జెన్‌బుక్ ఫ్లిప్, డెస్కటాప్‌లు, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స ల్యాప్‌టాప్స్‌గేమింగ్ ఆల్ ఇన్ డెస్క్ టాప్స్‌లు యాక్సస‌రీలు అందుబాటులో ఉంటాయి. రాజమంహేంద్రవరం లో బ్రాండ్ కు ఇది మొట్టమొదటి ఎక్సక్లూజివ్ స్టోర దీనితో ఏపీ లో ఆసుస్‌స్టోర్ లసంఖ్య 6కు చేరింది. ఈ విస్తరణ గురించి జిగ్నేష్ భవసార్ నేషనల్ సేల్స్ మేనజర్ అసుస్ ఇండియా మాట్లాడుతూ భారతదేశంలోమా వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్నామని వెల్లడిస్తుండటం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఎస్ఎన్ఆర్‌కు డాక్టర్ శ్యాంబాబు స్మారక పురస్కారం



జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త

డాక్టర్ ఎం.శ్యాంబాబు స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు (ఎస్ఎన్ఆర్) అందుకున్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో ది ఒలింపిక్ అసోసియేషన్ విశాఖపట్నం మంగళవారం నిర్వహించిన వేడుకల్లో ఎస్ఎన్ఆర్‌కు ఈ పురస్కారాన్ని అందజేసింది. ఎయు స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ ఆచార్య ఎన్.విజయ్ మోహన్, ద్రోణాచార్య ఐ.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం, నగదు పురస్కారాన్ని ఎస్ఎన్ఆర్ అందుకున్నారు. ది ఒలింపిక్ అసోసియేషన్ విశాఖపట్నం అధ్యక్షులు ప్రసన్నకుమార్, కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటరావు, నారాయణరావు, సత్యనారాయణ, మోహన్, వాసుదేవమూర్తి సహా వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

### పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి పిలుపు

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త



రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విఎంఆర్‌డిఏ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 63వ వార్డు కాకరలోవలో యువ నాయకులు, వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం రక్తదాన శిబిరం ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలను ప్రజలు విడనాడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రక్తదానం చేయడం వలన పరోక్షంగా మనం ఒకరికి ప్రాణదానం చేసినట్టేనని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను కలవక్కు కోవాలని ఆయన అన్నారు. సురేష్ నాతోపాటు పోటీపడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి కృషిచేస్తున్నారని అని ఆయన అన్నారు.



భవిష్యత్తులో సురేష్ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ముందుగా కేక్ కట్ చేసి సోమాదుల సురేష్ కి తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆడారి ఆనంద్‌కుమార్ ని సురేష్ ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో 63వ వార్డు ఇన్‌చార్జి పీలక రామ్మోహన రెడ్డి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ , 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు, 62వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు 58వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, జెసిఎస కన్వీనర్ బొగవల్లి నాగభూషణం పిల్ల కన్నబాబు పాల్గొన్నారు.

## 16న డా.కళాకృష్ణకు జీవన సాఫల్య పురస్కారం

జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త



భారతీయ శాస్త్రీయ నృత్యాలకు ఆంధ్రనాట్యం, పేరిణి శివతాండవం వంటి తలమానికమైన సొబగులద్దిన డాక్టర్ 'కళాకృష్ణ'కు 'వైశాఖి జీవన సాఫల్య పురస్కారం' అందిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యునెస్కోవారి అంతర్జాతీయ డ్యాన్స్ కౌన్సిల్‌సభ్యత్వం, ఐఎస్ఒ 90001-2008 యోగ్యతా పత్రం కలిగిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 15వ 'వైశాఖి నృత్యోత్సవం' సెప్టెంబర్ 15,16,17 తేదీల్లో రోజూ సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో జరగనుంది. ఈ ఉత్సవాల సందర్భంగా ఏటా నిష్ణాతులను ఎంపికచేసి ప్రతిష్ఠాత్మక పురస్కారాలతో గౌరవించే ఆనవాయితీ ఉంది. ఈ ఏటి ఉత్సవాల రెండోరోజైన 16వ తేదీన జగద్విఖ్యాత నాట్య కారుడు, పరిశోధకుడు, కారణ జన్ముడు కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత కళాకృష్ణను ఈ విశిష్ట గౌరవానికి నిపుణుల కమిటీ ఎంపిక చేసింది. అభినవ సత్యభామగా ప్రపంచ వ్యాప్తంగా వినుతికెక్కి అభిమానులన్ని ఉర్రూతలూగించే అనితర సాధ్యమైనటువంటి రసపోషణం ఈయన సొత్తు. రెండోరోజు ఉత్సవాలను తలమానికంగా కళాకృష్ణ తన బృందంతో పాటునాట్య ప్రదర్శన ఇవ్వనున్నారు. అనంతరం ఆయనకు ఆనాటిఅతిథులు,నిర్వాహకుల చేతుల మీదుగా జీవన సాఫల్య పురస్కారం అందచేయనున్నట్టు వైశాఖినృత్యోత్సవ వ్యవస్థాపక డైరెక్టర్ , 'ద డ్యాన్స్ ఇండియా' ఆంగ్లమాస పత్రిక సంపాదకులు బిఆర్.విక్రమ్‌కుమార్(బత్తిన విక్రమ్‌గౌడ్) తెలిపారు.

## ఇటీవల అనారోగ్యానికి గురైన కార్పొరేటర్ పివి సురేష్‌ను పరామర్శించిన ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యానికి గురైన 60వ వార్డు కార్పొరేటర్ పి వి సురేష్‌ని విశాఖ పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త వీఎంఆర్ ఎంటిఏ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పరామర్శించారు. ఈ మేరకు వార్డు పరిధి జవహర్ నగర్ లోని తన నివాసంలో ఆయన్ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని ఈసందర్భంగా ఆయనకు సూచించారు. ఆయనతో పాటు వార్డుకు చెందిన పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఆయన్ను పరామర్శించారు.

## విశాఖ-నౌపడ, గుణుపూర్ సెక్షన్‌లను తనిఖీ చేసిన డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్




జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త

వాల్తేరు రైల్వే డివిజనల్ మేనేజర్ సౌరబ్‌ప్రసాద్ వాల్తేరు డివిజన్ విశాఖపట్నం-నౌపాడ, గుణుపూర్ సెక్షన్‌లను మంగళవారం తనిఖీలు చేశారు. రైల్వే స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలున్నవి, లేనిది తనిఖీచేసి, ఎంతెంత సరుకు నిల్వ ఉన్నది కూడా పరిశీలించారు. అంతేకాకుండా రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. దీనిలో భాగంగా ఫ్లాట్‌ఫారమ్ ఎత్తువేయడం, లైటింగ్,ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలు, ప్రయాణీకు లకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా,లేదా అని అధికారులను ప్రశ్నించారు. నౌపడా-గుణుపూర్‌సెక్షన్‌లో పబ్లిక్ ప్రతినిధ సంస్థల నాయకులతో చర్చలు జరిపారు. వారు తెలియ చేసిన సలహాలు, సూచనలను, అభ్యర్థనలను విని, వాటి పరిష్కారంకోసం సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (ఈస్ట్)శ్రీ ఎన్‌వి రమణ, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్‌కుమార్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి, సీనియర్‌డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎంఎస్ఎన్ మూర్తి ఇతర అధికారులు, సిబ్బంది ఇన్స్‌పెక్షన్‌లో పాల్గొన్నారు.

## తెలుగు భాషాభివృద్ధికి రామ్మూర్తి పంతులు ఎనలేని కృషి చేశారు

### -ప్రభుత్వ ఉత్తర్వులను , జీఓ కాపీలను తెలుగులోనే విడుదల చేయాలి : మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



కన్నతల్లి లాంటి మాతృభాష అయిన తెలుగు భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గటీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ కోరారు. జీవో కాపీలను అన్ని ఉత్తర్వులను తెలుగులోనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణం వన్ వే ట్రాఫిక్ దగ్గ ఉన్నతెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. తెలుగు భాషాభాషా అభివృద్ధికి రామ్మూర్తి పంతులు ఎనలేని కృషిచేశారని అని అన్నారు. ప్రతి ఏటా తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బిఎస్ఎంకె జోగి నాయుడు, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ఉత్త రామచంద్రరావు తలారి లక్ష్మీప్రసాద్, సూరి సతీష్‌కుమార్, మజ్జెడ శంకరావు,కాండ్రేగుల రాజు , శలాపు నాయుడు, వానపల్లి కోటేశ్వరరావు, శ్రీకాకుల గణపతి, బుద్ధ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాడుక భాష పితామహుడు గిడుగు రామమ్మూర్తి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



గిడుగు వెంకటరామమూర్తి తెలుగు వాడుక భాషను వచనను అమలులోని తీసుకువచ్చిన సంస్కర్త అని జిల్లా కలెక్టర్ రవిపట్టన శెట్టి కొనియాడారు. గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోనకి తీసుకురావడానికి కృషి చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర ప్రత్తుత్వరాలన్నీ తెలుగు భాషలోనే నిర్వహించాలని ఆదేశాలిచ్చిరు. ఈరోజుల్లో అక్షరాస్యత పెరిగేందుకు విద్య పత్రికలు ద్వారా లోకజ్ఞానం వివిధ శాస్త్రాల విజ్ఞాన విషయాలు తెలుసకునేందుకు వాడు భాష దా ్వరానే సాధ్యమైందన్నారు. భాషను సరళీకృతం చేసిన అభ్యదయ వాదిగా అభివర్ణించారు పరిపాలన అధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి మనకు అందించిన వాడుక భాషనున ఉపయోగిస్తూ తెలుగు భాషను మరింత అభివృద్ధి చేసేందుకు మనం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మరిడిమాంబ అమ్మవారి సారె ఊరేగింపు

అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

పట్టణంలో కోట్నీ వీధిలో వెలసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారు ఈనెల 31న పండుగ మహోత్సవ సందర్భంగా 84వ వార్డు ఇంచార్జి వైఎస్ఆర్సీపీ పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారు కి సారె ఊరేగింపు ఘనంగా జరిగింది. ఆలయం చుట్టుపక్కల వీధిలు కోట్నీ వీధి, మళ్ల వీధీ, తాకాశి వీధి దేవుని గుమ్మం నాయి బ్రాహ్మణ వీధి, కొణతాల వారివీధి, సరిసావరివీధి మహిళలు ఆధ్వర్యంలో ఇంటి వద్ద వివిధ రకాల వంటకాలు తయారుచేసి అమ్మవారికి సారే సమర్పించారు. పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వమించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్నీ శ్రీనివాసరావు, కోట్నీ కొండలరావు, ధర్మకర్తలు అలం ప్రసాద్, కోరుకొండ వాసు, సీతా నూకరాజు, కోటయర్ నాగరాజు, లకిడప్పు స్వప్న, కేతిరెడ్డి ప్రసాద్, కోట్నీ వీధి పంచాయితీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో నార్త్ కరోలినా వర్సిటీ బృందం



విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త

అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటైన నార్త్ కరోలినా విల్‌మింగ్‌టన్ విశ్వవిద్యాలయం నిపుణుల బృందం మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో నార్ ్తకరోలినా అంతర్జాతీయ సంబందాల విభాగం అసోసియేట్ ప్రొవోస్ట్ డాక్టర్ మైఖేల్ విలిహెమ్, అసోసియేట్ డీన్ డాక్టర్ నివీన్ రిచి పాల్గొని ప్రసంగించారు. తమ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులు బోధన పరిశోధన విధానాలను వారు వివరించారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి తమ విశ్వవిద్యాలయం ఎంతో అనుకాలమైనదిన తెలిపారు. ఈసందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని మూర్తి పరిశోధన కేంద్రాన్ని వారు సందర్శించారు ఈసందర్భంగా గీతం కెరీర్‌గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ బి రవికాంత్ గీతంలో విద్యార్థులకు జిసిజిసి ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు.

## గీతం ఆసుపత్రిలో నేత్రదాన వారోత్సవాలు

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త




గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌స్ (జిమ్‌సర్) ఆసుపత్రి వైద్య కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ నేత్రదాన వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఎండాడ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి మాట్లాడుతూ దేశంలో ఏటా లక్ష మందికి కార్నియా మార్పిడి ద్వారా దృష్టి తీసుకురావలని ఉండగా కేవలం 25వేల కార్నియా మార్పిడి మాత్రమే సాధ్యపడుతోందన్నారు. ప్రజలలో నేత్రదానం పట్ల అవగాహన పెంచడం ద్వారా మాత్రమే ఈ కొరతను నివారించగలమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పిరావు మాట్లాడుతూ నేత్రదానం ద్వారా మరణించిన తర్వాత కూడా మనుషులు జీవించినట్లుగా భావించవచ్చున్నారు. దేశంలో నేత్రదానం పట్ల క్రమేపి అవగాహన పెరుతోందని తెలిపారు. విశాఖ పరిసర గ్రామాలలో ప్రజలకు పట్టణ ఆరోగ్యకేంద్రాల ద్వారా నేత్రదానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిమ్ సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, జిమ్‌సర్ నేత్ర విభాగం అధిపతి డాక్టర పివి ఎల్ నరసింహరావు, డాక్టర వీణా, డాక్టర్ రావినయిని డాక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను క్వాలిటీ జూనియర్ కంట్రోల్ అధికారుల తనిఖీలు

రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఐదు ప్రాంతాల్లో జరుగుతున్న మూడు రోడ్లు, రెండు చెరువుల పనులను ఇద్దరు ఉపాధిహామీ జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్లు మంగళవారం తనిఖీలను నిర్వహించారు. జరుగుతున్న పనులకు యం.బుక్‌లో నమోదు అయిన వివరాలను పరిశీలించారు. తనిఖీల్లో వివరాలను జెపిసిఓ రాజు వెల్లడించారు. రాజవొమ్మంగి పంచాయతీ సూరంపాలెంలో రూ.7.95 లక్షలు అంచనా వ్యయంతో పనులు చేపట్టగా, ఇప్పటివరకూ రూ.5లక్షలు విలువైన పని జరిగిందని జె.పి.సి.ఓ రాజు తెలిపారు. 2వేల పనిదినాల పనిని చేసారన్నారు. కింద్ర గ్రామంలో 1కి.మీ పొడవు, 6మీటర్లు వెడల్పుతో రూ.6లక్షలు విలువైన పనిలో 100 మీటర్లు పని జరిగిందని అన్నారు. చికిలింత గ్రామంలో జనుమూరివారి చెర్వు పనులకు రూ.7లక్షలు పనికి రూ.4 లక్షలు పని జరిగిందన్నారు. 1800 పనిదినాలు పని జరిగినట్లు రాజు వివరించారు. జెడ్డంగి గ్రామంలో చిట్రా కాసులు పొలం నుండి మద్దికొండ కృష్ణ పొలం వరకూ 1కి.మీ, వెడల్పు నాలుగు మీటర్లు పనికి రూ.7లక్షలు పనికి అంచనా వేసారన్నారు. ఇప్పటివరకూ 50 మీటర్లు పని జరిగిందన్నారు. దోనెలపాలెంలో పడాలవారి వీది నుండి రెడ్డి అప్పారావు పొలం వరకూ ఒక కిలోమీటరు మట్టి రోడ్డుకు రూ.13 లక్షలు వ్యయంతో చేయాల్సిన ఈపనులు ఇంకా ప్రారంబించలేదు. ఈకార్యక్రమంలో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు రాజు, వెంకటరమణ, రాజవొమ్మంగి ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ. యం.వి.వి.ఎస్.శ్రీనివాస్, టిఏలు పెంటన్నదొర, దుర్గాశ్రీను, లక్ష్మమ్మ, బి.శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్లు సోముల వెంకటేశ్వర్లు, కోపూరి మల్లేశ్వరరావు, జనుమూరి నాగమణి, చిన్నబ్బాయి పాల్గొన్నారు.

## ఘనంగా పేరంటాలమ్మతల్లి పండుగ : అన్నదాన కార్యక్రమం

రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గ్రామ అప్పలరాజుపేట సమీప వట్టిగడ్డ రిజర్వాయిర్ ఒడ్డున మంగళవారం దూసరపాము సర్పంచ్ చీడి శివ, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఐక్యంగా పేరంటాలమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఇటీవల వర్షాలు లేక దూసరపాము గ్రామంలో గ్రామదేవతలు, వివిధ ఆలయాల్లో పూజలను చేయడం జరిగింది. దీనిలో భాగంగా పేరంటాలమ్మతల్లికి పసుపు, కుంకుమ, గాజులు నైవేద్యాన్ని అక్కడే వంట చేసి పెట్టి పూజలను చేసారు. అమ్మవారు విగ్రహం ఉన్న వృక్షానికి చీరతో అలంకరించి మొక్కులను తీర్చుకున్నారు. పంటలు పుష్కలంగా పండి ప్రజలందరూ ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని భక్తులు కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, మండల డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, దూసరపాము యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, నాగులపల్లి కుశరాజు, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, తోలాటి నాగేశ్వరరావు, కనిగిరి వీరబాబు, దాడిశెట్టి వీరబాబు, పాశెం దుర్గబాబు, విఆర్వో రామదాసు, మంచికంటి వీర వెంకట సత్యనారాయణమూర్తి, పెనుగొండ కృష్ణ, మహిళలు, గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, అగష్టు 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల తాళ్ళపాలెం, బోయిపాడు, కొత్తకింద్ర గ్రామాల్లో డా.సుష్మ ఆద్వర్యంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం మంగళవారం జరిగింది. మూడు గ్రామాల్లో 60 మందికి డా.సుష్మ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. జ్వరపీడితులు పాటించాల్సిన జాగ్రత్తలను డా.సుష్మ వివరించారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, డిఇఓ శ్రీనివాస్, హెచ్‌వి చిన్నయ్యమ్మ, ఎఎన్ఎమ్ వెంకటలక్ష్మి, యం.యల్.హెచ్‌పి బాగ్యలక్ష్మి, ఆశవర్కర్లు ఎస్.శాంతకుమారి, కొండమ్మ, ఎస్.లక్ష్మి, వై.సీతాదేవి, యం.బేబీలలిత, ఎల్.ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు బొర్రా వరలక్ష్మి, దుర్గం సత్యామాంబ, గొడుగు కొండమ్మ, పైలట్ శివకనకరాజు పాల్గొన్నారు.

## రూమియన్ బుకింగ్‌లు ప్రారంభించిన టీకేఎం

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటర్ టీకేఎం అధికారికంగా బుకింగ్‌ల ప్రారంభాన్ని దాని తాజా ఆఫర్ పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ ధరలను ప్రకటించింది. దీనిని ఆగస్ట నెల ప్రారంభంలో విడుదల చేశామని టీకేంఎ సేల్స్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్‌సూద్ చెప్పారు. ఇది వినియోగదారులను నడుమ పూర్తి ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఆరు గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్న ఈ అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బీ ఎంపీవీ దాని సాటిలేని స్థలం సౌకర్యం అకర్షణీయమైన ప్రీమియం బాహ్య డిజైన్‌తో కొత్త ప్రమానాలను నిర్దేశిస్తుందన్నారు. టీకేఎం యొక్క తాజా ఆఫర్ అకర్షణీయమైన ఎక్స్ ఫోరూమ్ ధరలలో రూ. 10,29,000నుంచి 13,68వేలు లో లభిస్తుంది. దీని డెలివరీలు సెప్టెంబర్ 8నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఈ 7 సీటర్ ఎంపీవీ నియోడ్రైవ్ టెక్నాలజీ ఈ-సీ ఎన్‌జీ టెక్నాలజీ కలిగి ఉండటంతో పాటుగా 1.5లీటర్ కే సిరీస్ పెట్రోల్ ఇంజన్‌తో శక్తివంతమైందని తెలిపారు.

ఇండియన్ బ్యాంక్ | గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

### స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. శ్రీ కొర్రపాటి జాన్ కెన్నెడీ (ఋణగ్రహీత),** తండ్రి : కె. జానయ్య, ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, 'దత్తసాయి రెసిడెన్సీ", ఫ్లాట్ నెం.69 & 70, ఎల్.పి. నెం.47/2004, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. **2. శ్రీమతి కొర్రపాటి శాంతి కుమారి (హామీదారు),** భర్త : శ్రీ కె. జాన్ కెన్నెడీ, ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, 'దత్తసాయి రెసిడెన్సీ", ఫ్లాట్ నెం.69 &70, ఎల్‌పి నెం.47/2004, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. వారు మా **పెందుర్తి శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.21,55,463/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-06-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.24-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.21,55,463/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు :** గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, జివిఎమ్‌సి ఏరియా పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెం.78/6 మరియు 79/1, 4, 6ఎ లోని వుడా ద్వారా ఆమోదం పొందిన ఎల్.పి.నెం.47/2004, అభివృద్ధి చెందిన "ఆంజనేయ రాజు నగర్ లే అవుట్" అను పేరు గల లే అవుట్ నందు ఫ్లాట్ నెం. 69, 70 లోని 543.484 చ॥మీ॥లకు సమానమైన 650 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.68, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం.71, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.61. మొత్తం విస్తీర్ణంలో 32.5 చ॥గ॥లు లేదా 27.174 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో "దత్తసాయి రెసిడెన్సీ" క్రింది అంతస్తు నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు, బాల్కానీలతో సహా), స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.103 ఆస్తి. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, మెట్లు, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.104 యొక్క ఉమ్మడి గోడ.

తేది : 24-08-2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గాజువాక | ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ | పెందుర్తి శాఖ
డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891-2549504

### స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): 1. శ్రీ అరిపాక నాగ సత్య జగన్ మోహన్ రావు (ఋణగ్రహీత),** తండ్రి : రామారావు, డి.నెం.10-100, దుర్గా నగర్, వేపగుంట, విశాఖపట్నం - 530047. తండ్రి : ఎ. దుర్గారావు, టీచర్స్ కాలనీ, శృంగవరపుకోట, విజయనగరం జిల్లా - 534145. తండ్రి : ఎ. దుర్గారావు, ఫ్లాట్ నెం.4, సర్వే నెం.506-3, సుంకరి చెరువు ఏరియా, శృంగవరపుకోట, విజయనగరం జిల్లా - 535145. **2. శ్రీమతి ఎ. వరలక్ష్మి (సహ-ఋణగ్రహీత),** భర్త : అరిపాక నాగ సత్య జగన్ మోహన్‌రావు, డి.నెం.10-100, దుర్గా నగర్, వేపగుంట, విశాఖపట్నం - 530047. భర్త : అరిపాక నాగ సత్య జగన్ మోహన్ రావు, టీచర్స్ కాలనీ, శృంగవరపుకోట, విజయనగరం జిల్లా - 535145. వారు మా **పెందుర్తి శాఖకు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.18,21,087/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై ఒక్క వేల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.12-05-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.24-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.12.05.2023 నాటికి రూ.18,21,087/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై ఒక్క వేల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు :** విజయనగరం జిల్లా, శృంగవరపుకోట ఎస్ఆర్‌ఓ పరిధి, శృంగవరపు కోట పంచాయితీ, సుంకరి చెరువు ఏరియా, శృంగవరపు కోట గ్రామం యొక్క ఎస్.నెం.506-3, ఫ్లాట్ నెం.4 లోని 130.00 చ॥గ॥లు లేదా 109.2 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తుతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.5 స్థలం, **దక్షిణం:** 16 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ఫ్లాట్ నెం.3 స్థలం, **ఉత్తరం** : వి. తిరుపతిరావు (ఎల్ఐసి ఏజెంట్) గారికి చెందిన స్థలం.

తేది : 24-08-2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ | మధురవాడ శాఖ
డి.నెం.13-36, హెచ్ఐజి-9, శారద గ్రాండ్, పోతినమల్లయ్యపాలెం, మధురవాడ, విశాఖపట్నం - 530041. ఫోన్: 0891-2785555

### స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి లచ్చుపాతుల పద్మావతి,** భర్త : లచ్చుపాతుల సత్యనారాయణ, ఫ్లాట్ నెం.305, 2వ ఫ్లోర్, శ్రీరామ్ మానస్ అపార్ట్‌మెంట్, డి.నెం.4-62-12, ఫ్లాట్ నెం.16,17&18, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530017. **సహ-ఋణగ్రహీత: శ్రీ లచ్చుపాతుల సత్యనారాయణ,** తండ్రి : లచ్చుపాతుల చిన్నం నాయుడు, ఫ్లాట్ నెం.305, 2వ ఫ్లోర్, శ్రీరామ్ మానస్ అపార్ట్‌మెంట్, డి.నెం.4-62-12, ఫ్లాట్ నెం.16,17&18, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530017. వారు **తేది.12.06.2023** నాటికి చెల్లించవలసిన **హౌసింగ్ లోన్ ఖాతా నెం.6999572911** యొక్క బకాయి మొత్తం **రూ.35,59,452/-** (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-06-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.24-08-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.22.08.2023** నాటికి **రూ.36,26,714/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.23.08.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**తనఖా ఆస్తులు : శ్రీమతి లచ్చుపాతుల పద్మావతి గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చిన వాల్తేర్ గ్రామం, సర్వే నెం.44, వార్డు నెం.23ఎ, లాసన్స్ బే కాలనీ యొక్క ఫ్లాట్ నెం.లు ఎల్ఐజి-16, ఎల్ఐజి-17 & ఎల్ఐజి-18 వద్ద 801 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 30.23 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో శ్రీరామ్ మానస్ అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు నందు 880 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఆన్‌లైన్ అసెస్‌మెంట్ నెం.1086075101తో, డోర్ నెం.4-62-12తో గల ఫ్లాట్ నెం.305 యావత్తు ఆస్తి. **అపార్ట్‌మెంట్ స్థలం మొత్తం హద్దులు : తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : లాసన్స్ బే కాలనీ యొక్క ఎల్ఐజి-15, **పడమర** : వుడా ఇళ్ళు, **ఉత్తరం** : లాసన్స్ బే కాలనీ యొక్క ఎల్ఐజి - 19. **రెండవ అంతస్తునందు గల ఫ్లాట్ నెం.305 హద్దులు: తూర్పు** : ఫ్లాట్ నెం.304, **దక్షిణం** : ఖాళీ ప్రదేశం, **పడమర** : ఖాళీ ప్రదేశం, **ఉత్తరం** : మెట్లు, ఖాళీ ప్రదేశం.

తేది : 24-08-2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అభివృద్ధికి ప్రణాళిక

వి.ఆర్.పురం, ఆగస్టు 29, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సెప్టెంబర్ 2ను పురస్కరించుకొని, వి.ఆర్.పురం మండలంలో పార్టీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకుసాగి, పార్టీ అభి వృద్ధికి బాటలు వేస్తామని, ఆ పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయికృష్ణ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సెప్టెంబర్ రెండవ తేది పార్టీ అధినేత జన్మదినం రోజు మండలంలో పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. పార్టీ కార్యకర్తలకు చేపట్టాల సిన కార్యక్రమాలు, పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లను పంపిణీ, నూతన సభ్యులతో మండల కమిటీ నియామకంపై దృష్టి సారించాలన్నారు. అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితి పట్ల ఆందోళనలు చేయా లన్నారు. మండల నాయకులు బొగల అంజనరావు, కెచ్చల పోని రెడ్డి, పెట్ల నాగేంద్ర, మాదిరెడ్డి భూష ణం, గూటాల సమ్మరాజు, పరంకుశం మణికంఠ, రేవు దుర్గా ప్రసాద్, కనుగుల నాగరాజు, మిడియం దుర్గా ప్రసాద్, పవన్, అనీల్, దుర్గేష్, కార్తిక్, శివ శంకర్, వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తుంది

### రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

అరకులోయ, ఆగస్టు 29, ప్రభాతవార్త




రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుం దని, రెచ్చగొట్టే విధంగా ఆ పార్టీ నాయకులు ప్రసంగాలు చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి సోషల్ మీడియా కో కన్వీనర్ రంజిత్ కుమార్, అరకులోయ నియోజకవర్గం కన్వీనర్ పాంగి నరసింగరావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా లోకేష్ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని, గత మూడు రోజుల క్రితం పాదయాత్రలో ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఏ టిడిపి కార్యకర్త మీద ఎక్కువ కేసులు ఉంటాయో వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం అని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రేరే పిస్తున్నట్లు వారు ఆరోపించారు. అలాగే ఆ పార్టీలోని ఇతర ముఖ్య నాయకులు కూడా ఇదే తరహాలో మాట్లాడుతున్నట్లు వారు చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరు ప్రసంగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం

అరకులోయ, ఆగస్టు 29, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళా శాలలో మంగళవారం తెలుగు శాఖ, వ్యాయామ శాఖ ఆధ్వ ర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతిని అలాగే ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని ను పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా. కె.భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్. రామకృష్ణ మాట్లాడుతూ వ్యవ హారిక తెలుగు భాష ప్రాముఖ్యతను అలాగే క్రీడాస్ఫూర్తిని ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. అలాగే క్రీడల ప్రాముఖ్యతను గురించి చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి వ్యాయామ విభాగాధిపతి బి.గురువయ్య, పిడి అప్పారావు వీరిరువురు ఆధ్వర్యంలో వారం రోజుల్లో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్పరాజు పట్నాని చలపతిరావు, ఎన్ఎస్ఎస్పిఓలు వై.విజయలక్ష్మి, పి.నాగబాబు, పి.సుందరి రాణి పాల్గొన్నారు.

## టూరిజం కార్మికులను పర్మినెంట్ చేయండి:సిఐటియు డిమాండ్

అరకులోయ, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఏపీ టూరిజం శాఖ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ పద్ధతిని రద్దు చేసి కార్మికులను సీనియార్టీ ప్రాతిపదికపైన పర్మినెంట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం అరకు వేలి పున్నమి గ్రీన్ సమావేశ మందిరంలో ఏపీ టూరిజం శాఖ కాంట్రాక్ట్ మాన్ పవర్, డైలీ వేజ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం వంతల బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని ఆదేశాలు ఉన్నాఅమలు కావడం లేదని తెలిపారు. 2010 టూరిజం శాఖ కార్మికులు సమ్మె సందర్భంగా ఔట్సోర్సింగ్ రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నా, నేటికి అమలు కావడం లేదన్నారు. గిరిజన ప్రాంతంలో యూనిట్స్‌కు కోట్లాది రూపాయలు ఆదాయంలో వస్తున్న కార్మికులకు జీతాలు పెంచడంలో టూరిజం శాఖ అలసత్వం వహిస్తుందని అన్నారు. పర్యాటక శాఖ అధికారులు కు, గిరిజన కార్మికులకు వివక్ష పాటిస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్న ఒక్క పదోన్నతి కూడా గిరిజన కార్మికులకు నేటి వరకు పొందలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని లిస్టులో టూరిజం శాఖను చేర్చి కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ధరల పెరుగుతున్న పని ఒత్తిడి పెరుగుతున్న పనిచేస్తున్న కార్మికులకు ఫలితం దక్కడం లేదని తెలిపారు. సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న కార్మికులకు రిటైర్మెంట్ అయితే భరోసా లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి టూరిజం శాఖలో ఎదుర్కొంటున్న సమస్యలు వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికి చొరవచూపాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. టూరిజం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.గంగారాజు మాట్లాడుతూ టూరిజం శాఖ అధికారులు కార్మి కుల సహనాన్ని పరీక్షిస్తున్నారని, ఓపిక నశించిందని, ఉద్యమం ఒకటే శరణ్యమన్నారు. అందుకు కార్మి కుల ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయ కులు. అంజలరావు, బుర్ర గైడ్స్ యూనియన్ నేత రామ, రాజు, గురువు, వసాది, సంజీవరావు, రామ రాజు, ధర్మ, సోమేశ్, బుద్ధరాజు, సన్యాసమ్మ, సిఐటియు అరకు వ్యాలీ మండల కార్యదర్శి జెనీ భగత్ రాం, అనంతగిరి, బుర్ర, తైద పున్నమి, మయూరి నుండి కార్మికులు పాల్గొన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూల్లో ఘనంగా మాతృభాషాదినోత్సవం

**అలరించిన చిన్నారుల పద్యపఠనం పోటీలు -గిడుగు రామ్మూర్తికి ఘన నివాళులు -పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు -మాతృభాషా విశిష్టతను వివరించిన ప్రధానోపాధ్యాయులు**

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



పెదబోదుగల్లం నక్కపల్లి మండలం వ్యవహారిక భాషోద్యమ పితా మహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మం గళవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో ప్రధానో పాధ్యాయులు సి.హెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గిడుగు రామ్మూర్తికి నివాళులు అర్పించారు. చిన్నారులకు పద్యపఠనం పోటీలను నిర్వహించి నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు విభిన్న తరకతులు పుస్తకాలనందజేశారు. హెచ్.ఎమ్. సత్యనారాయణ మాట్లాడుతూ మాతృభాషను అందరూ గౌరవించాలని, తరతరమ్యాలలో ఉన్న విలువలను తెలుసుకుని దైనందిన జీవితంలో అన్వయించుకునేలా ఉండాలన్నారు. తెలుగు ఉపా ధ్యాయుడు ఎస్.వి. ఎస్.ఆచార్యులు మాతృభాష ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ఎస్.ఫల్గుణ రావు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, రమేష్ బాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భజన కళాకారుడు మృతి

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి రోడ్డు పక్కన నిలిచిన ఉన్న ఒక వృద్ధుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు వివరాలు ఇలా ఉన్నాయి.. ఉద్దండ పురంకు చెందిన తుమ్మల రాచకొండ 70 సంవత్సరాలు రేవాకలో జరిగిన భజనకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి రోడ్డు పక్కనే ఆటో దిగిన రాచకొండను కాకినాడ జిల్లా తుని నుంచి విశాఖ వైపు వస్తున్న ఏపీ టిహెచ్ 5952 నెంబర్ కలిగిన వ్యాన్ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నియోజకవర్గ సమస్యల పరిష్కారానికై వినతిపత్రం

ఎస్.రాయవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గంలో పేరుకు పోయిన సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని సిపియం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో ఆయనను కలసిన సిపియం జిల్లా కార్యవర్గ సభ్యుడు యమ్ అప్పలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అందులో ముఖ్యంగా నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, నక్కపల్లిలో గల ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు నిర్మించి, పూర్తిస్థాయిలో లెక్చరర్స్‌ను నియమించాలన్నారు. ఎస్. రాయవరం మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని, నక్కపల్లి మండలంలో వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని, జిరాయితీ భూములతో సమానంగా డీ.ఫారం, సాగుభూములకు నష్టపరి హారం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం ఎన్ఏఓబి నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలని, వారి ఉపాధిని కాపాడుకోవడానికి ఫిషింగ్ జెట్టీ నిర్మించాలన్నారు. తాండవ, వరాహ నదులకు ఇరువైపులా పటిష్టమైన గట్లు నిర్మించాలి. మూసివేసిన తాండవ, ఏటుకొప్పాక షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి నడిపించాలని వినతిపత్రంలో కోరారు.

## మత్స్యకార మహిళ గుణకు పిహెచ్‌డి పట్టా

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్య పేటకు చెందిన మత్స్యకార మహిళలకు ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ పీహెచ్‌డి పట్టాను అందజేసింది. రాజయ్యపేటకు చెందిన జడ్పిటిసి గోసల కాసులమ్మ సోదరి మైలపల్లి గుర్రమ్మ (గుణ)పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ విభాగంలో కాంట్రాక్ట అధ్యాపకు రాలుగా పనిచేస్తుంది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జువాలజీ విభాగానికి సంబంధించి రోస్టర్ లేబర్ కన గుర్తు అనే చేప ప్రత్యుత్పత్తి వ్యవస్థపై పరిశోధన చేసిన విభాగంలో (గుణ)కు ఈ పట్టా దక్కింది. మత్స్యకార మహిళకు ఇటువంటి అవకాశం దక్కడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

## నర్సీపట్నం రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు

ఎస్.రాయవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని అడ్డురోడ్డు నుండి నర్సీపట్నం వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినట్లు ఆర్ అండ్ బి సూపర్ వైజర్ సింహాద్రిరాజు తెలిపారు. మంగళవారం ఆయ న ఇచ్చిన సమాచారం మేరకు యలమంచిలి డిఇఇ సాగర్, ఏఈ జ్ఞానేశ్వర్రావు ఆదేశాల మేరకు అడ్డురోడ్డు నుండి కోటవు రట్ల మండలం రామచంద్రాపురం వరకు రోడ్డు ఎక్కువగా పాడయిన చోట ప్రొక్లయిన్‌తో చదును చేస్తున్నామన్నారు. అనంతరం పిక్క బూడిద వేసి లెవెల్ చేయి స్తామని తెలిపారు. ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించేందుకు కొంత ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## కుమారుడి పుట్టినరోజు -ఆలయానికి మొక్కలు వితరణ

ఎస్.రాయవరం, ఆగస్టు 29 ప్రభాతవార్త



తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ఒక ఆలయానికి చుట్టూ నాటేందుకు మొక్కలను ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నక్కా శ్రీనువాసుకు అందజేశారు. మంగళవారం ఎస్ రాయవరం మండలం గోకులపాడు గ్రామానికి చెందిన ఏ.జి పౌండేషన్ నాగంబోయిన నాని తన చిన్న కుమారుడు గౌతమ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీరాముని ఆలయ ఆవరణలో నాటేందుకు సుమారు పదివేల రూపాయలు విలువ చేసే మామిడి, సపోటా, పనస, నేరేడు, పూల మొక్కలు, వాటికి కుండీలు అంద చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగడ ప్రసాద్, బాదనపల్లి నానాజీ, పప్పల లోవజి, గుడుపు రమణ కొంతమంది యువకులు పాల్గొన్నారు.

## ఆలయంపైకి వెళ్ళేందుకు సిసి రోడ్ నిర్మాణం

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వినాయక ఆలయానికి భక్తులు కొండపైకి ఎళ్లేందుకు సిసి రోడ్లను నిర్మిస్తు న్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు మండలంలోని కొంతమంది దాతలు సహకారంతో ఈ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టారు. మం గళవారం సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి పూజా కార్యక్రమంలో అనంతరం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, ఉప సర్పంచ్ వేగేశ్న చంటరాజు, మాజీ ఎంపిటిసి దండు బలరామరాజు, పైల సూరి బాబు, నూకన్న నాయుడు పెట్ల పోతురాజు, ఎలమంచిలి సూరి సత్యనారాయణ, సఖి రెడ్డి వెంకటరమణ తదితరులు సిసి రోడ్ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలను వారి అభినందించారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



జాతీయ తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి బాలురు బాలికల స్కూల్‌తో కస్తూర్బా గాంధీ పాఠశాలలో తెలుగు బాషా దినోత్సవం వేడుకల సందర్భంగా విద్యార్థులకు, చిత్రలేఖనం, పద్య పఠనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానోపాధ్యాయులు రాణి లలిత, సుందర్‌రావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ సలీం, దేవవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజుల సమక్షంలో అంద జేశారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలు వేసి విద్యార్థులు ఉపాధ్యాయులు నివా ళులర్పించారు. ఈ కార్యక్రమం తెలుగు ఉపాద్యాయులు టి.వెంకటరమణ, రమా కుమారి, రామచంద్ర రావు పలువురు ఉపాద్యాయులు సత్యవతి, సుందరరావు, శ్రీదేవి, భవాని, అనంతలక్ష్మి, ఫరిదా, శాంతి, వనజ, సుధారాణి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు బోరు ఏర్పాటు...

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో మండల పరిషత్ నిధులనుంచి మంజూరైన మంచినీటి బోరు పనులకు ఎంపీ టీసీ కుమారుడు పిక్కి సత్తియ్య మంగళవారం పనులు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో పీక్కి సత్తియ్య, పిక్కి కోదండ రావు, పిక్కి గంగరాజు, కారే తాతాజీ, దైలపల్లి శ్రీను, చేపల రామకృష్ణ, పీక్కి కాశీ, చోడిపల్లి కోదండ రావు, పీక్కి శివాజీ, బొంది బాబూరావు, పిక్కి దేముడమ్మ, దోమాడ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం తోపాటు జాతీయ క్రీడా దినోత్సవాలు అంగరంగ వైభవంగా విద్యార్థులు, ఉపా ధ్యాయులు నిర్వహించారు. తెలుగు పద్య పఠన పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, తెలుగు కవుల చిత్రపటాల ప్రదర్శన, వక్తృత్వ పోటీలు, వివిధ రకాల ఆటలు నిర్వహిం చడం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.నారా యణరావు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ.భ్రమరాంబిక దేవి, తెలుగుభాష ఉపాధ్యాయులు పి. అర్జున, అప్పారావు, కే.విజయభారతిలతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మనస్సుకు ధ్యానం ఎంత ముఖ్యమో.. శరీరానికి ఆటలు అంతే ముఖ్యం : వీసం రామకృష్ణ

నక్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మనసుకు ధ్యానం ఎంత ముఖ్యమో శరీరానికి ఆటలు కూడా అంతే ముఖ్యమని పట్టణ మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ క్రీడా కారులకు పిలుపునిచ్చారు. నక్కపల్లి మండలకేంద్రం లోడిస్టిక్ స్పోర్ట్స్ ఆధారిటీ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా బలిరెడ్డి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసం రామకృష్ణ ధ్యాన్‌చంద్ చిత్రపటా నికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు పట్ల విద్యా ర్థులు మంచి ప్రతిభ చూపే వాళ్లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అన్నారు. ఈ హాకీ క్రీడలో ఇతర రాష్ట్ర స్థాయిలో రాణించ డానికి సహాయ పడుతున్న ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, హాకీ కార్యదర్శి కొల్లాటి తాతాజీలను అభినందించారు. క్రీడాకారులకు ప్రభుత్వం కూడా క్రీడాకారులు అభివృద్ధికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా వుంది అన్నారు. హాకీ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన హాకీ క్రీడాకారులకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, కొల్నాటి నానాజీ, రామచంద్ర రావు, రంజిత్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజవీధి ఘటాల పండగ

మాడుగుల, ఆగస్టు 29, ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో గల రాజవీధి నివాసులు మంగళవారం గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి ఘటాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మాడుగుల గ్రామంలో ప్రతి వీధి వారు అమ్మవారి ఘటాల పండుగను వేరువేరుగా నిర్వహించు కోవడం ఆనవాయితీగా వస్తుం ది దానిలో భాగంగానే రాజ వీధి వాసులు ఘటాలను పురవీధుల్లో ఊరేగించి అమ్మవారి ఆలయానికి చేరుకొని సమర్పించి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ ఘటాన్ని సమర్పించి తమ గ్రామాన్ని తమను చల్లగా కాపాడాలంటూ ఆ జగన్మాతను వేడుకున్నారు.

## ఉషోదయలో తెలుగు భాష దినోత్సవం

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

చోడవరం ఉషోదయ విద్యాసంస్థల్లో మంగళవారం తెలుగు పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కళాశాల తెలుగు శాఖ అధిపతి మజ్జి గోవిందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరిస్తూ ఏ భాషలో లేని విధంగా అష్టావధానం అనే ప్రక్రియ ఒక తెలుగు భాషలో ఉందని అది ఈ భాషకే సొంతమని చెప్పారు. ఈ సందర్భంగా తెలుగు భాష పై వివిధ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ జే.రమణాజీ, కరస్పాండెంట్ కే కృష్ణకుమారి, డీన్ ఎస్‌వి వాసు, అధ్యాపకులు కే లక్ష్మణ్, వి రమేష్, పి అప్పల నాయుడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్సై నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ దొరబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే గౌరవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు డీజే సుందర్ సింగ్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి. పూలమాలలు వేసి తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్థానిక పెద్దలు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## దస్తావేజులేఖర్ల పెన్ డౌన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీకృష్ణ

నక్కపల్లి,ఆగస్టు 29 ప్రభాతవార్త



ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని, నష్టం కలిగించే రిజిస్ట్రేషన్ విభాగంలో నూతన పద్ధతులను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిర సిస్తూ బుధ, గురువారాల్లో పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు డివి మురళీకృష్ణ స్థానిక విలేకరులకు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏమాత్రం కోరుకోని లోపభూయిష్టంగా ఉన్న, ఈ విధానం వల్ల లీగల్ కాంప్లికేషన్స్ తలెత్తే అవకాశం ఉన్న, ఒరిజినల్ దస్తా వేజులు లేకుండా కేవలం డిజిటల్ దస్తావేజు డౌన్‌లోడ్ చేసుకుని అదే ఒరిజినల్ దస్తావేజుగా చలామణి అయ్యేటట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దారుణం అన్నారు. నూతనంగా అమలు చేయుటకు ప్రభుత్వం వారు నిర్ణయించిన ప్రైమ్ విధానం వల్ల తలెత్తే ఇబ్బందులు ప్రజల దృష్టికి తీసుకువెళ్లే ఉద్దే శ్యంతో ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని ఆగస్టు 30, 31 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపుమేరకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. దస్తావేజు లేఖర్లు చేస్తున్న పెన్ డౌన్ కార్యక్రమానికి సహకరించవలసిందిగా మురళీకృష్ణ కోరారు.

## చివరి వరకు సహకరించండి... సహకరించండి ...

### రాజకీయ పార్టీలకు ఆర్ఓ రామలక్ష్మి సూచన..

నక్కపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త



ఓటరు జాబితాలో ఉన్న ఇబ్బందులను సవరణలు చేసే విష యంలో ఇప్పటివరకు ఏ విధంగా సహకరించారు. చివరివరకు ఆ విధంగా సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు డిప్యూటీ కలెక్టర్ సింహాచల దేవస్థానం పాయకరావుపేట నియో జకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి సూచించారు. నక్కపల్లి తహశీల్దార్ అంబేద్కర్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాల అభ్యంత రాలపై చర్చిం చారు. ఈ మేరకు రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటరు జాబితాల నుంచి మరణించిన వారిని తొలగించా లని వలసలు వెళ్లే వారిని కూడా ఇంటింటా సర్వే ద్వారా గుర్తించిన వారి పేర్లు తొల గించాలని ఆర్ఓ కోరారు. పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటానని చెప్పారు. అనంతరం బిఎల్వోలు సూపర్వై జర్లులతో సమావేశం అయ్యారు. రెండు రోజుల్లోగా ఆన్లైన్లో పోలింగ్ బూతులు వారిగా జాబితాలను పరిశీలించాలని ఆరు ఏడు ధృవపత్రాలను పరిశీలించాలని ఆదేశించారు. కోటవు రట్ల తహశీల్దార్ ఎస్. రాయవరం ఉప తహశీల్దార్ శ్యామ్, ఆర్ఐ శివ, రాజకీయ పార్టీల నాయకులు జానకి శ్రీను, అమ్మల కంటి అబద్ధం, వెలగా శ్రీనివాసరావు, వెలగా సుధాకర్ ఎన్నికల డ్యూటీ తాతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప విఆర్వోలు కామరాజు, కొప్పిశెట్టి చిట్టిబాబు, రాజబాబు, రమేష్ ఉన్నారు.

## తీరాన్ని శుభ్రం చేసేందుకు బీచ్ టెక్ 2000ఎస్

**ఆరు యంత్రాల్ని సమకూర్చుకున్న జీవీఎంసీ ఐదు లీజుకు, ఒకటి సొంతం -ఆర్కే బీచ్‌లో ట్రయల్ రన్**

**పరిశీలించిన మేయర్**

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త



విశాఖ తీరాల్ని శుభ్రపరిచేందుకు జీవీఎంసీ సరికొత్త యం త్రాల్ని సమకూర్చుకుంది. రుషికొండ, ఆర్కేబీచ్, భీమిలి తదితర చోట్ల ఈకో వైజాగ్‌లో భాగంగా తీర ప్రాంతాన్ని శుభ్రం చేయించేందుకు బీచ్ టెక్ 2000ఎస్ పేరిట ఐదు వాహనాల్ని



రూ.9.98కోట్లతో మూడేళ్ల పాటు లీజుకు తీసుకుంది. మరో వాహనాన్ని 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.82లక్షల ఖర్చు తో జీవీఎంసీ సొంతంగా సమకూర్చుకుంది. బీచ్ క్లీనింగ్ పేరిట ఐదు వాహనాలు నిత్యం తీర ప్రాంతాల్లో తిరుగుతూ వ్యర్థాల్ని ఏరివేస్తాయని, మరో వాహనం స్టాండ్‌బైగా ఉంటుం దని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ వాహనాల పనితీరును ఆర్కే బీచ్‌లో మంగళవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ తీర ప్రాంతానికి ఎంతోమంది పర్యాటకులు సందర్శకులు వస్తారని, విశాఖ తీరం వెంబడి ఉన్న ఇసుకపై వారు సేద తీరుతారని, విశాఖ తీరంలోని ఇసుక పరిశుభ్రంగా ఉంచేందుకు బీచ్ టెక్ 2000ఎస్ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని, ఇసుకలో ఉన్న వ్యర్థాలను వెలికి తీసి ఇసుకను పరిశుభ్రంగా ఉండేటట్లు చేస్తాయని పేర్కొన్నారు. దాదాపు పది కోట్ల వ్యయంతో మూడేళ్లపాటు ఈ యంత్రాలు లీజుకు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, ఏఎంవోహెచ్‌లు డా.రాజేష్, డా.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసీ వ్యతిరేక విధానాలపై సిపిఎం సమరభేరి

### జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి -హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలి -ఆదిమ గిరిజనులకు అంత్యోదయ రేషన్ కార్డు ఇవ్వాలి

పాడేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసీ ప్రజావ్యతిరేక విధానాలు అమలుకై పోటీపడుతున్నారని వారి వైఖరి పై సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పోరేట్ విధానాలతో నిత్యావసర సరు కులు ధరలు ఆకాశంన అంటుకున్నది. టమాట, ఉల్లిపాయ కూడా కన్నీరు పెట్టిస్తున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపారు. విద్యుత్ రంగంలో సంస్క రణలు తీసుకొచ్చి విద్యుత్ ఛార్జీలు పెంచాలని సార్ చార్జీలు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై ధర భారం పెంచారని విమర్శస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగ సంఖ్య పెరిగిందని, జీవో నెం.3 రద్దుచేసి నేటికీ మూడు సంవత్సరాలు అవుతున్న కనీసం పునర్ధరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం బాధ్యతగా వ్యవహరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి రిజర్వేషన్ తగ్గించదానికి మోడి, జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలే సాక్ష్యం అన్నారు. గిరిజన నిరుద్యోగులు వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ను త్వరితగతిన విచారించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి రాష్ట్ర ప్రభుత్వం కనీస సంప్రదింపు చేయలేదని, అడ్వకేట్ జనరల్‌తో సుప్రీంకోర్టులో పిటిషన్ విచారణకు కై సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కోరాలేదు. ప్రత్యేక గిరిజన డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీకి ప్రభు త్వం చొరవ చూపించి ప్రత్యేక చట్టం చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 30, 31న ప్రజల్లో సంతకాలు సేకరణ నిర్వహించి సెప్టెంబర్ 1న సచి వాలయంలో ఫిర్యాదు చేయాలని మూడో తేదీన ఆదివాసి నిరుద్యోగులతో జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్ట బద్ధత కల్పించాలని గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేపట్టి నాలుగో తేదీన మం డల కేంద్రంలో నిరసన తెలియజేయడానికి సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది. అనంతరం పోస్టర్ని విడుదల చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడల్, పార్టీ పాడేరు మండల కమిటీ కార్యదర్శి ఎల్.సుందర్ రావు పార్టీ మండల నాయకులు సోమలీ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల్లో హిందువులు మాత్రమే పాలకవర్గంగా ఉండాలి

పాడేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న అన్ని హిందూ దేవాలయాల్లో చైర్మన్, ఈఓ, పాలక వర్గ సభ్యులుగా హిందూవులనే నియమించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మన దేవాలయం – మన హక్కు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర మైన తిరుపతి దేవస్థానంలో చైర్మన్‌గా ఒక క్రైస్తవున్ని, పాలక వర్గ సభ్యులుగా పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులను ముఖ్య మంత్రి నియమించడం శోచనీయం అన్నారు. హిందువు ల మనో భావాలను కించపరిచే ఇలాంటి నియామకాలను బీజేపీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు 28 నుంచి 30 తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాల వద్ద రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సంతకాల సేకరణ చేపట్టి, గవర్నర్, రాష్ట్రపతి లకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ కన్వినర్ కూడా కృష్ణారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, నందోలి ఉమా మహేష్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు తంగుల సత్యవతి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ నేతలు సుబ్బారావు, అనంతయ్య, కాకర చిన్నయ్య, రమణ, ఆనంద్, సురేష్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు దివ్యాంగ బాలబాలికలకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



దివ్యాంగ బాలబాలికలకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను ఏపీ సమగ్ర శిక్ష -పాఠశాల విద్యాశాఖ, అనకాపల్లి రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ సెంటీనియల్ వారి సమన్వయంతో ఈనెల 30న ఉదయం 8 గంటల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చోడవరంలో నిర్వహించబడును. జూనియర్, సీనియర్ స్థాయిలలో మేధో పరమైన వైకల్యం కలిగిన వారికి, వినికిడి లోపం కలిగిన వారికి, దృష్టిలోపం కలిగిన వారికి, శారీరక వైకల్యం కలిగిన వారికి రన్నింగ్, షార్ట్ పుట్, సాఫ్ట్ బాల్, స్లో వాకింగ్, డిస్క్ త్రో, లాంగ్ జంప్, జావలిన్‌తో, అసిస్టెడ్ వాక్ వంటి క్రీడలను నిర్వహించబడును అని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎమ్.వెంకట లక్ష్మమ్మ మంగళవారం తెలిపారు. జిల్లాలో ఉన్న 6 నుండి 18 సంవత్సరాల లోపు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని అన్నారు. అలాగే దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జెరాక్స్ తో హాజరు కావాలని అన్నారు.

## జగనన్న విద్యా దీవెనతో ప్రతి ఇంటా విద్యాదీపాలు

7వ పేజీ తరువాయి

ఛాంపియన్ అని విజయసాయిరెడ్డి అన్నారు. ఓటర్ల జాబితాలో చంద్రబాబు చేసిన దుర్మార్గాలన్నీ వైఎస్ఆర్‌సీపీ సాక్ష్యాధారాలతో సహా ఈసీకి వివరించిందని అన్నారు.

**ఓటమికి సాకులు వెతుక్కుంటున్న టీడీపీ**

2024లో జరగబోయే ఏపీ ఎన్నికల్లో ఓటమికి టీడీపీ ఇప్పటి నుంచే సాకులు సిద్ధం చేస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం బోగస్ ఓటర్లపై కథలు అల్లారు. రేపు ఈవీఎంలను ట్యాంపరింగ్, ఆ తర్వాత లెక్కింపు సమస్యలే అంటారు. మొదటి సంవత్సరం న్యాయవిద్యార్థి కూడా ఇవన్నీ భారత ఎన్నికల కమిషన్ ఆదేశం కిందకు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం కాదని చెప్పగలరని ఆయన అన్నారు.

## ఈదలపాక బోనంగి ఎస్టేట్ భూములు కబ్జా చేస్తున్న ఎమ్మెల్యే అనుచరులు

7వ పేజీ తరువాయి

ఈదలపాక బోనంగి ఎస్టేట్ వారసుడు, న్యాయవాది జంగాల రమేష్ ఫిర్యాదు చేశారు. తన తాత ముత్తాతల సొంత భూములను ఎస్టేట్ భూములను స్థానిక నాయకులు, బోనంగి గ్రామానికి సంబంధించిన కొంతమందితో కలిసి కబ్జాకి పాల్పడుతున్నారని అటు రెవెన్యూ అధికారులకు, ఇటు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విలువైన భూములను కాపాడడంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు అవినీతి అలవాటు పడి సామాన్యులకు న్యాయం చేయడంలో విఫలం చెందుతున్నారు దీనిపై అధికారులు స్థానిక నాయకులకు దాసోహం అయిపోయి విలువైన భూములను దోచుకోవడానికి సహకరిస్తున్నారు. ఇప్పటికైనా ఎస్టేట్ భూములను పరిరక్షించి వారసులమైన మాకు న్యాయం చేసే విధంగా రెవిన్యూ అధికారులు కృషి చేయాలని వారు మొరపెట్టుకున్నారు. ఇప్పటికే కోర్టులలోను, జాయింట్ కలెక్టర్ కోర్టులలోను ఎస్టేట్ భూములకు సంబంధించి అనేక కేసులు నడుస్తున్నాయి. ఇప్పటికే ఆ కేసులు జాయింట్ కలెక్టర్ కోర్టులో పెండింగ్లో ఉన్నాయి అయినా స్థానిక రెవెన్యూ అధికారులు అండదండలతో ప్రస్తుత నాయకులు ఎమ్మార్వో ఆఫీస్ పక్కనే సర్వే నెంబర్ 104, 119లలో వున్న ఈ భూములను కబ్జా చేస్తున్నాం పట్టించుకునే నాధుడే లేకపోయాడు. దీనిపై మంగళవారం ఈదుల పాక బోనంగి జమిందార్ వారసుడు జంగాల రమేష్ స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు ఇప్పటికైనా అధికారులు భూకబ్జాలను ఆపి మా కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరుచున్నారు.

# పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

### విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

60వ వార్డులోని స్థానిక ముఖ్యనాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సుమారు రూ. 75 లక్షలతో వుడా కాలనీ పార్క్ అభివృద్ధి పనులుకు శంకుస్థాపనలు జరిగాయి. గుల్లలపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు జవహర్‌నగర్‌లో మేజర్ డ్రైన్ నిర్మాణం కొరకు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేసి మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుతుందని అన్నారు. భవిష్యత్తులో నా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు తెలియజేశారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ కొత్త ఆఫీస్ బేరర్లు ఎంపిక

7వ పేజీ తరువాయి

ట్రాన్స్‌పోర్ట్స్ జనరల్ మేనేజర్ వి గాయిత్రి కోశాధికారి అస్త్రా షిప్పింగ్ లాజిస్టిక్స్ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కూడా రెండేళ్ళ కాలానికి అంటే 2023-2025 దీపక్ భట్, వి.మోహార్‌సంతోష్, బి వి సురేష్‌బాబు, డి హరికృష్ణ, ఎస్ కె నంద, శాంతను దత్తా, జెవిఎస్ఎన్‌జి శర్మ, వి ఆర్ కిషోర్, చ.వేణుబాబు, చ.సౌమ్య విశాఖ కస్టమ్స్ బ్రోకర్స అసోసియేషన్ 1974 సంవత్సరంలో స్థాపించబడింది. ఇది విశాఖలో కస్టమ్స్ గుర్తింపు పొందిన కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్, ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ సభ్యుడు కూడా అని తెలిపారు.

# వైసీపీలో పలువురు చేరిక

### భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఆధ్వర్యంలో...

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

జీవీఎంసీ రెండో వార్డుకు చెందిన పలువురు మహిళా నేతలు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో మంగళవారం వైసీపీలోకి చేరారు. చిల్ల కృష్ణవేని, చిల్ల నీలవేణి, బి ఆదిలక్ష్మి, ఐ.వరలక్ష్మి, బి సునీత, బి లీల ఎస్ అప్పయ్యమ్మ, కె.వెంకటలక్ష్మి తదితరులు వైసీపీ రెండో వార్డు ఇంచార్జి శిల్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వైసీపీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ మళ్లీ తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రెండో వార్డు నేతలు ఎస్ కరుణాకరరెడ్డి సరకారాణి, కొప్పల రమేష్, అక్కరమాని మంగరాజు, శిలావంశీరెడ్డి, చిల్లా భాస్కరరెడ్డి చిల్ల ప్రమీల దువ్వి రమాయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ నుంచి ఇంటిగ్రేటెడ్ ఇ-లైబ్రరీ ట్రాన్సెండ్

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

మానసిక వికాసానికి ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం పుస్తకాలు ఒక అనివార్య మార్గమని ఇస్కాన్ పబ్లిసింగ్ విభాగం భక్తివేదాంత బుక్ ట్రస్ట్ వారి వినూత్న యాప్ ట్రాన్సెండ్ ని విడుదల చేసింది ఇది ప్రపంచంలోనే ఆడియో ఇ-బుక్స్ రెండింటిని ఒకే చోట అందించే మొట్టమొదటి ఇ-లైబ్రరీ యాప్ ఆడియోబుక్ అభిమాని లేదా ఈ బుక్స్ చదవడానికి ఇష్టపడేవారైనా ట్రాన్సెండ్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. వినియోగదారులు కేవలం కొన్ని ట్యాప్‌లతో ఆడియో ఈ బుక్ ఫార్మాట్‌ల మధ్య ఎలాంటి ఇబ్బందులు లేకుండా మారవచ్చు తద్వారా తమ అవసరాలకు సరిగ్గా సరిపోయే విధంగా తమకు ఇష్టమైన పుస్తకాలను ఆస్వాదించే అవకాశం అందిస్తుంది. శ్రీల ప్రభుపాద పుస్తకాలలోని 2.7లక్షల పేజీలకు పైగా విస్తరించి ఉన్న మొత్తం 5.6 కోట్ల పదాలు 8వేల కెజిగా గంటల ఆడియో 600 పైన ఇ-బుక్స్‌లుగా మార్చబడ్డాయి. ఈ యాప్ ఆండ్రాయిడ్ ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లలో వెబ్ యాప్‌లో కూడా అందుబాటులో ఉంది.

## లీషియస్ 8 సంవత్సరాల వేడుకలో చేరండి, ఇన్ఫినిటీ ప్రయోజనాలను పొందండి

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

లిషియస్ ఇన్ఫినిటీతో బ్రాండ్ ప్రయాణం గురించి, వినియోగదారులను సంతోషపెట్టడం గురించి పంచుకుంటూ లిషియస్ సహ వ్యవస్థాపకుడు వివేక్ గుప్తా ఇలా అన్నారు. 8 సంవత్సరాలుగా భారతదేశం మెరుగైన మాంసానికి అర్హుడనే మా బలమైన నమ్మకంతో మేము 8సంవత్సరాలు నుంచి వర్గాన్ని పునర్నిర్వచించే ప్రయాణంలో కొనసాగుతున్నాము. వినియోగదారుల నుంచి వస్తున్నందున బ్రాండ్ ప్రేమ విధేయత మాకు అపారంగా ఉంది ఇన్ఫినిటీ ప్రోగ్రామ్ ప్రత్యేకంగా క్లబ్‌కు మాంసప్రియులు ఆనందాన్ని జోడించడానికి రూపొందించబడింది. లీషియస్ గ్రోత్ వైస్ ప్రెసిడెంట్ పవల్ అగర్వాల్ ఇన్ఫినిటీ ప్రోగ్రామ్ గురించి మాకు మరింత తెలియజేస్తున్నారు. ఎల్లప్పుడూ మాంసం మత్స్య ఉత్పత్తుల విస్తృత శ్రేణిని అందించే ప్రత్యేకమైన మాంసం దుకాణం ఇప్పుడు మా లక్ష్యం ప్రతి క్రమమైనంచనున్నారు. సాధారణ సబ్‌స్క్రిప్షన్ ఆధారిత మోడల్ మా వినియోగదారుల చేతుల్లో అధికారాన్ని ఉంచుతుంది. తద్వారా వారు సంపాదించుకునే వీలు కల్పిస్తుంది ప్రతీ ఆర్డర్‌తో రివార్డ్‌లు ఇప్పుడు వారు మరింత జ్యూసి బెనిఫిట్స్ తో జ్యూసి రుచికరమైన లిషియస్ ఉత్పత్తులను ఆస్వాదించవచ్చు.

## 'అల్లీ' ది ఆల్‌రౌండ్ స్విచ్ ఫర్ ఆల్ ఆఫ్ ఇండియా

జగదాంబ, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఎలక్ట్రికల్,డిజిటల్ భవన మౌలిక సదుపాయాలలో ప్రపంచంలోనే అగ్రగామి అయిన లెగ్రాండ్ ఇండియా, 'అల్లీ'ని ప్రవేశపెట్టింది. ఇది మాస్ సెగ్మెంట్ కోసం ఇంటికి ఆకర్షణీయమైన రంగుతో, మండిపడకుండా అసమాన నాణ్యతతో ఉండే భారతదేశపు ఖచ్చితమైన స్విచ్ శ్రేణి.అల్లీ కమ్యూనికేషన్ ప్రచారం భారతదేశంలోని అనేక ప్రాంతాలలోహాసిలే స్పిరిట్‌ను జరుపుకుంటుంది. ఈ ప్రచారం భారతీయుల మల్టీటాస్కింగ్ స్పిరిట్‌ను అంకితం చేయబడింది. మాస్ సెగ్మెంట్‌లో యూజర్ అనుభవాన్ని పెంచడానికి ఒక సరళీకృతం చేయబడినస్విచ్ శ్రేణిని అందించడం ద్వారా భారతదేశంలోని బహుముఖాలను పనిచేసేవారి జీవితాలను సులభతరం చేయడానికి అల్లీరూపొందించబడింది. ఉదాహరణకు ఆటోమోటివ్ యూనిట్, యూజర్లు ఒక్క అంగుళం కూడా కదలకుండా వారికిఇష్టమైన లైట్లు ఒక ఫ్యాన్‌ను నియంత్రించే వీలు కల్పిస్తుంది . ఈ విశేష నాలుగు స్విచ్చులు ఒక ఫ్యాన్ రెగ్యులేటర్‌తో పాటు తగ్గిన స్థాయికి అనుకూలం వ్యాపారం చేయవచ్చు. అల్లీ ఆల్ట్రా-సాఫ్ట్-టచ్ రాకర్‌ను స్విచ్ పనిచేసేటప్పుడు సంప్రదాయకంగా బిగ్గరగా ధ్వనిస్తున్న క్లిక్స్ సౌండ్‌లో ఒక ధ్వని-రహిత అనుభవాన్ని అందిస్తుంది.ఈ సందర్భంగా బోజిల్లాండ్,సిఇఓ, మేనేజింగ్‌డైరెక్టర్ మాట్లాడుతూ అల్లీ ఒక కొత్త, అధిక నాణ్యత కల్పించిన స్విచ్ అనుభవం. ఇది బహుముఖులుగా పనిచేసేవారి కోసం పూరించటానికి రూపొందించబడినదన్నారు.

## ఇకో -వైజాగ్ అభివృద్ధికి ప్రజా స్పందన స్ఫూర్తిదాయకం : మేయర్

### ఇకో - వైజాగ్ బీచ్ వాక్‌లో పాల్గొన్న బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున, ఇండియన్ క్రికెటర్ శ్రీకర్ బర్త్, ఏసిఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

ఇకో - వైజాగ్ అభివృద్ధికి ప్రజాస్పందన స్ఫూర్తిదాయకమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా ఆర్కే బీచ్ కాళీమాత గుడి నుండి నిర్వహించిన ఇకో -వైజాగ్ వాక్ కార్యక్రమంలో బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, ఇండియన్ క్రికెటర్ శ్రీకర్ భర్త్, ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఇకో- వైజాగ్ అభివృద్ధికి ప్రజా స్పందన అమోఘమని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మొదటి ర్యాంకు కృషికి, సుందర విశాఖను మరింత ఆకర్షణయంగా తీర్చిదిద్దడానికి, ప్లాస్టిక్ నిర్మూలనకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొదలైనవి విశాఖ ప్రజలకు అందించాలనేదే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ ఎంతో కృషి చేస్తుందని అలాగే ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టి దేశంలోనే విశాఖ ఆదర్శ నగరంగా నిలుస్తుందని తెలిపారు. తదుపరి బీసీసీఐ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 70సం.లు ఆయన సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. విశాఖ నగరం ఎటు చూసినా సుంద రంగా కనిపిస్తుందని, విశాఖ అందాలు పర్యాటకులకు సందర్శకులకు ఎంతో అద్భుతంగా ఉంటుందని, ఇకో - వైజాగ్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, భారతదేశంలోనే విశాఖ నగరం స్వచ్ఛతలోనూ పర్యావరణంలోనూ ఉత్తమ నగరంగా గుర్తింపు పొందుతుందని జోష్యం చెప్పారు. తదుపరి ఇండియన్ క్రికెటర్ శ్రీకర్ బర్త్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలు చాలా మంచివారని నగర సుందరీకరణకు వారి సహకారం ఎనలేనిదని, స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ మొదటి ర్యాంకు సాధిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ నిర్మూలన మొదలైన కార్యక్రమాలు జీవీఎంసీ పెద్ద ఎత్తున నిర్వహించి విశాఖను స్వచ్ఛత వైపు నడిపిస్తుందని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ విశ్వనాథం, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డా.వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, జోన్ల కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, మల్లయ్య నాయుడు, జీవీఎంసీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 31న అల్లూరి జిల్లా వినియెగదారుల సమాఖ్య సమావేశం



పాడేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

పాడేరు మధర్ థెరీసా జూనియర్ కాలేజీ ఆవరణలో మండల వినియెగదారుల సంఘం నాయకులతో అత్యవసర సమావేశం మంగళ వారం నిర్వహించారు. పాడేరు డివిజన్ విని యోగదారుల సంఘం అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి జిల్లా విశాఖపట్నం ఉన్న సమయంలో ఆ ప్రాంతంలో నాయకుడునే జిల్లా సమాఖ్య అధ్యక్షులు ఎన్నుకొనేవారు ఇప్పుడు ప్రత్యేక అల్లూరి సీతారామరరాజు ఏర్పాటు కావడంతో అల్లూరి జిల్లా వినియెగాదారుల సమాఖ్య ఎన్నికలు ఈ నెల ఆగస్టు 31న నిర్వహించనున్నామని అయన తెలిపారు. కావునా అల్లూరి జిల్లా పరిధిలో 22 మండలాలులో ఉన్న వినియెగాదారుల సంఘానాయకులందరు విధిగా పాల్గొని జిల్లా సమాఖ్య ఎన్నికలు విజయవంతం చేయాలనీ ఈ ఎన్నికలో ప్రతి గ్రామ పంచాయతీ మండల స్థాయి జిల్లా స్థాయి డివిజన్ స్థాయి నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ప్రతి మండల్ ఉన్న అన్ని వినియెగాదారుల సంగనాయకులందరు విధిగా హాజరు కావలసిందిగా బూడిదే చిట్టిబాబు కోరారు. వినియెదారుల సంఘ నాయకులందరు భేద అభిప్రాయాలు లేకుండా సంఘటితంగా కలసి కట్టుగా అల్లూరి జిల్లా వినియోగదారుల సంఘం నాయకులంతా హాజరు కావాలని చిట్టిబాబు కోరారు.

## మన దేవాలయం- మన హక్కు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఎంపీ జీవీఎల్

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

టీటీడీ పాలక మండలి నియామకంలో తీవ్రమైన తప్పులు జరగడం మొదటిసారి కాదని టీటీడీ ప్రపంచ వ్యాప్త పవిత్ర అరాధ్యనీయ పుణ్యక్షేత్రమని టీటీడీ విషయంలో ఇలా ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వలన ఏదొక వివాదం వస్తుందని ఎమ్మెల్యే టికెట్లకు అన్నిరకాల నేపథ్యాలన్ని పలు రకాలుగా పరీక్షించే మీరు టిటిడి విషయంలో ఇంత నిర్లక్ష్యం దేనికి? ఇది నిర్లక్ష్యమా లేక కావాలని చేసేటువంటి చర్యనా?అని తిరుమల పవిత్రతను మీరు భంగపరిచేలా నిర్ణయాలు చేస్తున్నారని టీటీడీ నియామకాల విషయంలో పీఠాధిపతులను ఎందుకు సంప్రదించరు? దేవాలయ నిర్వహణ బాధ్యతలో ఉన్నవారు కేవలం స్వామి వారిపై భక్తి భావంతో ఉండే వారికి తప్ప నిర్లక్ష్యంగా చులకనభావంతో ఉండేవారికి స్థానం లేదని మీకు తెలియదా?అని స్వామి సన్నిధిలో పనిచేసేవారు ఆలయ నిర్వహణ బాధ్యతల్లో ఉన్నవారు కేవలం హిందూ ధర్మం పట్ల పూర్తి శ్రద్ధ,భక్తి భావాలు కలిగిన వారే ఉండాలని కచ్చితంగా నిబంధన ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మీరు లాభీయిస్టులకు రాజకీయ పునరావాసం కింద టీటీడీని ఉపయోగించుకోవడం తీవ్ర తప్పిదమని శ్రీశైలం, కనకదుర్గ అమ్మవారి ఆలయం, సింహాచలం కావచ్చు ఇవన్నీ కూడా ఈ రకంగానే నిర్ణయించబడుతున్నాయని హిందూ దేవాలయాల పవిత్రతను దెబ్బతీయాల ని ఒక పథకం ప్రకారం జరుగుతున్నటువంటి చర్యగా దీని భావిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు ఉన్నటువంటి అనుమానాల్ని, అభద్రతాభావాన్ని తొలగించకపోతే పరిణామం తీవ్రంగా ఉంటుందని ఇది ఒక పార్టీ తరపున కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభా వాలు దెబ్బతిన్న నేపథ్యంలో సేకరిస్తున్న సంతకాల సేకరణ, ఇక మరోసారి హిందూ దేవాలయాల పవిత్రత తీసే ప్రయత్నం చేసినా, హిందూ దేవాలయాల జోలికి వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళనను ఎదుర్కోవాల్సి ఉంటుంది అని హెచ్చరిస్తున్నామని ఆయన అన్నారు.

## తాచేరు కోసం ప్రారంభమైన రామానాయుడు పాదయాత్ర



మాడుగుల, ఆగస్టు 29, ప్రభాతవార్త

మాడుగుల మండలం తాటిపర్తి వద్ద నిర్మాణంలో నిలిచి పోయిన తాచేరు అనబడే తారకరామా జలాశ యం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మంగళవారం పాదయాత్ర ప్రారంభించారు. వీరవల్లి గ్రామం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర తాచేరు ఆయకట్టు గ్రామాలైన ముకుందపురం వంటర్లపాలెం కేజే పురం ఎమ్ కేవల్లాపురం మీదుగా ఘాటీ రోడ్డుకు సాయంత్రానికి చేరుకుంది. మరలా ఈనెల 30న ఘాటి రోడ్డు నుంచి సురవరం సాగరం ఎం.కోడూరు కాశిపురం మీదుగా తాటిపర్తి చేరుకొని అక్కడ జలాసా యాన్ని పరిశీలించి తిరిగి ఎం కోడూరు మీదుగా బుధవారం సాయంత్రం మాడుగుల చేరుకుంటారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా రిజర్వాయర్ నిర్మా ణం పూర్తికాక వేలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోతున్నాయని కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే తారకరామా జలాశయ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మాజీ జెడ్పిటిసి పి.సరోజినీ, ఆ పార్టీ నాయకులు గొల్లవిల్లి శ్రీరామ్ మూర్తి, మజ్జి తాతబాబు, అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేవుడు, అప్పన్న వెంకటరమణ, కాశి బాబు, పిఎస్ఎన్ రాజు, వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగలిపాకలో లేగదూడల ప్రదర్శన



మాడుగుల, ఆగస్టు 29, ప్రభాతవార్త

మాడుగుల మండలం పొంగలిపాక గ్రామంలో మంగళవారం గ్రామస్థాయి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నందా రపు సత్యనారాయణ, ఎంపిటిసి మైచర్ల సన్యాసి నాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.బి.రామమోహనరావు చేతుల మీదగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో జెర్సీ, హెచ్.ఎఫ్, ముర్రా, దేశీయ గోజాతి లేగ దూడలను జాతి లక్షణాలు, పాడి రైతుల పోషణ బట్టి మేలుజాతి లేగ దూడలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఏక్సిక్యూటివ్ ఆఫీసర్ డా.బి.రామమోహన రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశీయ గోజాతుల పెంపకం చేపట్టాలి అని వీటి పాలకు మార్కెట్లో లీటర్‌కు రూ.200గా ఉందని తెలియజేశారు. లింగ నిర్ధారిత వీర్య పథకం ద్వారా పొంగలిపాకకు చెందిన దామరౌతు స్వామినాయుడుకి చెందిన జెర్సీ పెయ్యను చూసి రైతులందరు ఈ పథకాన్ని విని యోగించుకొని గ్రామంలో పాలఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. ఎంపిక చేసిన లేగదూడలకు సర్పంచ్, ఎంపిటిసి, వైస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా బహుత్ ప్రధానం చేశారు. మొదటి బహుమతి- పచ్చికూరి పరదేసినాయుడు, రెండవ బహుమతి-కర్రీ శ్రీను, మూడవ బహుమతి-పొన్నాడ రామారావు, కాంసో లేషన్ బహుమతి -వేల్లంకి నానాజీ, ఎర్ర రమణ దూడలకు లభించాయి. సహాయ సంచాల కులు డా.వీ.చిట్టినాయుడు, పశు వైద్యాధికారులు డా.నరేష్, డా.మణి లక్ష్మణ్, డా.అరుణ కిరణ్, డా.గణేష్, వైస్ సర్పంచ్ భాస్కర్‌రావు, పశు సంవర్ధక సహాయకులు, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై టాస్క్ ఫోర్స్ కొరడా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అక్రమ మద్యం విక్రయాలపై టాస్క్ ఫోర్స్ కొరడా ఝులిపించింది. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, ఎసిబి ఏడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు సీతమ్మధార, బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని ఓ ఇంట్లో డిఫెన్స్‌కి సంభందించిన మద్యాన్ని నిల్వ చేసి విక్రయాలు జరుపుతున్నట్టు అందిన సమాచారం మేరకు సిటిఎఫ్ ఏసిపి త్రినాధరావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడి చేసారు. ఈ మేరకు ఒకరిని అదుపులోకి తీసుకొని 79 మద్యం ఫుల్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితుడ్ని ఎస్ఈబి సర్కిల్-3 పోలీసులకు అప్పగించారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

తెలుగు భాష దినోత్సవం వేడుకలు మంగళవారం చోడవరం మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలోనూ తెలుగు భాష ప్రాశస్త్యాన్ని చాటి చెబుతూ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుభాష గొప్పతనాన్ని వివరిస్తూ వివిధ రకాల రూపకాలు, డాన్సులు, వేషధారణలు నిర్వహించారు, చోడవరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల తో పాటు అడ్డూరు పాఠశాల అలాగే వివిధ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు తెలుగు భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తినీ స్మరించుకుంటూ పలుచోట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుని కలిసిన ఏపీఐ డబ్ల్యుఏ ఛైర్మన్



మాడుగుల, ఆగస్టు 29, ప్రభాతవార్త

అంతర్గత జల మార్గాల సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ ఇన్ లాండ్ వాటర్ వేస్ నూతన చైర్మన్‌గా నియమితులైన దంతులూరి దిలీప్ కుమార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మంగళవారం తారువ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్‌ని మంత్రి ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అనకాపల్లి వైస్ ఎంపీపీ ఉల్లురి సూర్య కుమారి చంద్రశేఖర్, వైసీపీ పార్టీ నాయకులు గంతులూరి కళ్యాణ చక్రవర్తి, మండల కార్యదర్శి ఆదారి సూరిబాబు ఉన్నారు.

## నూతన పాల సొసైటీ అధ్యక్షుడిని అభినందించిన డిప్యూటీ సీఎం



మాడుగుల, ఆగస్టు 29, ప్రభాతవార్త

చీడికాడ మండలం అడవి అగ్రహారం గ్రామ పాల సొసైటీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పడాల శ్రీని వాస్ మంగళ వారం తారువలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో మంత్రి బూడి ముత్యాలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన అధ్యక్షుడు శ్రీనివాస్‌ని మంత్రి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ గొల్లవిల్లి స్వామి నాయుడు గ్రామ సర్పంచ్ సలాది గంగా శేషు, పార్టీ ప్రధాన కార్యదర్శి గంటా ముత్యంనాయుడు, పార్టీ నాయకులు సలాది చిన్న సన్యాసిరావు, సలాది మల్లిబాబు, డి.నాగేశ్వరరావు, నమ్మి బలరాం, సత్యారావు, పాల్గొన్నారు.

## ఎంవిని మర్యాదపూర్వకంగా కలిసిన చొక్కాకుల



చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త

తాజాగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్తగా నియమిం పబడిన విశాఖపట్నం పార్లమెంట్ లోక్‌సభ సభ్యులు ఎంవివి సత్య నారాయణని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చోడవరం నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## కాటేసిన మద్యం మత్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మందుకొట్టి వాహనాలు నడపొద్దని పోలీసుల సూచనలను పెడచెవిన పెడుతున్న డ్రంక్ అండ్ డ్రైవర్ల తీరు కారణంగా రహదారులు రక్తమోడుతున్నాయి. తాజాగా విశాఖలో మద్యం మత్తులో ప్రయాణం ఒకరిని కాటేయగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అనకాపల్లి నుంచి ఆనందపురం వెళుతున్న ఆరు లైన్ల జాతీయ రహదారిలో పెందుర్తి ప్రాంతం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటాక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యానాంకు చెందిన ఐదుగురు యువకులు అతిగా మద్యం సేవిస్తూ మితిమీరిన వేగంతో కారు డ్రైవ్ చేస్తూ ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ సంఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి మృతి చెందగా అందులో ఉన్న మరో నలుగురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. యానాం ప్రాంతానికి చెందిన రేవు పవన్ కుమార్(27), గేద్దం సురేష్(18), యు.రాజ్ కుమార్(28), దొమ్మేటి సూర్య భగవాన్(27), వేలంగి సాయి కృష్ణ(28) ఐదు గురు యువకులు సోమవారం మధ్యాహ్నం స్విఫ్ట్ డిజైర్ కార్‌లో విశాఖపట్నంకు బయలుదేరారు. మార్గ మధ్యలో ఎక్కడికక్కడ ఆగుతూ మద్యం సేవిస్తూ వస్తున్నారు. అరకు వెళ్దాం అనుకుని బయలుదేరిన వీళ్లు అనకాపల్లిలో బీర్లు కొనుక్కొని అనకాపల్లి నుంచి ఆనందపురం వచ్చే ఆరు లైన్ల రహదారిలో ప్రయా ణించారు. అదే రోడ్లో నెమ్మదిగా వెళ్తున్న ఓ లారీని మితిమీరిన వేగంతో వెళుతూ వెనకనుంచి బలంగా ఢీకొట్టారు. దీంతో కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జయింది. కారు డ్రైవింగ్ చేస్తున్న దొమ్మేటి సూర్య భగవాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురు తీవ్ర గాయాల పాలై తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ సంఘటన గురించి పోలీసులకు సమాచారం అందగానే ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ తన బృందంతో కలిసి అక్కడికి వెళ్లారు. క్షతగాత్రులను హుటాహుటిన కేజీహెచ్ తరలించారు. ఈ నలుగురు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు. కారులో మద్యం బాటిళ్లు ఉన్నాయని, తాగేసిన బీరు బాటిళ్లు కూడా ఉన్నట్లు పోలీ సులు గుర్తించారు. మద్యం మత్తులో శృతి మించి వాహనాన్ని డ్రైవింగ్ చేయడం వలనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమిక సమాచారం. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ ఎన్ఐఏ కోర్టులో కోడి కత్తి కేసు విచారణ

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

కోడి కత్తి కేసు విచారణలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తప్పనిసరిగా విశాఖ ఎన్ఐఏ కోర్టుకు హాజరై తమ సాక్ష్యం చెప్పాలని కొడికత్తి కేసు నిందితుడు శ్రీను తరపు న్యాయవాది సలీం పిటిషన్ దాఖలు చేశారు.అయితే కోడికత్తి కేసులో ఎన్ఐఏ కోర్టు ఎదుట విచారణకు నిందితుడు శ్రీనివాస్ హాజరయ్యారు. కాగా కేసును సెప్టెంబర్ 6వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఈ కేసులో విశాఖ కోర్టుకు వీడియో కాల్ ద్వారా హాజరవుతానని సీఎం జగన్ తరపు న్యాయవాది కూడా పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి కోడి కత్తి కేసుపై చర్చ జరుగుతోంది.

**మరోసారి తెరపైకి విశాఖ కోడి కత్తి కేసు.....**

విశాఖ ఎన్ఐఏ కోర్టులో కోడి కత్తి కేసు విచారణకు నిందితుడు శ్రీనును రాజమహేంద్రవరం జైలు నుంచి విశాఖకు తరలించారు. శ్రీను కుటుంబసభ్యులు సైతం కోర్టుకు చేరుకున్నారు. ఇప్పటి వరకు విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ జరిగింది.జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు 2018 అక్టోబర్ 25న విశాఖ ఎయిర్‌పోర్టులో ఆయనపై దాడి జరిగింది. నిందితుడు శ్రీను కోడి పందేల్లో ఉపయోగించే కత్తితో దాడి చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐదేళ్ల నుంచి కోడి కత్తి కేసు విచారణ విజయవాడలోని ఎన్ఐఏ కోర్టు లో కొనసాగుతోంది. కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ ఇప్పటికే తేల్చినా నేటికీ నిందితుడు శ్రీనుకు బెయిల్ మంజూరు కాలేదు.

**రాజకీయాల కోసమే : శ్రీను తరపు న్యాయవాది సలీం**

సీఎం జగన్మోహన్ రెడ్డి తరపున న్యాయవాది వెంకటేశ్వర్లు మంగళవారం కోర్టులో వాదనలు వినిపిం చారు. సీఎం జగన్ హాజరుకావాలని లేదా బెయిల్ ఇవ్వాలని న్యాయవాది సలీం విజ్ఞప్తి చేశారు. కోర్టుకు వెళ్లే ముందు శ్రీను తరపు న్యాయవాది సలీం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్ఓసీ అయినా ఇవ్వాలి, వాదనలైనా వచ్చి వినిపించాలని అన్నారు. కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ ఇప్పటికే చెప్పిందని ఆయన గుర్తు చేశారు. రాజకీయాల కోసమే కేసును వాయిదా వేస్తున్నట్లున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఈ అంశాన్ని వాడుకోవాలని చూస్తున్నారేమో అని పేర్కొన్నారు.

**మద్దతిచ్చిన దళిత సంఘాల నేతలను అరెస్ట్ చెయ్యడం దారుణం...**

కోడికత్తి కేసులో తమ బిడ్డకు బెయిల్ ఇవ్వాలంటూ శ్రీను కుటుంబ సభ్యులు కోర్టులో పిటిషన్ వేశారు. ఇప్పటికే ఏడుసార్లు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించాయి కోర్టులు. ఇప్పటి వరకు విజయవాడలో జరిగిన కేసు విచారణ ఇక నుండి విశాఖలో జరగనుంది. మరోవైపు శ్రీనివాస్‌ని కావాలనే సర్కార్ వేధిస్తోందిని ఆరోపిస్తున్నారు. జగన్ చేతిలో శ్రీనివాస్ భవిష్యత్ ఉందని తమకు మద్దతిచ్చిన దళిత సంఘాల నేతలను అరెస్ట్ చెయ్యడం దారుణమని శ్రీనివాస్ తల్లి,సోదరుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**బెయిల్ కోసం ఎదురు చూస్తున్న కోడికత్తి కేసు నిందితుడు శ్రీనివాసరావు**

ఐదేళ్లుగా జైల్లో ఉన్నా ఇంకా ఎంత కాలం జైలులో ఉండాలో తెలియడం లేదని, విముక్తి కల్పించాలంటూ జనపల్లి శ్రీనివాసరావు ఇటీవల సుప్రీంకోర్టు జడ్జికి కూడా లేఖరాశారు. కేసును జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ విచారించి న్యాయం చేయాలని వాపోయాడు. న్యాయం చేయాలని అనేక మార్లు కోర్టుకు విన్నవించిన ప్పటికీ స్పందించకపోవడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తున్నానని ఆయన వాపోయారు. శ్రీనివాసరావు తల్లి సావిత్రి.. గతంలో సీజేఐగా ఉన్న జస్టిస్ ఎన్వీ రమణకు ఇదే విషయంపై లేఖ రాశారు.

**చార్జిషీటు దాఖలు చేసిన ఎన్ఐఏ**

వేగంగా విచారణ జరిగిన ఎన్ఐఏ 2019లోనే చార్జిషీటు దాఖలు చేసింది. ఈ దాడి కేసులో మొదటి ముద్దాయిగా జనిపల్లి శ్రీనివాసరావును పేర్కొన్నారు. చార్జిషీటుతో పాటు నిందితుడు శ్రీనివాసరావు విశాఖ జైల్‌లో రాసుకున్న 22పేజీల లేఖను కూడా కోర్టుకు అందజేశారు. తుది చార్జిషీట్ దాఖలు చేసిన ప్పటికీ విచారణ కొనసాగుతుందని ఎన్ఐఎ అధికారులు పేర్కొన్నారు. జగన్‌పై దాడి చేసే ముందు రోజు ఎయిర్‌పోర్టు ఫుడ్ కోర్టులో తోటి ఉద్యోగులతో జగన్ గురించి శ్రీనివాసరావు చర్చించినట్లు పేర్కొంది.ఈ సందర్భంగా జగన్‌తో సెల్ఫీ తీసుకునే అవకాశం ఇవ్వాలని వారిని కోరినట్లుగా చెప్పింది. ఇందుకోసం వైసీపీలో ఎవరితోనైనా మాట్లాడాలని సహా ఉద్యోగి హేమలతను శ్రీనివాసరావు కోరాడని స్పష్టంచేసిం ది.సెల్ఫీ తీసుకునే అవకాశం ఉంటుందని, అందుకోసం తాను మాట్లాడతానని హేమలత భరోసా ఇచ్చి నట్లుగా వివరించింది. పార్టీ నేతలతో కలిసి జగన్ వీఐపీ లాంజ్‌లో ప్రవేశించాక.వారికి అల్పాహారం అం దించేందుకు శ్రీనివాసరావు ఫుడ్ కోర్టు సిబ్బందితో కలిసి లోనికి వెళ్లినట్లుగా చార్జిషీట్‌లో స్పష్టం చేసింది.

## పారదర్శకంగా పోలీసు నియామ పరీక్షల నిర్వహణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పూర్తి పారదర్శకంగా ఎస్ఐ/ఆర్ఎస్ఐల పోలీసు నియామక పరీక్షల నిర్వహణ జరుపుతున్నామని విశాఖ పట్నం రేంజ్ డీఐజీ హరికృష్ణ అన్నారు. స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ/ ఆర్ఎస్ఐల పోలీసు నియామక ప్రక్రి యలో భాగంగా విశాఖపట్నం రేంజ్‌కు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన 800 మంది అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలను ఎస్.ఎల్.పి.ఆర్.బి ఆధ్వర్యంలో నిర్వహించారు. కైలాసగిరి ఆర్మ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో నిర్వహించిన పరీక్షలను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం రేంజ్ పరిధి లో దేహదారుఢ్య పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులకు ఎస్ఎల్‌పిఆర్‌బి వారి ఆధ్వర్యంలో ఆధునాతన టెక్నా లజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల నిర్వహణ పూర్తి పారదర్శకంగా ఉంటుందని అన్నారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరవు అభ్యర్థులు తప్పనిసరిగా పుట్టిన తేదీకి సంబంధించిన, కనీస విద్యార్హతకు సంబంధించిన, కుల ధృవీకరణకు సంబంధించిన, ఓబీసీ నాన్ క్రిమిలేయర్ అయితే రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న నాన్ క్రిమిలేయర్, అబారిజన్ ఎస్టి అయితే వాటికి సంబంధించిన అన్ని ఒరి జినల్ సర్టిఫికె ట్లు, అటేస్టేడ్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అభ్యర్థులకు మొదటగా ఒరి జినల్ సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ పరిశీలన అనంతరం ఎత్తు, ఛాతి, బరువు కు సంబంధించిన ఫిజి కల్ మెజర్మెంట్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వాటిలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 1600 మీటర్స్ రన్, తద నంతరం 1600 మీటర్స్ రన్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 100 మీటర్స్ రన్, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 30 నుండి సెప్టెంబర్ 2 వరకు నాలుగు రోజులపాటు 2745 మంది మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని కొరకు అందరు మహిళా అభ్యర్థులు సన్నద్ధులై దేహ దారుఢ్య పరీక్షలకు హాజరుకావాలని తెలియజేయడమైనదన్నారు. విశాఖ పట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ, అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ప్రత్యేక పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షలకు మంగళవారం 800 మంది అభ్యర్థులకు గాను, 589 మంది హాజరయ్యారు.

## సరైన ప్రణాళికతో కృషి చేస్తే విజయం సాధించడం సులభం : జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున



పీఎం పాలెం, ఆగస్టు 29, ప్రభాతవార్త

మనలోని బలం బలహీనతలను తెలుసుకుని ఒక ప్రణాళిక ప్రకారం కృషి చేస్తే విజయం సాధించడం సాధ్యమేనని, కడప జిల్లా నవోదయ విద్యాలయలో చదువుకున్న తాను మొదట వైద్యవృత్తిలో ప్రవేశించి తర్వాత సివిల్స్‌కు ఎంపిక అయినట్లు కలెక్టర్ చెప్పారు. మంగళవారం ఉదయం కొమ్మాదిలోని జవహర్ నవోదయ విద్యాలయలో విద్యాలయ నిర్వాహక కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నవోదయ విద్యాలయంలో అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవడం సాధ్యమేనని అన్నారు. విద్యాలయానికి, రెండు బోరు బావులు, నాలుగు తరగతి గదులు, పది కంప్యూటర్లు, పార్ట్ టైం డాక్టర్ సదుపాయాలను అందించడంతోపాటు స్టాఫ్ క్వార్టర్స్, రోడ్ల మరమ్మత్తులు చేయడానికి వీలుగా సీ.పీ.డబుల్ యు.డీకి సిఫారసు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే.సంజయ్ కలెక్టరుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ వేలీ పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరీ ప్రభాకర్, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ కీర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది కలెక్టర్ మల్లికార్జునని ఘనంగా సత్కరించారు.

## ఘనంగా జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు

పీఎం పాలెం, ఆగస్టు 29, ప్రభాతవార్త



38వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలులో భాగంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా.పి.విశ్వ మిత్ర ఆధ్వర్యంలో 29న మధురానగర్ నందు ఉన్న జీవీఎంసీ హైస్కూల్ నందు నేత్రదానం ఆవశ్యకత అవగాహన కార్యక్రమం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఐ డొనేషన్ కౌన్సిలర్లచే స్కూల్‌లో ఉన్న 9వ, 10వ తరగతి విద్యార్థులకు సుమారు రెండు వందల మందికి అవగాహన కల్పించారు. నేత్రదానం ఆవశ్యకత గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ హై స్కూల్ హెడ్ మాస్టర్ డి.శాంతి కుమారి, భవిత టీచర్ జగదాంబ, ఐ డొనేషన్ కౌన్సిలర్లు పూర్ణిమ సుజాత, ఇతర టీచర్స్ పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామికి శ్రావణ మంగళవారం ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతరగట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకునిగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శోభకృత్ నామ సంవత్సరం నిజశ్రావణ మాసం శుక్ల పక్షం త్రయోదశి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరిస్వామిలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి నిత్య పూజలతో ప్రారంభమై సుగంధ ద్రవ్య జలాభిషేకములు జరిపి అనంతరం స్వామివారికి అలంకరణ చేసి అనంతరం నాగవల్లీ దళార్చనలు సింధూరార్చనలు పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పీస రమణ, పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, పిళ్లా పోతరాజు పి.రాంబాబు తదితరులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఆగస్టు 29, ప్రభాతవార్త



గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. కొత్త సుజనకోట లో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఆమె శంకుస్థాపన చేశారు. రూ.6 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మాణం కానున్న ఈ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రతి పల్లెకి రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని మహాత్మా గాంధీ చెప్పిన సిద్ధాంతాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తప్పకుండా పాటిస్తారని అనేందుకు గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలే సాక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీసా సుభాష్, సర్పంచ్ వి.రమేష్ ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్‌ఎంపీపీలు భాగ్యవతి, పి.సత్యనారాయణ, ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, సర్పంచులు భాగ్యవతి, అర్జున్, శివ, ఎంపిటిసి గణపతి, మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరావు, మండల కన్వీనర్ కొండలరావు, బంగారు మెట్ట సూపర్ ఎంపిటిసి జగన్నాథం, పంచాయితీ కన్వీనర్లు ఎం.రాంప్రసాద్, రాంప్రసాద్, ఎన్.సురేష్, దేవా, జయదేవ్, కృష్ణ మోహన్, శంకర్రావు, బంగారం మెట్ట సర్పంచ్ వి.రత్న, సుందర్ రావు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటలతో అధిక దిగుబడులు

### విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఆగస్టు 29, ప్రభాతవార్త



వాణిజ్య పంటలు సాగు చేసేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని అందులో అత్యధిక దిగుబడులు సాధించేలా వినూత్న పద్ధతులను పాటించాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం పెద్దాపుట్టు గ్రామంలో రైతులకు మంగళవారం విత్తనాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్‌మా విత్తనాలను 90% సబ్సిడీపై అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్ సాగులో ముంచంగిపుట్టు మండలం ఈసారి రికార్డులు నెలకొల్పాలని ఆమె పిలుపునిచ్చారు. కుటుంబాలను చిన్నాభిన్నం చేసే గంజాయి వంటి పంటలకు దూరంగా ఉండాలని సూచించారు. గిరిజన రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లువెరిసే రోజులు రావాలని ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను సాగు చేసి అత్యధిక సంపాదించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీసా సుభాష్, సర్పంచ్ వి.రమేష్ ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్‌ఎంపీపీలు భాగ్యవతి, పి.సత్యనారాయణ, ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, సర్పంచులు భాగ్యవతి, అర్జున్, శివ, ఎంపిటిసి గణపతి, మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరావు, మండల కన్వీనర్ కొండలరావు, బంగారు మెట్ట సూపర్ ఎంపిటిసి జగన్నాథం, పంచాయితీ కన్వీనర్లు ఎం రాంప్రసాద్, రాంప్రసాద్, ఎన్.సురేష్, దేవా, జయదేవ్, కృష్ణమోహన్, శంకర్రావు, బంగారం మెట్ట సర్పంచ్ వి.రత్న, సుందర్ రావు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వం వచ్చాక గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు పెరిగాయి

## కిలగాడ పీహెచ్సీలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆకస్మిక తనిఖీలు

### బంగారమెట్టలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పరిశీలన

ముంచంగిపుట్టు, ఆగస్టు 29, ప్రభాతవార్త



వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గిరిజన ప్రాంతంలో వైద్య ఆరోగ్య సేవలు భారీగా పెరిగాయని జిల్లా పరిషత్ చైర్పర్సన్ జలపల్లి సుభద్ర అన్నారు. గత ప్రభుత్వా నికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ముంచంగిపుట్టు మండలం కిలగాడ పీహెచ్సీలో చైర్పర్సన్ సుభద్ర మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడి రికార్డులను పరిశీలించి రోగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం ఫీడర్ అంబులెన్సులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాడు –నేడు కార్యక్రమంలో భాగంగా విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. నాడు – నేడు నిధులతో హాస్పిటల్స్ లో మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రతి పీహెచ్‌సీలోనూ ఇద్దరు వైద్యులు తప్పనిసరిగా పని చేస్తున్నారన్నారు. ఇదివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల లేని పరిస్థితి ఉండేదన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించేందుకు వెళితే మరో డాక్టర్ పీహెచ్‌సీలో రోగులకు అందుబాటులో ఉంటున్నారన్నారు. అనంతరం బంగారుమెట్ట నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడ గ్రామస్తులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఎటువంటి ఫలితాలను ఇస్తుందన్న విషయాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీసా సుభాష్, సర్పంచ్ వి.రమేష్ ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీలు భాగ్యవతి, పి.సత్యనారాయణ, ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, సర్పంచులు భాగ్యవతి, అర్జున్, శివ, ఎంపిటిసి గణపతి, మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరావు, మండల కన్వీనర్ కొండలరావు, బంగారు మెట్ట సూపర్ ఎంపిటిసి జగన్నాథం, పంచాయితీ కన్వీనర్లు ఎం రాంప్రసాద్, రాంప్రసాద్, ఎన్.సురేష్, దేవా, జయదేవ్, కృష్ణమోహన్, శంకర్రావు, బంగారం మెట్ట సర్పంచ్ వి.రత్న, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల అక్షర విన్యాసం- ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

కోటవురట్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ స్పోర్ట్స్ డే ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన అక్షర విన్యాసం అబ్బురపరిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వి.లక్ష్మీనారాయణ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే ఇంగ్లీష్ లెటర్రింగులో ఏర్పడి ఉపాధ్యాయుల ప్రశంసలు అనుకున్నారు.

## పాములవాకలో ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి

కోటవురట్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త



పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వి.లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యాన్ని, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరు చేసేందుకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి - జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు



కోటవురట, ఆగస్టు 29, ప్రభాతవార్త

స్థానిక కేజీబీవీ విద్యాలయంలో మంగళవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరితా దేవి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యాన్ని, తెలుగుతనం గొప్పదనాన్ని, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు ఎనలేని కృషి చేశారన్నారు. విద్యార్థులు వేసిన తెలుగు తల్లి వేషధారణలు ఆకట్టుకున్నాయి. జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు ఉపాధ్యాయులను అబ్బురపరిచాయి. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి

చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



ఫోరమ్ ఫర్ బెటర్ చోడవరం ప్రేమ సమాజం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా డా.మోపిదేవి విజయ గోపాల్ విశ్రాంత ఆచార్యులు ఆంధ్రా యూనివర్సిట రిటైర్డ్ ఆర్జేడి తిరుపతి రావు అధ్యక్షతన ఆర్క్.ప్రసాద్ సమన్వయంతో ప్రేమ సమాజం ప్రసాద రాజు, టివి రమణ మాస్టారు, గణేష్ డిఫెన్స్ గణేష్, పోస్ట్ మాస్టర్ కృష్ణ, లక్కవరం సత్యన్నారాయణ మాస్టారు,దొర, మణికంఠ, అడమ్స్, చలపతి, శ్రీ విజ్ఞాన్ కాలేజ్, విద్యా సంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రమణ మాస్టారు వందన సమర్పణ చేశారు.

## సెయింట్ మేరీస్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ



అడ్డతీగల, ఆగస్టు29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు చంద్రయాన్ 3 విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చంద్రయాన్ 3 ల్యాండర్, రోవర్ నమూనాలను తయారు చేసి అడ్డతీగల పురవీధులలో ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలకు నినాదాలు రూపంలో చంద్రయాన్–3 ప్రాముఖ్యతను విశిష్టతను వివరించారు. ఈ ర్యాలీ పాఠశాల నుండి మొదలై దేవి గుడి సెంటర్ సీతపల్లి సెంటర్ సోమలమ్మ గుడి వీధి, మార్కెట్ రోడ్డు మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మినిమోల్ మాట్లాడుతూ మన భారత దేశాన్ని అంతరిక్ష పరిశోధనలలో చంద్రయాన్–3 ప్రపంచలోనే ఒక పెద్ద అడుగు అని ఈ ర్యాలీ ద్వారా తమ విద్యార్థులు గ్రామ ప్రజలకు చంద్రయాన్–3 విశిష్టత ఇస్రో వారి అంతరిక్ష పరిశోధనలు తెలుసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని తద్వారా పిల్లలకు, ప్రజలకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన ఉంటుందని ఆమె తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, పిడిఎస్‌యూ రమణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పద్యాలు, పొడుపు కథలు తెలుగు భాషకు ప్రాముఖ్యత గురించి ఉపన్యాసాలు ఇచ్చారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం వేడుకలు

యలమంచిలి, ఆగస్టు 29, ప్రభాతవార్త



హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలు యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రస్తుత క్రీడారంగంలో ఉన్నత శిఖరాల అధిరోహించిన జావలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జీవిత విషయాలు గురించి తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ క్రీడలో ఆరోగ్య ప్రాముఖ్యత కోసం విద్యార్థులకు తెలియజేశారు. సీనియర్ లెక్చరర్ జగ్గారావు ఎలమంచిలి హాకీ చరిత్ర గురించి తెలియజేశారు. ఫిజికల్ డైరెక్టర్ పోల్ రెడ్డి ధ్యాన్‌చంద్ జీవిత విషయాలు, సిపాయి నుంచి హాకీలో ఆయన పొందిన అవార్డులు క్రీడా విషయాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



యలమంచిలి, ఆగస్టు 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా మంగళవారం గిడుగు వెంకేట రామమూర్తి జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.సి. ఓ.వెంకట రమణ, పాఠశాల ప్రిన్సిపల్ హృషికేష్ దాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాతృభాషను మర్చిపోకూడదని, గొప్ప వారందరూ మాతృభాష నేర్చుకునే రాణించారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పద్యాలు, పొడుపు కథలు, సామెతలతో వివిధ నృత్య కార్యక్రమాలతో, వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమానికి డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ శ్రీలక్ష్మి, శాంతి, ఏ.వో ప్రకాష్, తెలుగు ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష క్రీడా దినోత్సవ వేడుకలు



యలమంచిలి, ఆగస్టు 29, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పేట బయ్యవరం గ్రామంలో ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ధనలక్ష్మి అధ్యక్షతన పాఠశాల ఆవరణలో తెలుగుభాష క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష పితామహుడు గిడుగు రామమూర్తి చిత్రపటంలకు గ్రామ సర్పంచ్ మగలపల్లి సత్యనారాయణ, గొన్నబత్తుల వెంకట శివ శేఖర్ పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగు భాష ఉపాధ్యాయులు శ్రీనుబాబు ఉపాధ్యాయులు పి.రవీంద్ర తెలుగు భాషా గొప్పతనం విశిష్టతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే నీతి పద్యాలు తెలుగు సామెతలను రామమూర్తి పంతులు వేషధారణలతో చూపించారు. వృత్త పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ పి.రవీంద్ర శ్రీనుబాబు కే.వీరభద్రరావు కృష్ణవేణి పాల్గొన్నారు.

## వరిలో యాజమాన్య పద్ధతులు కీలకం

### యలమంచిలి వ్యవసాయ డివిజన్లో శాస్త్రవేత్తల బృందం పర్యటన

యలమంచిలి, ఆగస్టు 29, ప్రభాతవార్త



సోమవారం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తెగుళ్ల విభాగ శాస్త్రవేత్త డా.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రాంతీయ కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.ఏబీఎం శిరీష, వ్యవ సాయ పరిశోధన స్థానం అనకాపల్లి శాస్త్రవేత్త డా.వి.రాజేంద్రప్రసాద్, యలమంచిలి ఏడిఏ రవి ప్రకాష్, ఏవో మోహన్ రావు, డిఆర్‌సి అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ విజేత వ్యవసాయ అధికారి సుమంతా రాంబిల్లీ, మండల వ్యవసాయాధి కారి సౌజన్య ఎస్.రాయవరం కలిసి వరి పొలాలను సందర్శించారు. వరిలో కలుపు నివారణకు 15 నుంచి 20 రోజుల తరువాత, బిస్స్ పైరీ బ్యాక్ సోడియం మందును 0.5ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. వరిలో పొడ తెగులుకు ఎకరానికి హెక్సకొనజాల్ 400 మిల్లీలీటర్లు లేదా ప్రాఫికొన జాల్ 200మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. యలమంచిలి మండలంలో యల మంచిలి కొత్తపాలెం గ్రామాలు సందర్శించారు. రాంబిల్లి మండలంలో దిమిలి, మామిడివాడ గ్రామాలు సందర్శించారు. ఎస్.రాయవరం మండలంలో తిమ్మాపురం గోకుల పాడు గ్రామాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో పాటుగా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ దేవుడు, సంతోషి, మేఘన, అరుణ, ధనరాజు. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం



యలమంచిలి, ఆగస్టు 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్టేషన్ రోడ్ రోడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం తెలుగు భాషా దినోత్సవం క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భవాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగు పితామహుడు గిడుగు రామమూర్తి, ధ్యాన్‌చం ద్ ఫోటోలకు పూలమాలలు వేశారు. ప్రధానోపాధ్యాయురాలు భవాని మాట్లాడుతూ ఉన్నారని తెలిపారు.అనంతరం విద్యార్థినిలుచే తెలుగు సామెతలు రామమూర్తి పంతులు వేషధారణలతో చూపించారు. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు విశ్వేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయురాలు శాంతి కామేశ్వరి పీడీ మూర్తి పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతంలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

మాధవధార, ఆగస్టు 29, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళా శాలలో జాతీయక్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు జిల్లా సెట్విన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ముఖ్య కార్య నిర్వాహణాధికారి బి.రామ్ గోపాల్, సత్యా డిగ్రీ కళాశాల తెలుగు ఆచార్యులు మామిడి వెంకట కృష్ణ మూర్తి ముఖ్యఅతి థులుగా విచ్చేశారు. బి.రామ్ గోపాల్ మాట్లాడుతూ దేశం గర్వించే హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ అని ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటామని, విద్యార్థులందరూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, క్రీడలు శారీరక, మానసిక దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. మామిడి వెంకట కృష్ణ మూర్తి మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషను ప్రాచుర్యంలోనికి తీసుకురావడానికి గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని ప్రతి ఒక్కరూ తెలుగు భాషలో తీయదనాన్ని ఆస్వాదించాలని, తెలుగు భాషను పరిరక్షించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలప్రాముఖ్యత, తెలుగు భాష విశిష్టత అనే అంశాల పైన వక్తృత్వ పోటీలు, కబడ్డీ, క్రికెట్, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యడిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



మాధవధార, ఆగస్టు 29, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెం పరిధిలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయక్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సత్యా డిగ్రీ కళాశాల తెలుగు ఆచార్యులు మామిడి వెంకట కృష్ణమూర్తి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. మామిడి వెంకట కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషను ప్రాచుర్యంలోనికి తీసుకురావడానికి గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని ప్రతి ఒక్కరూ తెలుగు భాషలో తీయదనాన్ని ఆస్వాదించాలని, తెలుగు భాషను పరిరక్షించుకోవాలని కోరారు. విద్యార్థులకు క్రీడలప్రాముఖ్యత, తెలుగు భాష విశిష్టత అనే అంశాల పైన వక్తృత్వ పోటీలు, కబడ్డీ, క్రికెట్, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను బహుకరించడం జరిగింది. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి. శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డా.ఎమ్.వి.సాయిదేవమణి, కెప్టెన్ సత్యవేణి, సూరపు నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీడర్ అంబులెన్స్ సేవలు పరిశీలన

హుకుంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త



మన్యంలో మారుమూల గ్రామాల్లో ఫీడర్ సేవలు మరింత విస్తృతం చేయాలని జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ మూడు జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీనివాసు పేర్కొన్నారు. మండలంలో శోభకోట, జీ.మాడుగుల మండలంలో బంధవిదీ గ్రామాల్లో ఆకస్మికంగా ఫీడర్ అంబులెన్స్ సేవలు పరిశీలించి అనంతరం పాడేరు వైఎస్ఆర్ పశువర్ధన శాఖ అంబులెన్స్ 1962ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యంలో మూరుమూల గ్రామాల్లో గిరిజనుల కు సేవలు అందించేం దుకు ఏర్పాటు చేసిన సేవలను విస్తృతంగా అమలు చేయాలని ప్రతి రోజు మూడు నుంచి నాలుగు కేసలు చేయాలని కోరారు. అలాగే కాల్ సెంటర్ నుంచి కేసులు వచ్చిన రాకపోయిన అంబులెన్స్ సిబ్బంది గ్రామాల్లో ఆశా, ఏఎన్ఎంలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 1962 వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ అంబులెన్స్ సేవలు గ్రామాల్లో రైతులు వినియోగించుకోని వారి పశువులకు వైద్య సేవలు అందించే విధంగా అవగాహనలు కల్పించి టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని కోరారు. పశు సంచార వాహనంలో ప్రతి రోజు 5 నుంచి 7 పశువులకు వైద్య సేవలు అందించాలని అదేశించారు.అల్లూరి జిల్లా సూపర్‌వైజర్ గంగాధర్, ఈఎంటీలు మత్స్యరాజు, మణికంఠ, పశువైద్య సిబ్బంది సాయి, బాలరాజు పాల్గొన్నారు.

## మన్యంలో నేపాల్ కంట్రీ గ్రౌండ్స్వెల్ ఇంటర్నేషన్ ఎన్‌జీవో సభ్యుల బృందం పర్యటన

హుకుంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేసి నేపాల్ రాష్ట్రంలో దానిని అవలంభించేందుకు మన్యంలో నేపాల్ కంట్రీ గ్రౌండ్స్వెల్ ఇంటర్నేషన్ ఎన్‌జీవో తరుపున 6 సభ్యులు వచ్చారని ప్రకృతి వ్యవసాయం డీపీఎం భాస్కరరావు పేర్కొన్నారు. మండలంలో రంగశీల, పెదగరువు, పొదిలి, మాసాడు. కుంతుర్ల మోటు జోరు గ్రామాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటల్ని పరి శీలించారు. మొట్టుజోరు గ్రామంలో 360 రోజులు రకరకాల పంటలు పండించే రైతు వి చైతమ్మను కలసి ఆమె వద్ద 100 రకాల విత్తనాలు చూసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేపాల్లో ఎరువులతో పండించే పంటల కంటే ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలు ఎంతో అభివృద్ధిగా అధిక సాగుతో ఉన్నాయని తెలిపారు. నేపాల్లో ఇటువంటి వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారని పేర్కొన్నారు. మన్యంలో 26 నుంచి 31వరకు అధ్యాయనం చేయనున్నట్లు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎస్ఆర్‌పి దేముళ్లు, సుధాకర్, పండన్నా తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరంలో వైభవంగా శ్రావణలక్ష్మి వ్రతాలు

గొలుగొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త



గొలుగొండ మండలం పాతకృష్ణాదేవిపేట శ్రీ సత్యసాయి మందిరంలో శ్రావణమాసం సందర్భంగా శ్రావణలక్ష్మి పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి చుట్టూ ప్రక్కల గ్రామానికి చెందిన ఏభై మంది మహిళాలు ఆలయం వద్ద చెరుకొని ప్రత్యేక వ్రతాలు, పూజలు నిర్వహించారు. వేద పండి తులచే కుంకుమ పూజలు జరిపి శ్రావణమాసం విశిష్టితతో గౌరి అమ్మవారికి తలచుతూ ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయం వద్ద శ్రావణమాసం పూజలు చేసుకొనేందుకు అన్ని వసతులు కల్పించిన సాయి, స్థానిక సత్యసాయి సేవాదళ్ సభ్యులు, భక్తులకు ధన్యవాదములు తెలిపారు.

## అధికారం కొనసాగింపు లక్ష్యంగా గృహ సారధులు సచివాలయ కన్వీనర్లు పనిచేయాలి



గొలుగొండ, ఆగస్టు, 29, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు గృహసారథులు సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని జడ్పిటిసి స్వర్ల వెంకటగిరి బాబు అన్నారు. పప్పు చెట్టి పాలెం పంచాయితీలో గృహసారధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ప్రజా సంక్షేమం కొనసాగింపుగా ప్రభుత్వం తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు పాటుపడాలన్నారు. ఇంటింటికి అర్హతను బట్టి అవినీతి లేని సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. సచివాలయాల కన్వీనర్లతో కలిసి గృహసారథులు ఎన్నికలే లక్ష్యంగా అధికారమే ధ్యేయంగా ప్రజలతో మమేకం అవ్వాలని సూచించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నడూ లేని, గత ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ప్రజా సంక్షేమాన్ని అందించారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీకి అండగా నిలిచేలా ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గృహసారధులకు బీమా సౌకర్యం కూడా త్వరలో కనిపిస్తుందని తెలియజేశారు. గృహ సారధితో పాటు కుటుంబ సభ్యులు కూడా ఈ బీమా వర్తించేలా పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్ కొరుప్రోలు ఫణి శాంతారాం, మండల యువజన విభాగం అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## పంచాయితీ చట్టాలపై కార్యదర్శులకు శిక్షణ ప్రారంభం

అరకులోయ, ఆగస్టు 29, ప్రభాతవార్త



అరకులోయ ఏపీ టూరిజం హరిత ఇష్టా, గోష్టి సమావేశ మందిరంలో మంగళవారం పంచాయితీ చట్టాలపై కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు వచ్చే నెల 24వ తారీకు వరకు జరగనున్నాయి. బృందాల వారీగా జరిగే ఈ శిక్షణ కార్యక్ర మాలు, 4 బృందాలకు శిక్షణ ఇవ్వనున్నాయి. ఒక్క బ్యాచ్‌కు ఆరు రోజులు పాటు శిక్షణ ఉంటుందని కోర్సు డైరెక్టర్ కృష్ణ మోహన్, డిజిపిఓ కొండలరావు, డిఐపిఓపిఎస్ కుమార్ విలేకరులకు తెలిపారు. కాగా మొదటి బ్యాచ్‌లో 55 మందికి శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు.

# ధనుష్ మూవీలో కింగ్ నాగార్జున జాయిన్

నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ ధనుష్, నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలో పవర్ ప్యాక్డ్ రోల్‌లో కింగ్ నాగార్జున అక్కినేని జాయిన్ అయ్యారు. ఈ మల్టీస్టారరన చిత్రానికి స్టార్ పెర్ఫార్మర్ కోసం వెతుకుతున్న మేకర్స్ తన చరిష్మాతో తెరపై వెలుగులు నింపటానికి మన కింగ్ కంటే ఎవరు బెటర్ అని భావించారు. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మంగళవారం అనౌన్స్‌మెంట్ చేశారు. ఇద్దరి స్టార్స్ అభిమానులు వారిని స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నారాయణదాస్ కె.





నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈ క్రేజీ ప్రాజెక్టును ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి (ఏషియన్ గ్రూప్)లో అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి కలిసి ప్రతిష్టాత్మంకగా నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇంకా సెట్స్‌పైకి వెళ్లని ఈచిత్రం ఇప్పటికే భారీబజ్‌ను సృష్టిస్తోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

# బర్త్‌డేకి సాలిడ్ గిఫ్ట్!



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్టుల్లో 'ఓజీ' ఒకటి.. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల వరుస షెడ్యూల్‌లో షూటింగ్ జరుపుకుందీ చిత్రం. పూణేతోపాటు పలు ప్రాంతాల్లో ఈసినిమా చిత్రీకరణ చేశారు. ఈ




ఏడాది చివరల్లోనే ఈచిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు కాగా ఈచిత్రీకరణ ఇంకా కొంత మిగిలి ఉంది.. కాగా ఈచిత్రానికి సంబంధించి పవన్‌కల్యాణ్ ఫస్ట్‌లుక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్‌బర్త్‌డే అనే విషయం తెలిసిందే.. ఈసందర్భంగా ఏకంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్‌చేస్తున్నట్టు తెలిసింది..టీజర్‌తో ఆకట్టుకునే విజువల్స్‌తోపాటు మంచి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ ఫాన్స్‌కు కిక్ ఇచ్చేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్‌హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్‌ఇండియా రేంజ్‌లో రిలీజ్ కానున్న ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# బాయ్స్ హాస్టల్ సక్సెస్ మీట్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ బ్లాక్ బస్టర్ మూవీ హాస్టల్ హుడుగారు బేకగిద్దరేను తెలుగులో బాయ్స్ హాస్టల్ పేరుతో గ్రాండ్‌గా విడుదల చేశారు. నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించారు.. ఇందులో ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స తదితరులు నటించారు. ఈ చిత్రం ఆగస్టు 26న తెలుగులో విడుదలై హిట్‌టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. నిర్మాత సుప్రియ మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఎక్కడున్నా ఆదరించటం తెలుగు ప్రేక్షకుల ప్రత్యేకత అన్నారు. హాస్టల్ బాయ్స్ చిత్రంతో అది మరోసారి రుజువైందన్నారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిన చ్రితం బాయ్స్ హాస్టల్ అన్నారు. థియేటర్



లో ప్రేక్షకుల నవ్వులు చూస్తున్నపుడు వచ్చే తృప్తి వేరు అన్నారు. అలాంటి గొప్ప తృప్తి, మజాని ఇచ్చిన చిత్రమన్నారు.. నాగార్జునగారు ఈసినిమా చేస్తున్నపుడు ఏ జోనర్ సినిమా అని అడిగారని, ఏం చెప్పాలో కాసేపు ఆలోచించా(నవ్వుతూ) అని అన్నారు. ఎందు కంటే ఇది చాలా కొత్త తరహా చిత్రమన్నారు. నాగార్జునగారు ఈసినిమా చూసి చాలా యూనిక్‌గా ఉందన్నారు. ఈచిత్రానికి పని చేసిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, కొత్తదనం ఉన్న కంటెంట్‌ను ఆదరించటంలో తెలుగుప్రేక్షకులు ముందుంటారని అన్నారు. స్టూడెంట్స్, హాస్టల్‌లో చదువుకున్న వాళ్లు ఈసినిమాను చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నామన్నారు.థియేటర్లలో అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. ఇండియాలోనే ఇలాంటి సినిమా రాలేదన్నారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ, సినిమా చూసిన అందరికీ విపరీతంగా నచ్చుతుందని అన్నారు. యూత్ చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, ఇది తెలుగు సినిమాలా ఉండాలని చాలా హార్డ్ వర్క్‌చేసి డబ్ చేశామన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ నిర్మాతలకు థాంక్స్ అన్నారు. తెలుగులో ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు.



# సంక్రాంతికి 'నా సామిరంగ'

కింగ్ నాగార్జున అక్కినేని పుట్టినరోజు సందర్భంగా అభిమానులను ఆనందపరిచే విధంగా ఆయన కొత్త చిత్రాన్ని అనౌన్స్‌చేశారు.పలు ప్రముఖ చిత్రాలకు పనిచేసిన పాపులర్ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని మాస్ జాతరగా రూపొందిస్తున్న ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మించబోతున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. రిచ్ ప్రొడక్షన్ డిజైన్, అత్యుత్తమ టెక్నికల్ స్టాండర్డ్స్‌తోరూపొందనున్న ఈచిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు.. మరో బిగ్ సర్‌ప్రైజ్‌గా మేకర్స్ ఒక గ్లింప్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను కూడ ప్రకటించారు. ఈచిత్రానికి నా సామిరంగ అనే క్యాచీ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ వినగానే మనకు ముందుగా గుర్తుకువచ్చేది ఎఎన్‌ఆర్ కల్ట్ హిట్ సిపాయి చిన్నయ్యలోని నా సామిరంగ . ఐకానిక్ సాంగ్.. నాగార్జున ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో బీడీ తాగుతూ మాసీ హెయిర్ స్టయిల్, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టైటిల్ గ్లింప్స్, నా సామిరంగ.. వరల్డ్‌ను మనకు పరిచయం చేస్తుంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం 2024 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ మరో ఆసక్తికరమైన అప్‌డేట్ అందించారు..



**లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌ను సరికొత్తగా తెరపై చూపిస్తూ టాలీవుడ్‌లో తనదైన ముద్రవేశారు దర్శకుడు శివ నిర్వాణ.. ఆయన తెరకెక్కించిన చిత్రాలు సుకుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకుని సక్సెస్‌అయ్యాయి.. విజయ్ దేవరకొండ, సమంత జంటగా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన చిత్రం ఖుషి.. మరో రెండు రోజుల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమైంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఖుషి విడుదలకు రెడీ అవుతున్న సందర్భంగా దర్శకుడు శివ నిర్వాణ మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే.**

# హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీ



పెళ్లికి ముందు పెళ్లి తర్వాత సమస్యలతో గతంలో అనేక సినిమాలు వచ్చాయి.. అయితే ఈసినిమాలో టైటిల్‌కు తగినట్టుగా ఎంటర్‌టైన్‌మెంట్‌తో కథనుచెప్పాలని అనుకున్నాను.. ట్రైలర్‌లో ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఉన్న సీన్స్ చూశారు. ఇవన్నీ థియేటర్‌లో హార్ట్ టచింగ్‌గా ఉంటాయి. డియర్ కామ్రేడ్ సినిమా తర్వాత విజయ్‌కి ఈ కథ చెప్పాను. కథ చెప్పిన ఏడాదిన్నర తర్వాత సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాం.. ఎందుకంటే విజయ్ లైగర్‌సినిమాలో బిజీగా ఉన్నారు. నేను నిన్నుకోరి, మజిలీ, టక్ జగదీశ్ చేసిన తర్వాత ఔట్ ఆఫ్‌ది బాక్స్ మూవీ చేయాలని అనుకున్నాం. అయితే విజయ్ ను కలిసినపుడు ఖుషి కథ పాయింట్‌గా చెప్పాను.. ఆయనకు బాగా నచ్చింది.. అలా ఈసినిమా జర్నీ మొదలైంది. ఈ చిత్రం మణిరత్నం సఖి లాంటి పాయింట్ అనే వార్తలొ చ్చాయి.. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ ఉంటుంది.. ఇవాళ్టి కాంటెంపరరీ సొసైటీలో ఉన్న ఒక ఇష్యూని విజయ్, సమంత లాంటి పాపులర్ స్టార్స్ ద్వారా అడ్రస్ చేయిస్తే బాగుంటుందని నమ్మాను.. వాళ్లకూ ఈ పాయింట్ కనెక్ట్ అయ్యింది. ఆ పాయింట్ ఏంటనేది ట్రైలర్‌లో మేం చూపించలేదు.. థియేటర్‌లో చూడాలి. నేను గతంలో నిన్నుకోరి, మజిలీలో ఫెయి ల్యూర్ లవ్‌స్టోరీస్ చూపించాను.. కానీ ఈసారి ఒక ఎంటర్‌టైనింగ్ ట్రైనింగ్, ఎనర్జిటిక్, సరదాగా ఉండే ప్రేమకథను రూపొందించాలని అనుకున్నాను.. నేను వ్యక్తిగతంగా సరదాగా ఉండే పర్సన్ ని.. ఈసినిమాకు సరదా అని , మరి కొన్ని టైటిల్స్ అనుకున్నాను. కానీ విజయ్, సమంతకు ఉన్న పాన్‌ఇండియా ఇమేజ్‌కు సినిమాను పాన్‌ఇండియాస్థాయిలో తీసుకెళ్లాలి అనుకున్నపుడు ఐదు భాషలకు కలిపి ఒకే ఒక టైటిల్ ఉంటే బాగుంటుందని అన్పించింది. అలా ఖుషి టైటిల్‌ను ఫిక్స్ చేశాం..ఈసినిమా హీరో అని, హీరోయిన్ అని ఎవరి వెర్షన్‌లో ఉండదు.. బ్యాలెన్స్‌గా ఉంటుంది. ఈసినిమా విజయ్‌తో స్టార్ట్ అయ్యింది.. ఆ తర్వాత సమంత లాంటి పెర్ఫార్మింగ్ హీరోయిన్ ఉంటే సినిమా మరింత స్ట్రాంగ్‌గా అవుతుందని చెప్పి ఆమెను అడిగాం.. ఈసినిమాలో విజయ్‌ను లేడీ ఆడియెన్స్ బాగా ఇష్టపడతారు.. ప్రేమ కథను ఎంత కొత్తగా చెప్పాలి అనే ఆలోచన నుంచి పుటిందే కాశ్మీర్ బ్యాక్‌డ్రాప్.. కథ రాసినపుడు సెకండాఫ్ రడెఈ అయ్యింది. కానీ పస్టాఫ్‌లో లవ్‌స్టోరీని కాలేజీలో చూపించకుండా ఒక ఫీల్ గుడ్ ప్లేస్, ప్లెజెంట్‌గా ఉండే ప్లేస్ నుంచి మొదలుపెడితే బాగుంటుంది అన్పించింది. అలాగే హీరో హీరోయిన్ల మధ్య పరిచయం ఫన్‌తో సాగాలి అనుకున్నాం.. సమంత షూటింగ్ కోసం ఎంతో కోఆపరేట్ చేస్తుంది. చాలా డెడికేటెడ్ హీరోయిన్.. అలాంటి హీరోయిన్‌కు ఒక హెల్త్ ప్రాబ్లమ్ వస్తే మేమంతా సపోర్ట్ చేయకుంటే ఎలా . ఆమె ట్రీట్‌మెంట్ మధ్యలో వస్తా..అని చెప్పింది.. కానీ మధ్యలో గ్యాప్ ఇస్తూ షెడ్యూల్స్ చేయటం ఇబ్బందిగా ఉండి. పూర్తిగా నయమైన తర్వాతే రమ్మని చెప్పాం.. మైత్రీ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్లకు ఎంత ఫ్రీడమ్ ఇస్తారో మీకు తెలుసు.. వాళ్లు ఇచ్చిన రిసోర్సెస్‌ను బాగా ఉపయోగించుకోవాలే గానీ ఎంతైనా క్రియేటివిటీ చూపించుకోవచ్చు.. నేను కాదు ప్రతి దర్శకుడు మైత్రీ వాళ్ల గురించి మంచిగా చెబుతారు. ఇపుడు మైత్రీతో అనుబంధం ఏర్పడింది. ఖుషిలో వింటేజ్ సమంతను చూస్తారు.. ఆమె ఫ్యామిలీ మ్యాన్ వంటి డిఫరెంట్ జానర్స్‌చేసింది.. ఇపుడు లవ్‌స్టోరీలో సమంతను చూడటం మంచి ఫీల్ కల్గిస్తుం ది.. స్పీడ్‌గా సినిమాలు చేయటం నా చేతుల్లో లేదు డెస్టినీ..రెండేళ్లకోసినిమా చేస్తూ వచ్చా.. మధ్యలో కోవిడ్ వచ్చింది. అపుడు కూడ కష్టపడి ఎలాగో టక్ జగదీష్ కంప్లీట్ చేశాం..అది ఓటిటికి వెళ్లింది.. ఖుషి సినిమా కథకు సమంత రియల్ లైఫ్‌కు ఎలాంటి పోలికలు ,సంబంధం లేదు.. నేను మూడేళ్ల క్రితం రాసుకున్న కథ ఇది. ఆమెతో మజిలీ సినిమాచేశాను కాబటిన బాగా నటించగలదు అని ఇందులోకి తీసుకున్నాం.. నేను రాసిన కథలో ఆమె తన క్యారెక్టర్‌ను ప్లే చేసింది. అంతే . మరో హీరోయిన్ ఈసినిమాలో నటిస్తే ఇలాంటి ప్రశ్నలకు అవకాశం ఉండదు.. నేను దర్శకుడు మణిరత్నం అభిమానిని.. ఆయన సినిమాలను ఇషష్టపడతాను.

# 'జవాన్' నుంచి 'నాట్ రామయ్యా వస్తావయ్యా..' సాంగ్ రిలీజ్...

కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్ జవాన్.. సెప్టెంబర్ 7న రిలీజ్ అవుతున్న ఈసినిమానుంచి మంగళవారం నాట్ రామయ్యా.. వస్తావయ్యా.. సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. రీసెంట్‌గా షారూఖ్ తనఅభిమానులతో మాట్లాడుతూ, ఈ సాంగ్ గ్లింప్స్‌ను విడుదల చేసి ఆశ్చర్యంలో ముంతెచ్చారు.. దీంతో మూడో





సాంగ్ ఎపుడు రిలీజ్ అవుతుందా.. అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశా రు.ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడు తూ నాట్ రామయ్యా వస్తావయ్యా... సాంగ్ విడుదలైంది.. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టు ఈ పాటను అద్భుతంగా తెరకెక్కించారు. పాట చూస్తుం టే పార్టీ నెంబర్‌లా ఉంది.. ప్రోమో లో షారూఖ్ ఎనర్జీ, చార్మ్ అందరినీ ఆకట్టుకుంది.. ఇపుడు సాంగ్‌లో అది రెట్టింపుగా కన్పిస్తుంది.. డాన్స్ మూవ్స్ ట్రండ్ సెట్టింగ్‌గా ఉన్నాయి.. పాటను హిందీ, తెలుగు, తమిళ భాషల్లో మేకర్స్ విడుదల చేశారు. సాంగ్ పార్టీ వైబ్స్‌తో అలరిస్తుంది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ,తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

vaartha.com



లేటెస్ట్ ఫొటోషూట్: కళ్యాణి ప్రియదర్శన్

# రాకింగ్ రాకేష్ కొత్తచిత్రం ప్రారంభం

గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై గరుడవేగ మేకింగ్స్ ప్రొడక్షన్ నెం1 మంగళవారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది..రాకింగ్ రాకేష్ ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు.. గరుడవేగ లాంటి అద్భుతమైన చిత్రాలకు డిపిఓగా పనిచేసిన అంజి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అనన్య హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. తెలంగాణ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ తొలిసన్నివేశానికి క్లాప్



ఇచ్చారు.. ఎపి పర్యాటక శాఖ మంత్రి రోజా సెల్వమణి కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి తనికెళ్ల భరణి గౌరవ దర్శకత్వం వహించారు. సాయికుమార్ మేకర్స్‌కు స్క్రిప్ట అందజేశారు. తెలంగాణ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ రాఘవ, విఎన్ ఆదిత్య, ప్రవీణ,అనిల్ కడియాల, ధనరాజ్, తాగుబోతు రమేష్,అదిరే అభి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష రక్షణకు పాటుపడదాం

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రథమ భారతీయ భాషాశాస్త్రవేత్త, తెలుగువెలుగు గిడుగు వేంకటరామ్మూర్తి జయంతిని తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో ప్రపంచవ్యాప్త తెలుగువారందరికీ శుభాకాంక్షలు అని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటన చేశారు. తెలుగు వ్యావహారిక భాషలోనే పుస్తక రచన చేయాలని ఉద్యమించి, సాహిత్యాన్ని సామాన్యుడికి చేరువ చేసిన గిడుగు రామ్మూర్తి స్మృతికి నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. విద్యావ్యాప్తి జరగాలంటే బోధన జరిగే భాష, మాతృభాష అయి ఉండాలని ఆయన ఆశించారని పేర్కొన్నారు. గిడుగువారి ఆశయస్ఫూర్తిగా, తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించటం దగ్గర నుంచి, పాలనలో తెలుగును ప్రవేశపెట్టటం వరకు తెలుగభాష వ్యాప్తికి, సంరక్షణకు నడుంకట్టింది తెలుగు దేశమే అన్నారు. తెలుగుభాషను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పాటుపడాలని కోరుతున్నానని తెలిపారు.

# అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారం ఉండాలి

## టిఎస్ వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వ్యవసాయం విషయంలో అమెరికా, తెలంగాణ మధ్య పరస్పర సహకారం ఉండాలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన తొలిరోజు అయోవా రాష్ట్ర గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం మంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటన తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, వ్యవసాయ ప్రోత్సాహక విధానలను గూర్చి వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వ్యవసాయం దారుణ పరిస్థితుల్లో ఉందని, కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన విప్లవాత్మక పథకాల వల్ల రైతాంగం



ఆర్థికంగా బలపడిందని చెప్పారు. వ్యవసాయ రాష్ట్రమైన అయోవాకు, తెలంగాణకు అనేక సారూప్యతలు ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలూ ఆహార ధాన్యాల ఉత్పత్తి, పౌల్ట్రీ, మాంసం ఉత్ప త్తిలో నెంబవర్ వన్‌గా నిలిచాయని తెలిపారు. భవిష్యత్‌లో రెండు రాష్ట్రాల మధ్య అనేక అంశాల్లో పరస్పర సహకారానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



పవిత్రోత్సవాల ఉదకశాంతి చేస్తున్న వైదిక సిబ్బంది

### శ్రావణ పౌర్ణమి నుండి సెప్టెంబర్ 1వరకు

# ఆలయ పవిత్రోత్సవాలు

● శ్రావణ పౌర్ణమి గిరిప్రదక్షిణలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. స్పృశ్య, అస్పృశ్య దోష నివారణార్థం కాలచక్రంలో వచ్చే దోష నివారణార్థం సంవత్సర కాలంలో వచ్చు దోష నివారణార్థం, సంవత్సర కాలంలో జరిగేటటువంటి క్రతువులు అన్ని సత్ఫలాన్ని, సధ్యఃఫలమును ఇచ్చుటకు గాను చేసే క్రతువు లేదా ఉత్సవమే 'పవిత్రోత్సవం' 30 (బుధవారం) నుండి సెప్టెంబరు 1 వరకు నిర్వహించడమైనది. 108 పోగులతో 108 ముడులు చేసి అమ్మవారికి, దేవతా మూర్తులకు పవిత్రధారణ చేయడం జరుగుతుంది. ఈ క్రతువు అంతా సర్వ ప్రాయశ్చిత్త విధివిధానాలతో వైధికోత్తంగా నిర్వహించబడును. కావున పవిత్రోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం దేవస్థాన యాగశాలలో వైదిక సిబ్బంది ఉదక శాంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాదశర్మ, వైదిక కమిటీ సభ్యులు వేద పండితులు మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు. పవిత్రోత్సవాల్లో మొదటిరోజు శ్రావణ పౌర్ణమి 30న ఉదయం 3 గంటలకు అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం అనంతరం ప్రాతఃకాలార్చన, పవిత్రధారణ, ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వరస్వామి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్ని ప్రతిష్టాపన, సర్వప్రాయశ్చిత్త విధి తత్తత్ దేవతారాధన, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు మూలమంత్ర హవనాలు, వేదపారాయణలు, హారతి, మంత్రపుష్పం నిర్వహించబడతాయి. తదుపరి ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. నిత్య కైంకర్యములను దేవస్థాన అర్చకులు మాత్రమే నిర్వహిస్తారు.

**శ్రావణ పౌర్ణమి గిరిప్రదక్షిణ ఆహ్వానాలు**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఆలయంలో కొలువైన శ్రీ గంగసమేత దుర్గామల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి గిరిప్రదక్షణలో భాగంగా లోకకళ్యాణార్థం నగర వీక్షణకు కొండది వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు కొబ్బరికాయకొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్తంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లికార్జున మహామండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**అన్నదాన విరాళం**

ఆలయంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు నార్సింగి, హైదరాబాద్‌కు చెందిన దాత వేమూరి విద్యాసాగర్, మాణిక్యాంబ కుటుంబ సభ్యులతో సహా రూ.1,00,116/-లు విరాళమును ఆలయ అధికారి చందు శ్రీనివాస్‌కు అందచేశారు.

దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదం, శేషవస్త్రం అందచేశారు.

# మర్రి జనార్దన్‌రెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించండి

## సుమోటోగా చీఫ్‌ఎన్నికల కమిషన్ తీసుకోవాలి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యలు సుమోటాగా స్వీకరించి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా నిలువరించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మాట్లాడుతూ తెలకపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చామని తెలిపారు. మర్రి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు ఎదురుపడితే పబ్లిక్‌గా కాల్చివేస్తా అనడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని దీనికిఎన్నికలు ఎందుకు కాల్చుకోవడాలు, కత్తులతో పొడుసుకోవడాలు వుంటే సరికాదా అని ఆయన వ్యాఖానించారు. బిఆర్ఎస్ కూడా హింసా యుతమైన ప్రకటనలు చేసే ఇలాంటి వీధిరౌడిలకు టికెట్లు ఎలా కేటాయిస్తుంది బిఆర్ఎస్ విధానం కూడా అదేనా తెలియజేయాలని ఆయన కోరారు. మర్రి జనార్ధన్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకొంది చీఫ్ ఎన్నికల అధికారికి డిజిపి దృష్టికి తీసుకొని వెళ్ళుతుందని హెచ్చరించారు. సీనియర్ నాయకుడు ఉపాధ్యక్షుడు నిరంజన్, వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన విడుదల చేసింది కానీ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయా అభ్యర్థులపై వుండే పోలీసు కేసులను ఉంటే నేరచరిత్రను 48 గంటల్లో ప్రకటించాలనే నియమం పాటించడంలో నేటికి విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు చేయాలని ఎన్నికల కమిషన్‌కి లేఖ రాసామని అభ్యర్థులు చేసే ఖర్చుల విషయంలో నియమ, నిబంధనలు కూడా మార్చాలని ఆయన కోరారు.

### ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త

# చందనమోహన్‌రావుకు సతీవియోగం

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గత 40 సంవత్సరాలుగా చందన బ్రదర్స్‌ను నెలకొల్పి అనంతరం సిఎంఆర్‌గా రూపాంతరం చెంది తెలుగు రాష్ట్రాలలో అనేక శాఖలను విస్తరించడంలో ముఖ్యభూమికను పోషించిన చందన మోహనరావు ఆయన ధర్మపత్ని సుబ్బలక్ష్మీ కృషి ఎంతో ఉంది. మంగళవారం చందన సుబ్బలక్ష్మీ స్వర్గస్తులైనారు. నగరంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రజా ప్రతినిధులు చందన మోహనరావును, మావూరి వెంకటరమణను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# మెగా డిఎస్సీ ప్రకటించాలి

## పాఠశాల విద్యాకమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు

## ఉదయం నుంచి అరెస్టుల పరంపర కొనసాగించిన పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఐదు వేల టీచర్ పోస్టులు కాదు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మెగా డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుద్యోగులు మంగళవారం రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడిని పురస్కరించుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు అరెస్టుల పరంపరను కొనసాగించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగ టీచర్ అభ్యర్థులు పలు దిక్కుల నుంచి కమిషనర్ కార్యాలయం వరకు చేరుకుని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, రామ్మోహన రావు, గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో వేలాది మంది నిరుద్యోగులు అలీయా కాలేజి నుంచి ర్యాలీగా బషీర్‌బాగ్, రవీంద్రభారతి మీదగా వచ్చి కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అలీయా కాలేజీ నుంచి బయలుదేరిన అభ్యర్థులను పోలీసులు బషీర్‌బాగ్, ఎల్‌బి స్టేడియం వద్ద అడ్డుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసి విఫలం చెందారు. పోలీసులను ఛేదించుకుని అభ్యర్థులు కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు అభ్యర్థులకు మధ్య వాగ్వివాదం, తోక్కిసలాట జరిగింది. కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అభ్యర్థులను నిలువరించడానికి ఎంతో సేపు ప్రయత్నించినప్పటికి సాధ్యం కాలేదు. అభ్యర్థులు మూకుమ్మడిగా తరలి పోయారు. ఈ సందర్భంగా కిందపడ్డ పది మంది అభ్యర్థులు గాయపడ్డారు. ఆగ్రహ ఆవేశాలతో అభ్యర్థులు రెచ్చిపోయారు. అంతకు ముందు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పిఆర్‌సి కమిటీ రిపోర్ట్‌లో ప్రకటిస్తే 5 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రకటించడం దారుణమన్నారు. తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలలో 18 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారని, సిఎం కెసిఆర్ అసెంబ్లీలో 15వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారని, 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటిం చాయని ఆయన గుర్తుచేశారు. గత 25 సంవత్సరాలుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పాఠశాలలో ఖాళీగా ఉన్న10 వేల పిఇటి పోస్టులు భర్తీ చేయాలని, 5 వేల క్రాఫ్ట్, డ్రాయింగ్, టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ టీచర్ పోస్టును భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పాఠశాలలో టీచర్ పోస్టుల భర్తీ చేయకపోతే పాఠశాలల్లో పిల్లలకు చదువులు ఎలా ? వస్తాయని ప్రశ్నిం చారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్ల పల్లి అంజీ, నాయకులు సైదులుగౌడ్, ఫృద్వీరాజ్, మోదీరాందేవ్, గౌతమి, శృతి, రమాదేవి, గంగా తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య



మంగళవారం ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

## ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను తిప్పికొడదామని ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ పిలుపునిచ్చారు. మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కార్మిక ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దేశ సంపదను సంపన్న వర్గాలకు, బడా కార్పోరేట్ శక్తులకు అప్పచెబుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్మిక వర్గాన్ని దోచుకోవటానికి కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఆజాదీకా అమృత్ మహక్షత్సవ్ పేరుతో ఊదరగొడుతున్నప్పటికీ కార్మిక జీవితాలు మాత్రం దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక చట్టాల రద్దు కోసం రెండు సంవత్సరాలు వీరోచితంగా పోరాడి విజయం సాధించిన రైతులను ఆదర్శంగా తీసుకుని కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రోడ్లను అందంగా తీర్చిదిద్దే సఫాయి కార్మికుల జీవితాలు అందహీనంగా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చంద్రయానంను గొప్పగా చెప్పుకుంటున్న పాలకులు అక్కడ కూడా మణులు, గనులు వంటి విలువైన సంపద కోసమే ఆరాటపడుతున్నారని ఆరోపించారు. పెట్టుబడిదారుల చెప్పు చేతల్లో పాలన సాగిస్తున్న పాలకులు కార్మికుల కనీస వేతనాలు కూడా పెంచటం లేదని అన్నారు. కార్మికులలో మహిళా కార్మికులు అధికంగా ఉంటారని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని, మీ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్, రాష్ట్ర నాయకులు ఆర్.జనార్ధన్, బి.భూమన్న, అరుణ, ఎన్.దాసు, సి.హెచ్.భీమేశ్వర్, ఐ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంటగలుస్తున్న మానవత్వం

## కాసుల కోసం కన్నవారు ఖతం

**పాపన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మానవత్వం మంటగలుస్తున్నాయి. కాసుల కోసం కన్నవారు అని కూడా చూడకుండా ఖతం చేస్తూ సమాజం తలదించుకునేలా చేస్తున్నారు. కాసుల కోసం కన్న తల్లినే కన్న కొడుకు కడతేర్చిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మహిపా ల్‌రెడ్డి కథనం ప్రకారం అన్నారం గ్రామానికి చెందిన దనమొల్ల గంగయ్య, శంకర మ్మలకు నలుగురుసంతారం కాగా గత పదేళ్ల క్రితం గంగయ్య మృతి చెందా డన్నారు. భర్త మృతి చెందడంతో శంకరమ్మ(57) కూలీ పనులు చేస్తూ ఇరువురు కుమార్తెల వివాహంచేసి అత్తారింటికి సాగనంపింది. ఇద్దరు కుమారుల్లో ఒక కుమా రుడు ఈనటి ప్రమాదంలో మృతి చెందగా ఉన్న ఒక్క కొడుకు ప్రసాద్‌ను అల్లారు ముద్దుగా పెంచి పోషించుకుందన్నారు. ప్రసాద్ ఆటోను తోలుతూ జీవనం సాగిస్తుండగా మద్యంకు బానిసై మంగళవారం తల్లితో గొడవ పడి తల్లి చనిపోతే రైతు బీమా కింద రూ.5 లక్షలు వస్తాయని దురాలోచన చేసి తల్లిని చీరతో ఉరివేసి హత్య చేసి ఏమీ ఎరగనట్లు వ్యవహరించాడన్నారు. మృతురాలి గొంతుపై గాట్లు కానరావడంతో స్థానికులు అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మెదక్ సిఐ వెంకటేశం, పాపన్నపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డిలు తమ సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించగా కొడుకే తల్లిని హత్య చేసినట్లు నిర్ధారించుకుని తమదైన శైలిలో విచారించగా రైతు బీమా డబ్బులు వస్తాయని చంపేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని శవానికిపోస్టుమార్టంనిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పూర్వవిద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

## 46 యేళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితుల బృందం

**జగ్గయ్యపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం అద్వితీయంగా జరిగింది. 1974-77లో స్థానిక శ్రీమతి గెంటేల శకుంతలమ్మ డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం చదివిన ఈ స్నేహితుల బృందం బి కన్వెన్షల్ ఫంక్షన్ హాలులో ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు. 40 మంది ఈ కార్యక్రమానికి హాజరై తమ జీవిత విశేషాలు, పరిచయాలతో హోదాలు మరిచి స్నేహమాధుర్యాన్ని చవిచూశారు. ఆత్మీయ అనురాగాలతో నాటి ముచ్చట్లు గుర్తుచేసుకుంటూ హాస్యాన్ని పండిస్తూ నిండైన నవ్వులతో ఈ ప్రాంగణాన్ని శోభాయమానం చేశారు.



పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో మాజీమంత్రి నెట్టెం రఘురామ్ తదితర ప్రముఖులు.

ఈ బృందంలోని విద్యార్థి మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ కూడా పాల్గొని తన సంతోషాన్ని పంచుకున్నారు. కోలపల్లి వెంకటేశ్వరరావు (బులిబాబు), శ్రీరాంకనకదుర్గాప్రసాదు, పసుపులేటి ప్రసాదు ఈ సమావేశం ఏర్పాటు చేయటంలో విశేషంగా శ్రమించారు. సభలో నాటి తమ అధ్యాపకులు మేజర్ ఎస్‌వివి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, బి విజయలక్ష్మి, కె సత్యనారాయణ (కెఎస్ఆర్)లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో పలు రంగాల్లో నిష్ణాతులైన గోనుగుంట్ల ప్రభాకరరావు, పద్మనాభుని కుటుంబరావు, కొల్లి మార్షల్ స్టాలిన్, చౌడవరపు మల్లిఖార్జునరావు, మామిడిబత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, శ్రీధర్‌రావు, బైండ్ల శ్రీనివాస్ తదితరులు

# కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ నుంచి వర్గీకరణ అంశం తొలగించాలి

## మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** ఇటీవల చేవెళ్ల దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో ప్రకటించిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం చేర్చడం తగదని దాన్నివెంటనే డిక్లరేషన్‌నుంచి తొలగించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బంజారాహిల్స్‌లోని సంఘం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు వర్గీకరణ జరపడం సాధ్యం కాదన్న విషయం తెలుసునని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌నేతలు కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం వర్గీకరణ అంశం తెరపైకి తేవడం సరైంది కాదన్నారు. ఇటీవల జరిగిన వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ అంశం చర్చకు వచ్చినప్పుడు కేంద్రమంత్రి నారాయణస్వామి రాజ్యసభ సాక్షిగా వర్గీకరణ సాధ్యం కాదని తేల్చిచెప్పారన్నారు. ఈవిషయంపై పూర్తి అవగాహన ఉన్న మల్లికార్జున ఖర్గేను స్థానిక కాంగ్రెస్ నేతలు తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానంను కలిసి అన్ని విషయాలు వివరిస్తామన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో వర్గీకరణ అంశం తప్పా మిగతా అన్నిఅంశాలను తాము స్వాగతిస్తామన్నారు. చెన్నయ్య పేర్కొన్నారు.

# తిరుపతిలో త్వరలో తెలుగుభాషా బ్రహ్మోత్సవాలు

● అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు

● విజయవాడలో అధికారభాషా దినోత్సవాల సందర్భంగా పలువురికి వివిధ పురస్కారాలు ప్రదానం



తెలుగు భాషా బ్రహ్మోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వాడుక భాషగా తెలుగును నిలపాలన్నదే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు స్పష్టం చేసారు.త్వరలో తిరుపతి నగరం కేంద్రంగా తెలుగు భాషా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఏపీ అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 160వ జయంతి,తెలుగుభాషా వారోత్సవాలు ముగింపు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి శ్రీక్షేత్రయ్య కళాక్షేత్రం ఈ ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో విజయబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనుగుణంగా తెలుగుభాష వాడుకలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయన్నారు.వాటిని ఆహ్వానించాలన్నారు.రాజకీయ కారణాలతో కొందరు తెలుగును మృతభాషగా సంభోదిస్తున్నారన్నారు.అది సరికాదన్నారు.తనకు తెలుగురాదని అవహేళన చేసారన్నారు.తాను అనర్గళంగా తెలుగును మాట్లాడుతున్నా,పద్యసాహిత్య విశ్లేషణ చేస్తున్నా ఓ విమర్శగా మాట్లాడాలనే దిశలో కొందరు వ్యవహరిస్తున్నారు.ఏ మనిషి ఒక్క భాషకు పరిమితం కాకుండదన్నారు.ఫైటా.ఎకరం వంటి పదాలు తెలుగువి కావన్నారు.అవి తెలుగు భాషలో అంతర్లీనంగా మారాయన్నారు తెలగు పదాలు అనేక రాష్ట్రీయ భాషలో కలిసి పోయాయన్నారు.మాతృభాషాభ్యున్నతికి సీఎం జగన్ విశేషంగా కృషి చేస్తున్నారు.ఆయన ప్రోత్సాహంతోనే తెలుగు సంస్కృత అకాడమీ, మీడియా అకాడమీలు తెలుగులో ఆయా రంగాల్లో విశేషసేవలందించిన వారిని సత్కరిస్తున్నామన్నారు,దళిత,బహుజన సాహిత్యం మొదలుకుని అన్ని సాహిత్య ప్రక్రియల్లో సదస్సులు,కవులు,కళాకారలకు పురస్కారాలు అందిస్తామన్నారు.విశ్వభాషగా అవతరింప చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావు మాట్లాడుతూ అచ్చంగా తెలుగు పదాలతోనే మాతృభాషను వాడుకలో కొనసాగించలేమన్నారు.ఏ భాషలోనైనా వాడుకలో అన్యభాషా పదాల వినియోగం ఉంటుందన్నారు.ఈ విషయంలో అధ్యయనం,పరిశోధన అవసరమన్నారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ,ఎంఎల్ఏ మల్లాది విష్ణు మాట్లాడుతూ తెలుగుభాషకు ప్రాచీన హోదా తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిదన్నారు.ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు,ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పి.గౌతమరెడ్డి,సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లిఖార్జునరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా అక్కిరాజు సుందరరామకృష్ణ ఆధ్వర్యంలో నటుడు పి,కౌశిక్ కృష్ణదేవరాయునిగా ప్రదర్శించిన నృత్య,సాహిత్య,పద్యరూపకం "భువన విజయం" అందరిని ఆకట్టుకుంది.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థుల నృత్యరూపకాలు ఆలరించాయి. అక్కిరాజు సుందర రామకృష్ణ,వంశీ రామరాజు,వెలమల సిమ్మన్నలకు జీవన సాఫల్య పురస్కారాలతో పాటుగా 20మందికి భాషా సేవారత్న, మరో 25 మందికి ,భాషా సేవా పురస్కారాలను అందజేసారు.

# ఫేస్‌వాష్ అదేపనిగా వద్దు !



సీజన్‌తో సంబంధం లేకుండా తమ ముఖం తాజాగా ఉండాలన్న ఉద్దేశంతో కొంతమంది రోజులో ఎక్కువసార్లు ముఖం శుభ్రం చేసుకుంటుంటారు. అయితే దీనివల్ల ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎక్కువసార్లు ఫేస్‌వాష్ చేసుకుంటే ఏమవుతుందో తెలుసుకుందాం..

**ఈ పొరపాటు చేయద్దు!** ఈ పొరపాటు చేవద్దు... మాటిమాటికీ ముఖం కడుక్కోవడం వల్ల చర్మంపై పేరుకున్న దుమ్ము పోయి శుభ్రపడుతుందని చాలామంది అనుకుంటారు. కానీ, అది పొరపాటు, ఎందుకంటే ఎక్కువసార్లు ముఖం కడుక్కోవడం వల్ల చర్మాన్ని పొడిబారకుండా కాపాడే జీబమ్ అనే నూనె పదార్థం తొలగిపోతుంది. ఫలితంగా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువ. అంతేకాకుండా చర్మం మరింత పొడిబారిపోయి పొలుసులుగా ఉండిపోవచ్చు. అందుకే రోజుకు రెండుమూడు సార్లకు మించి ముఖం కడుక్కోకపోవడమే మేలంటున్నారు నిపుణులు. అది కూడా గాఢత తక్కువ ఉండే సబ్బు లేదా లిక్విడ్ ఫేస్‌వాష్‌తో మాత్రమే.

**చర్మతత్వాన్ని బట్టి..** ఒక్కక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుంది. కొందరిది జిడ్డు చర్మమైతే, మరికొందరిది పొడిగా ఉంటుంది. ఇంకొందరు సాధారణ చర్మతత్వాన్ని కలిగి ఉంటారు. అయితే చర్మతత్వాన్ని బట్టే రోజుకు ఎన్నిసార్లు ముఖం కడుక్కోవాలనేది ఆధారపడి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సాధారణ చర్మతత్వం గల వారు రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఫేస్‌వాష్ చేసుకుంటే చాలు. అలాగే జిడ్డు చర్మతత్వం ఉన్నట్లయితే రెండుమూడుసార్లు ఫేస్‌వాష్ చేసుకున్నా. ఆ తర్వాత టోనర్‌ని ఉపయోగిస్తే ఎక్కువ సమయం తాజాగా కనిపించే అవకాశం ఉంటుంది. ఇక పొడి చర్మం ఉన్న వారు ఒకట్రెండుసార్లు ముఖం కడుక్కొని.. వెంటనే మాయిశ్చరైజర్ రాసుకుంటే ఫలితం ఉంటుంది.



**ఎలాంటి ఫేస్‌వాష్ మంచిది ?....** మీ చర్మ తత్వానికి తగిన ఫేస్‌వాష్‌లను ఎంచుకోవడమూ ముఖ్యమే! అయితే కొందరికి ఎలాంటి ఫేస్‌వాష్‌లైనా నప్పుతాయి. మరికొందరికి గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌లను ఉపయోగించినా సమస్యలొస్తాయి. కాబట్టి మీరు వాటిని కొనే ముందు దానిపై ఉండే లేబుల్‌ని ఓసారి పరిశీలించాలి. తద్వారా అది ఏ చర్మతత్వానికి సరిపోతుందో తెలుస్తుంది. అలాగే వాడే ముందు ఓ సారి ప్యాచ్ టెస్ట్ చేయడమూ మర్చిపోవద్దు.

**ఎలాంటి ఫేస్‌వాష్ మంచిది ..?**
మీ చర్మ తత్వానికి తగిన ఫేస్‌వాష్‌లను ఎంచుకోవడమూ ముఖ్యమే! అయితే కొందరికి ఎలాంటి ఫేస్‌వాష్‌లైనా నప్పుతాయి. మరికొందరికి గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌లను ఉపయోగించినా సమస్యలొస్తాయి. కాబట్టి మీరు వాటిని కొనే ముందు దానిపై ఉండే లేబుల్‌ని ఓసారి పరిశీలించాలి. తద్వారా అది ఏ చర్మతత్వానికి సరిపోతుందో తెలుస్తుంది. అలాగే వాడే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేయడమూ మర్చిపోవద్దు.

**తేమ కోల్పోకుండా ...** చర్మం తేమగా ఉన్నప్పుడే తాజాగా కనిపిస్తుంది. ఎక్కువసార్లు ముఖం కడుక్కోవడం వల్ల చర్మంలోని తేమ శాతం తగ్గిపోయి లేనిపోని సమస్యలొస్తాయి. అలా జరగకుండా ఉండాలంటే.. ముఖాన్ని పదే పదే శుభ్రం చేసుకోకపోవడంతోపాటు ఈ చిట్కాను పాటించడం మంచిదంటున్నారు నిపుణులు.
స్నానం చేయడానికి ముందు బాదం నూనెను ముఖానికి, శరీరానికి బాగా పట్టించాలి. అలా గంట పాటు వదిలేస్తే చర్మ పోషణకు అవసరమయ్యే పోషకాలు చర్మంలోకి ఇంకుతాయి. ఫలితంగా చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. ఫేస్‌వాష్ చేసుకోవాలనుకున్నప్పుడు పదే పదే నీటతో ముఖ్య కడుక్కోవడానికి బదులుగా.. ఒక్కోసారి తడిగా ఉండే వైప్స్‌ని ఉపయోగించచ్చు. లేదంటే మరికొన్ని సార్లు టిష్యూస్‌తోనూ ముఖాన్ని శుభ్రంగా తుడుచుకోవచ్చు. ❑

# మొహమాటమొద్దు !

**ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్.. చదువుకుంటూనే సంస్థల తీరును తెలుసుకోగల మార్గాలు. వీటిని రెజ్యూమ్‌కు అదనపు వెయిటేజీని ఇచ్చే మార్గాలుగానే భావించొద్దు. ఎందుకంటే ఇవి కెరియర్‌ను నిర్మించుకునే మార్గాలు కూడా కాబట్టి..**

- సంస్థనీ కళాశాలగానే భావించొద్దు. వెళ్లి కూర్చుంటే చాలు.. నేర్పుతారన్న భావనా వద్దు. తెలియని విషయమేదైనా నేరుగా వెళ్లి తెలుసుకోండి. అమ్మాయిలు.. ఏమనుకుంటారోనని వెనకాడొద్దు. ఇచ్చిన పనిని ఉత్సాహంగా సమయానికి పూర్తి చేయండి. మొత్తంగా ఉద్యోగంలానే భావించండి.
- చాలామంది వీటిని సెలవుల్లోనే ఎంచుకుంటారు. కళాశాలకు వెళుతూనే చేస్తుంటే ఆ వివరాలను సంస్థకు తెలియజేయండి. నేర్చేసుకోవాలన్న ఆరాటంలో చదువునూ నిర్లక్ష్యం చేయొద్దు. రెంటినీ సమన్వయం చేసుకోవాలి.
- నిపుణుల, అనుభవజ్ఞులతో పనిచేసే అవకాశం ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్‌లతో దొరుకుతుంది. వాళ్లతో పరిచయం పెంచుకోండి. అలాగని వాళ్ల సమయాన్ని వృథా చేయొద్దు. వాళ్ల పని, హోదా మొదలైనవి తెలుసుకోండి. తర్వాత కనిపించినప్పుడు పలకరించినా సరి పోతుంది. కావాలంటే కెరియర్‌పరమైన సందేహాలనూ అడగొచ్చు.
- ఇక్కడ మీ ఉద్దేశం నేర్చుకోవడమే. కాబట్టి, తెలియదు అనడానికి సందేహించొద్దు. అర్థం కాని విషయాలను ప్రశ్నించండి. పైగాఇది ఎదుటివారికి మీ ఆసక్తిని తెలియజేస్తుంది. ❑




రాఖీ పండుగ వస్తుందంటే రక్షాబంధన్లు అమ్మే చిన్న చిన్న దుకాణాలు చాలానే వెలుస్తాయి. మొదట్లో అలాంటి దుకాణాన్నే నడిపేవారు రజని. ఆమె అక్కడితో ఆగిపోతే మనమిప్పుడు మాట్లాడుకొనేవాళ్లమే కాదు. తోటి మహిళలకు ఉపాధినిస్తూ, దక్షిణాది మొత్తానికి రాఖీలను అందిస్తూ కోట్లలో టర్నోవర్‌ని సాధిస్తున్నారు పెద్దపల్లెకు చెందిన ఇల్లెందుల రజనీ. ఆమె స్ఫూర్తి తెలుసుకుందాం.

# రంగురంగుల రాఖీలను అందిస్తూ..

జీవనోపాధికోసం చిన్నచిన్న వ్యాపారలు చాలానే చేశారు రజనీ. ఆమె భర్త కృష్ణమూర్తి. అవన్నీ నష్టాలనే మిగిల్చాయి. ఈ క్రమంలోనే ఓ చిన్న రాఖీ దుకాణం నిర్వహించేవారు కృష్ణమూర్తి. దాంట్లో పెద్దగా లాభాలు రాకపోవడంతో దాన్ని వదిలేసి దీపావళి టపాసులవైపు దృష్టిపెట్టారాయన. లాభం లేదు అని భర్త వదిలేసిన ఆ వ్యాపారాన్నే రజనీ ముందుకు నడిపించారు. ఆమె చదివింది పదో తరగతి మాత్రమే. మొదట్లో కోల్‌కతా, రాజ్‌కోట్, అహ్మదాబాద్, ఢిల్లీ, జోధ్‌పూర్ ప్రాంతాల్లో వాళ్లు తయారు చేసిన రాఖీలను కొనుగోలు చేసి, స్థానిక మార్కెట్లో అమ్మేవాళ్లం. పదిహేనేళ్ల పాటు ఇదే పద్ధతి. అంతదూరం వెళ్లడం, పెద్దగా లాభాలు రాకపోవడంతో.. మనమే సొంతంగా ఎందుకు చేయకూడదు అని ఆలోచించా. అలా ఏడెనిమిదేళ్ల క్రితం మొదటుపెట్టిన ఈ వ్యాపారం. ఇప్పుడు ఎంతోమంది మహిళలకు ఉపాధినిచ్చే కుటీర పరిశ్రమగా మారిందంటారు రజనీ.

**ఏడాది పొడవునా పనే...** మొదట్లో భర్త సహకారం తీసుకున్న రజనీ తర్వాత తాను సొంతంగా అడుగులు వేయడమే కాకుండా మరో 250 మందికి ఉపాధినందించారు. 'అమ్మగా మిగిలిపోయిన రాఖీలూ, పాడయినవాటిని విప్పి ఎలా చేశారో గమనిస్తే చేయడం సులువే అనిపించింది. వాటితోనే కొంత సాధన చేసి తర్వాత కొత్త డిజైన్లనూ ప్రయత్నించడంతో మా రాఖీల ప్రయాణం మొదలైంది. వీటి తయారీలో.. నూలు, పాలిస్టర్ దారాలు ముఖ్యమైనవి. ఇవి కాక పెండెంట్లు, పూసలు, రాళ్లు అవసరమవుతాయి. దారాలని గుజరాత్, రాజస్థాన్,ఢిల్లీ, అహ్మదాబాద్‌ల నుంచి కొనుగోలు చేస్తా. పెండెంట్లు ముంబయి, రాజ్‌కోట్, ఢిల్లీ నుంచి తెస్తాం. ఇక పూసలు, రాళ్లు వంటివి చైనా నుంచి దిగుమతి చేసుకుంటాం. వీటితో పాటు ప్యాకింగ్ మెటీరియల్స్‌ని ముంబయిలో కొనుగోలు చేస్తా. మాకో వర్క్‌షాప్ ఉంది. అందులో నిత్యం 50 మంది ఆడవాళ్లు రాఖీలు తయారుచేస్తారు. వేసవిలో ఈ సంఖ్య రెట్టింపు అవుతుంది. కావాల్సిన డిజైన్ ఒకటి నేను చేసిచ్చి.. కొందరికి ముడిసరకును వాళ్లింటికే పంపించి పని ఇస్తా. ఇలా పనిచేసే వారందరూ రోజుకి రూ.400 నుంచి రూ.800 వరకు సంపాదిస్తారు. ఏడాది పొడవునా పని ఉంటుంది. దేశవ్యాప్తంగా వీటిని అమ్మేందుకు మార్కెటింగ్ సిబ్బందీ ఉన్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి మాకు ఆర్డర్లు వస్తుంటాయి. తర్వాత వారంలోగా సరకు వాళ్లకి చేరవేసేందుకు రవాణా సంస్థలతోనూ ఒప్పందం కుదుర్చుకున్నాం. ఒక్క రాఖీలు మాత్రమే కాకుండా సంక్రాంతి సమయంలో రంగులూ, ముగ్గు పొడులు కూడా చేస్తాం. ఏటా రూ.4 నుంచి 5 కోట్ల విలువైన వ్యాపారం చేస్తున్నాం. ప్రతి వ్యాపారంలోనూ ఉన్నట్టే ఇందులోనూ సవాళ్లు ఉంటాయి. సరిగా చేయకపోతే చాలా రాఖీలు పాడవుతుంటాయి. కొన్ని అమ్ముడుపోవు. ఆ నష్టమంతా మాదే. మాకోబాబు, పాప. ఇద్దరికీ పెళ్లిళ్లయ్యాయి. బాబు మావారి వ్యాపారంలో తోడుగా ఉంటున్నాడు. ఎక్కడో తయారు చేసినవి ఇక్కడ అమ్మడం కంటే. ఇక్కడ తయారు చేసి ఇతర ప్రాంతాల్లో విక్రయించడం ద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకోవచ్చు. మరికొందరికి ఉపాధి ఇవ్వగలుగుతున్నానన్న సంతృప్తి మిగిలిందంటారు రజని. ❑



## చెలి చిట్కా

నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మెరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకుండా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ ఆయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# బఠాణీ బర్ఫీ



**కావలసినవి :** పచ్చి బఠాణీలు-పావుకిలో, పాలపొడి, జీడిపప్పు పొడి, ఎండుకొబ్బరి పొడి- కప్పు చొప్పున, పంచదార-2 కప్పులు, నెయ్యి-అరకప్పు, బాదం పలుకులు-చెంచా

**తయారీ :** పచ్చి బఠాణీలను ఉడికించి చల్లారాక నీళ్లు తీసేసి గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో నెయ్యివేసి బఠాణీ గుజ్జును వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాత్రలో పంచదార తీగ పాకం తయారుచేసి.. అందులో వేయించిన బఠాణీ పేస్టు వేసి, సన్న సెగ మీద ఉడికిస్తూ తర్వాత పాలపొడి వేయాలి. ఉండ కట్టకుండా తిప్పుతుండాలి. దగ్గరపడిన తర్వాత ఎండుకొబ్బరి పొడి, జీడిపప్పు పొడి వేయాలి. పాత్రకు అంటుకోకుండా ఉన్నప్పుడు దించేయాలి. పళ్లెంలో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, పైన బాదం పలుకులు వేయాలి. చల్లారాక ముక్కలుగా చేసుకోవడమే. ❑

# పిల్లల్లో ఫిట్‌నెస్..

స్కూలు, ట్యూషన్లు, హోంవర్క్.. సమయం మిగిలితే వీడియాగేమ్స్. వీటితో పిల్లలకు శారీరక శ్రమ ఉండటం లేదు. ఆటలాడాలనే ఆసక్తి కొరవడి వారిలో ఫిట్‌నెస్ తగ్గుతోంది. ఒకేచోట గంటల తరబడి కూర్చోవడంతో కండరాలకూ కదలిక ఉండదు. దీంతో జీవక్రియలన్నీ మందకొడిగా మారుతున్నాయి. వీటిలో మార్పు రావాలంటే చిన్నారులకు వ్యాయామం తప్పనిసరి అంటున్నారు.



పెద్దవాళ్లకు శారీరక వ్యాయామం ఎంత ముఖ్యమో, పిల్లలకూ అంతే అవసరం. అప్పుడే వాళ్లు చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడతాయి. జీర్ణాశయ పనితీరు బాగుంటుంది. పిల్లల్లో చురుకుదనం పెంచాలంటే మైదానం, పార్కులో అవుట్‌డోర్ గేమ్స్ ఆడటంపై ఆసక్తి పెంచాలి. అది జరగాలంటే మనమూ వాళ్లతో కలిసి మైదానంలోకి వెళ్లాలి. అమ్మానాన్నతోపాటు కసరత్తులు చేయడానికి పిల్లలు కూడా సరదాగా ముందుకొస్తారు. చెమటపట్టేలా ఆడినప్పుడే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి, అవయవాల పనితీరు బాగుంటుంది.

**వ్యాయామాలను....** ఉదయం నిద్ర లేచిన వెంటనే చిన్నచిన్న వ్యాయామాలు చేయడమెలానో పిల్లలకు చెప్పించాలి. దాంతో వాళ్ల అవయవాలన్నింటికీ రక్తప్రసరణ బాగా జరుగుతుంది. తేలికైనవాటిని ఎన్నిక చేసి వారికి నేర్పిస్తే చాలు. నాలుగైదు రోజుల్లో ఆసక్తి పెరిగికొనసాగిస్తారు. దీనివల్ల కండరాలు, ఎముకలు బలోపేతమై వయసుకు తగిన ఎదుగుదల కనిసిస్తుంది.

**ధ్యానంతో...** బాల్యం నుంచీ ధ్యానం, యోగా వంటివి నేర్పించాలి. పది నిమిషాలు చేసినా ఏకాగ్రత చేయడమెలాగో శిక్షణ నివ్వాలి. ఇది వారిని మానసికంగానూ బలంగా మార్చి ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి దూరంగా ఉంచుతుంది. అలాగే వ్యాయామాలను డ్యాన్స్ రూపంలోకి తీసుకొచ్చి.. ఆ వీడియోలను ఇప్పుడు యూట్యూబ్‌లో ఉంచుతున్నారు. వాటిని టివిలో పెట్టి అంతా కలిసి చేద్దాం అని మీరు ముందుకొస్తే పిల్లలూ ఉత్సాహం కనబరుస్తారు. ఇది ఆరోగ్యాన్ని పెంచడమే కాదు, పిల్లలతో మంచి అనుబంధాన్ని ఏర్పడేలా చేస్తుంది. ❑

# కడుపు ఉబ్బరానికీ ముద్ర

ఆహారపు అలవాట్లు, జీవన శైలి కారణంగా వయసుతో నిమిత్తం లేకుండా ఈ మధ్య కాలంలో చాలామంది కడుపుబ్బరం బాధ పడుతున్నారు. దీన్నుంచి బయటపడటానికి మండూకీ ముద్ర ప్రయత్నించండి.
రెండు కాళ్లూ ముందుకు మడిచి వజ్రాసనంలో నిటారుగా కూర్చోవాలి. రెండు చేతులూ పిడికిలి బిగించి ఫొటోలో చూపిన విధంగా పొత్తికడుపు వద్ద ఆనించాలి.



నెమ్మదిగా శ్వాస వదులుతూ మెల్లగా ముందుకు వంటి నుదురు కింద ఆనేలా చూడాలి. ఒకవేళ మొదట్లో తల కింద ఆనించడం కష్టంగా అనిపిస్తే దిండు లాంటిది పెట్టి, దాని మీద నుదురు ఉంచాలి. అంత కూడా వంగలేదంటే సాధ్యమైనంత వరకూ వంగి మెల్లగా శ్వాసా తీసుకుంటూ యథా స్థితికి రావాలి. ఇలా మూడు నుంచి నాలుగు సార్లు చేయాలి. పొట్టఎక్కువగా ఉన్నవాళ్ల పొత్తి కడుపు మీద పిడికిలి తాకించడం ఇబ్బందిగా అనిపిస్తే అరచేతులు రెండూ ఆనించి కొన్ని రోజులు ప్రాక్టీస్ చేస్తే, తర్వాత శరీరం తేలిగ్గా వంగుతుంది. పిడికితలి ఆనించడం తేలికవుతుంది. ❑





# ఆత్మీయబంధనం

శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి విశేషమైంది. ఆ రోజు సోదరి చేత రక్షాబంధనం కట్టించుకుంటే సకల దేవతల రక్షణ ఉంటుందని మన సంప్రదాయంలో ప్రగాఢ విశ్వాసం. సనాతన ధర్మం ప్రకారం ఇంటి ఆడపడుచు శ్రీమహాలక్ష్మికి ప్రతిరూపం. సాక్షాత్తూ శక్తిస్వరూపిణి. ఆమె కట్టే రక్ష అన్ని అరిష్టాలనూ తొలగిస్తుందని నమ్మకం. దీనికి సంబంధించి మన పురాణాలు ఎన్నో దృష్టాంతాలను ఉన్నాయి. ఓసారి దేవతలు, రాక్షసులకు మధ్య సాగిన పోరులో దేవేంద్రుని శక్తి సన్నగిల్లింది. అది గమనించిన ఆయన భార్య శచీదేవి గరికపోచలను దారంలా పేని, పార్వతీపరమేశ్వరులు, లక్ష్మీపారాయణులను ప్రార్థించి, వీక్షణాది సంస్కారంతో మంత్రించి, భర్త ముంజేతికి రక్షా బంధనం కట్టింది. ఆ బంధనం ప్రభావంతో దేవేంద్రుడు విజయకేతనం ఎగురవేశాడు. ఆ నేపథ్యంలో

**యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలం ః**
**తేనత్వా మభిజధ్నామి రక్ష మా చల మా చల**

మహర్షులు ప్రతిపాదించిన ఈ ఈ రక్షాకవచ మంత్రానికి ధానశీలుడు, బలసంపన్నుడైన రాక్షసరాజు బలిచక్రవర్తిని దేవతల కోరికపై విష్ణుమూర్తి బంధించాడు. అంతటి విష్ణుశక్తిని రక్షాబంధన రూపంలో నీకు కడుతున్నాను. నీ చేతిని అంటిపెట్టుకొని ఉండే ఈ రక్షాకవచ ప్రభావంతో దేవతలందరూ నీ పక్షాన నిలిచి, ఏ ప్రమాదమూ లేకుండా నిన్ను చల్లగా చూడాలని కోరుకుంటున్నాను అనేది భావం. లోకంలో పరమపవిత్రమైన సంబంధాల్లో సోదర బంధం ఒకటి. సాక్షాత్తూ శ్రీకృష్ణపరమాత్ముడు కూడా చెల్లెలు ద్రౌపతి ఆపద వేళ 'అన్నా' అని ఆర్తితో పిలవగానే అభయహస్తమిచ్చి అదుకున్నాడు. కంసుడు ప్రాణభయంతో కఠినాత్ముడై తమకు ముప్పు తలపెట్టనప్పుడు. వసుదేవుడు అతనికి సోదర సోదరి బంధాన్ని గుర్తుచేశాడు. బావా నువ్వు ఈమెకి సోదరుడివి కదా! నీ చెల్లెలికి కానుకలు ఇవ్వాలి. చీరలు పెట్టాలి. ఆడపడుచు అని గౌరవించాలి. ఆత్మీ వచనాలతో ఆదరించాలి. కానీ ఇదేంటి? ఏవో గాలిమాటలు విని ఆ అమాయకురాలిని వధించాలని చూస్తున్నావు. అయో.. ఎంత అన్యాయం మాకు ప్రాణభిక్ష పెట్టు అంటూ వేడుకున్నాడు. ఆ మాటలకు అంతటి క్రూరాత్ముడు కూడా కరిగిపోయాడు. రామకృష్ణ పరమహంస విషయం తీసుకుంటే.. ఆయన దివ్యాంశ సంభూతడని వారి సోదరే తొలుత గుర్తించింది. ఆ ఆరాధనాభావంతో ఆమె ఆయనను బాలుడిగా ఉన్నప్పుడే పుష్ప, చందనాలతో పూజించేది. సోదరి మీది ప్రేమతో-ఆమె కాశీలో మరణించి ముక్తిని పొందే భాగ్యాన్ని కల్పించారు పరమహంస. ❑

ఆధ్యాత్మికం

# నిమిషాల్లో అలంకరిద్దాం..

**పూజలకు,వ్రతానికి ముందు నుంచీ ఎంత సన్నద్ధమయినా.. హడావుడి తప్పదు. ఇలాంటప్పుడు కొన్ని పనులను స్మార్ట్‌గా పూర్తిచేసు కోగలిగితే సమయం ఆదా అవుతుంది.**

- ఉదయం గడపలకు పసుపురాసి బొట్లు పెట్టడం తప్పదు. కానీ దానికి ఇరువైపులా పసుపు, కుంకుమ పడి పోతుంటుంది. అలా కావొద్దంటే పసుపులో కాస్త గంధం కలిపి బ్రష్ సాయంతో గడపకు రాయండి. అక్కగా అతుక్కుంటుంది దానిపై కుంకుమ పెట్టినా నిలబడుతుంది.
- గుమ్మం ముందు రంగుల ముగ్గు వేయటం కష్టంగా కనిపిస్తే చిన్న ముగ్గువేసి, పూలు, రంగులను చల్లినా అదే కళ వస్తుంది. అదీ కుదరకపోతేచిన్న ముగ్గు వేసి మధ్యలో ఉర్లి లేదా ఏదైనా ఇత్తడి పాత్ర పెట్టి నీళ్ల పోయండి. రెండు మూడు రకాల పూల రేకలు చల్లేయండి. ఎంత కళగా ఉంటుందో..
- ఒక్కోసారి పూజలకు పూలు లేకపోవచ్చు. లేదంటే తెచ్చినవి సరిపోకపోవచ్చు అలాంటప్పుడు చందనంలో ముంచి కాటన్ ఇయర్ బడ్స్‌తో దేవుడి పటాలపై పూలమాలను గీస్తే సరి. నిండుగా కనిసిస్తాయి.
- గుమ్మాలకు తోరణాలు కట్టడానికీ, అలంకరణకీ తాజా పూలు దొరక్కపోతే కంగారు పడిపోవద్దు. రెడీమేడ్ పూల మాలలు వాడేయొచ్చు. వాటిని గుమ్మాలకూ, పూజ వెనుక గోడకూ వేలాడదీసిన అందంగా కనిపిస్తాయి. అవీ లేకపోతే మామిడి ఆకులను ఒకదాని మీద ఒకటి ఉంచి, మధ్యలో ఓ పువ్వు ఉంచి కుట్టినా అందంగా కనిపిస్తుంది. కుట్టడం ఇబ్బంది అనుకుంటే స్టాప్లర్‌తో కుట్టినా చిటికెలో పని పూర్తవుతుంది. అయితే తర్వాత వాటిని జాగ్రత్తగా తొలగించడం మాత్రం తప్పనిసరి. ❑



# కొలాజెన్ క్యారెట్



**వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు, గీతలు సాధారణమే. దీనికి క్యారెట్ మంచి పరిష్కారమంటున్నారు ని**

- క్యారెట్‌లో ఎ, కె,బి 6 విటమిన్లు, బయోటిన్, మినరల్స్, బీటా కెరొటిన్ గుణాలెక్కువ. దీన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే మధుమేహ ప్రమాదమండదు. పీచు యాసిడ్లను అదుపులో ఉంచడమే కాదు.. అజీర్తినీ నిరోధిస్తుంది.
- దీనిలో ఉండే కెరొటినాయిడ్స్, బయోయాక్టివ్ ఫ్లైవనాయిడ్లు కణాల ఆరోగ్యానికి చాలా మంచిది. నేరుగా తీసుకున్నా, ఉడికించి తీసుకున్నా చర్మానికి మంచిదే. విటమిన్ ఎ.. కణాలు, కొలాజెన్ ఉత్పత్తికీ సాయపడుతుంది. కళ్ల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది.
- క్యారెట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం గుండె, మెదడు, మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒత్తిడిని దూరంగా ఉంచడమే కాకుండా టాక్సిన్లను బయటికిపంపి కాలేయాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

బిడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్..

# కెరీర్‌లో ఉత్తమ ర్యాంక్ అందుకున్న హెచ్‌ఎస్ ప్రణయ్

**హైదరాబాద్, ఆగస్టు 29:** ఇటీవల ముగిసిన ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పథకం సాధించిన భారత షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కెరీర్‌లో అత్తుత్తమ ర్యాంక్ అందుకున్నాడు. మంగళవారం బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిబ్ల్యూఎఫ్) విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ప్రణయ్ మూడు స్థానాలకు ఎగబాకి ఆరో ర్యాంక్‌కు చేరుకున్నాడు. కెరీర్‌లో అతడికిదే అత్తుత్తమ ర్యాంక్ గతంలో అతడు



ఏడోర్యాంక్‌లో నిలిచాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ క్వార్టర్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ విక్టర్ అక్సెల్సెన్ (డెన్మార్క్)పై సంచలన విషయం సాధించి సెమీస్ చేరిన ప్రణయ్ .కున్లావత్ వితిద్సన్ (థాయ్‌లాండ్ )చేతిలో ఓడి కాంస్యతో సరిపెట్టుకున్నాడు. ఇక, పురుషుల సింగిల్స్‌లో ఇతర భారత షట్లర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. లక్ష్యసేన్ ఒకస్థానం నష్టపోయి 12వ స్థానంలో నిలిచాడు. కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ ఛాంపియన్స్‌లో మొదటిరౌండ్‌లోనే నిష్క్రమించినా 20వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మహిళా సింగిల్స్‌లో పివిసింధు ఒకస్థానం ఎగబాకి 14వ ర్యాంక్‌లో నిలిచింది. రెండుసార్లు ఒలింపిక్స్ పతకాలు సాధించిన సింధు ఈఏడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఒక్క విజయమైనా సాధించకుండానే ఇంటిముఖం పట్టింది. తొలిరౌండ్‌లో బైలభించడంతో నేరుగా రెండోరౌండ్‌లో ఆడేందుకు అవకాశం దక్కించుకున్న సింధు..నొజోమి ఒకుహర (జపాన్)తో మ్యాచ్‌లో ఒక్కగేమ్ అయినా నెగ్గకుండానే పరాజయం పాలైంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ –చిరాగ్ ద్వయం ప్రపంచ రెండోర్యాంకు నిలబెట్టుకోగా మహిళా డబుల్స్ గాయత్రి గోపిచంద్ –ట్రీసా జాలీ జోడి రెండు స్థానాలు మెరుగై 17వ ర్యాంకు దక్కించుకుంది.

## మెదటిరెండు మ్యాచ్‌లకు కె.ఎల్ రాహుల్ దూరం



**హైదరాబాద్, ఆగస్టు 29:** నేటినుంచి ఆసియాకప్ 2023 పోటీలు ప్రారంభం కానున్నాయి. వికెట్ కీపర్ కెఎల్ రాహుల్ ఐపిఎల్‌లో గాయపడినా ఆసియాకప్‌లో జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే ఈటోర్నిలక్ష మొదటిరెండు మ్యాచ్‌లకు కెఎల్ రాహుల్ అందఉబాటులో ఉండట్లేదు. ఈవిషయూన్ని ప్రధాన కోచ్ రాహుల్ ద్రవీడ్ వెల్లడించారు. కెఎల్ రాహుల్ వేగంగా కోలుకుంటున్నాడు. కానీ , పాకిస్థాన్ ,నేపాల్‌తో జరిగే మొదటిరెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు "అని పేర్కొన్నాడు. అసియా కప్‌లో భారత్ ...సెప్టెంబర్ 2న పాకిస్థాన్‌తో , అదెనెల 4న నేపాల్‌తో తలపడనుంది. ఆసియాకప్ జట్టును ప్రకటించినప్పుడు కెఎల్‌రాహుల్ చిన్నగాయంతో బాధపడుతున్నాడని ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈసారి ఆసియాకప్‌కు పాకిస్థాన్ ,శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాక్‌లో నాలుగు మ్యూచ్‌లు సెప్టెంబర్ 6నుంచి ఉంటాయి. సెప్టెంబర్ 17న ఫైనల్ మ్యూచ్ ఉంటుంది.

ఆట





# నేటి నుంచి ఆసియా కప్ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మినీ టోర్నీకి సర్వం సిద్ధమైంది. ఆసియా ఖండంలోని ఆరు దేశాలు తలపడే ఆసియా కప్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. తొలిసారి 1984లో మొదలైన ఆసియా కప్ ఎన్నో కష్టాలను ఓర్చి మరీ ముందుకు సాగుతోంది. దాదాపు 40 ఏళ్ల కిందట మొదలై..అడ్డంకులు ఎదురైనా తన ఉనికిని కాపాడుకుంటూ ముందుకు సాగుతోంది. ఆసియా దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకోనేలా ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆలోచనల నుంచి పుట్టుకొచ్చిందే ఈ మినీ టోర్నీ. తొలుత కేవలం మూడు జట్లతోనే ప్రారంభమై..ప్రస్తుతం ఆరు టీమ్‌లతో నిర్వహించే స్థాయికి ఎదిగింది. ప్రతి రెండేళ్లకొకసారి ఆసియా కప్‌ను నిర్వహించాలని తొలుత భావించినా..కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల వాయిదా పడిన సందర్భాలు ఉన్నాయి. మరి ఇలాంటి మినీ టోర్నీ ఎప్పుడెప్పుడు జరిగింది..అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లు ఎవరు?

తొలిసారి 1984లో ఆసియా కప్ ప్రారంభమైంది. ఆ తర్వాత 1986, 1988, 1990 వరకు ప్రతి రెండేళ్లకొకసారి నిర్వహించేవారు. అయితే, దాదాపు ఐదేళ్ల తర్వాత 1995లో మళ్లీ టోర్నీ పునర్‌ప్రారంభమైంది. మళ్లీ రెండేళ్లకు 1997లో జరిగిన టోర్నీని.. మూడేళ్ల వ్యవధి తర్వాత 2000వ సంవత్సరంలో నిర్వహించారు. వివిధ కారణాల వల్ల టోర్నీని 2004లో నిర్వహించారు. మరో నాలుగేళ్లకు 2008లో జరిగిన ఆసియా కప్ ఆ తర్వాత ప్రతి రెండేళ్లకొకసారి 2010, 2012, 2014, 2016 నిర్వహించారు. మళ్లీ నాలుగేళ్ల వ్యవధి వచ్చేయడంతో 2022లో ఆసియా కప్‌ను నిర్వహించారు. కేవలం రెండుసార్లు మాత్రమే 2016, 2022లో టీ20 ఫార్మాట్‌లో ఆడారు.

**కెప్టెన్‌గా ధోనీ..ప్లేయర్‌గా మహేల...**

ఇప్పటి వరకు జరిగిన టోర్నీల్లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్ మహేల జయవర్దెనె. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడాడు. ఆ తర్వాత సనత్ జయసూర్య 25 మ్యాచ్‌లు ఆడి 1220 పరుగులు చేశారు. ఇతే ఆసియా కప్‌లో టాప్ స్కోరర్. ఇక కెప్టెన్‌గా ఎక్కువ మ్యాచ్‌లకు నాయకత్వం వహించిన రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉంది. ఆసియా కప్‌లో భారత్ ఆడిన 14 మ్యాచులకు కెప్టెన్సీ చేపట్టారు. రోహిత్‌శర్మ ప్లేయర్‌గా ఇప్పటి వరకు 22 మ్యాచ్‌లు ఆడాడు.ఇందులో గతేడాది కెప్టెన్‌గా చేసిన ఐదు మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఈసారి కూడా రోహిత్ నాయకత్వంలోనే భారత్ ఆడనుంది.

**అత్యధికంగా మ్యాచ్‌లు ఆడిన భారత క్రికెటర్లు వీరే..**

-క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇప్పటి వరకు భారత్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడాడు. సచిన్ 23 మ్యాచ్‌లు 971 పరుగులు సాధించాడు. ఇవన్నీ వన్డేలు కావడం విశేషం.

-ప్రస్తత కెప్టెన్ రోహిత్‌శర్మ ఆసియా కప్‌లో 22 వన్డేలు ఆడాడు. అయితే మరో పది మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్‌లో ఆడటం విశేషం. అన్ని మ్యాచ్‌లను లెక్కలోకి తీసుకుంటే మహేల జయవర్తెనె (28 మ్యాచ్) కంటే రోహిత్ శర్మనే అత్యధిక మ్యాచ్‌లు ఆడినట్లు

-కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోని 19 వన్డేలు, ఐదు టీ20లు ఆడాడు. ఇందులో 14 వన్డేలకు కెప్టెన్‌గా చేశాడు. ఐదు టి20లూ అతడి సారథ్యంలోనే టీమ్‌ఇండియా తలబడంది.

-మాజీ కెప్టెన్ అజారుద్దీన్ కూడా 18 ఆసియా వన్డే మ్యాచ్‌లు ఆడాడు. మిడిలార్డర్‌లో వచ్చే అజారుద్దీన్ మొత్తం 468 పరుగులు చేశారు. కొన్ని మ్యాచ్‌లకు సారథిగా వ్యవహరించాడు.

-స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే ఆసియా కప్‌లో 15 మ్యాచ్‌లు ఆడాడు. అయితే, ఇక్కడ కుంబ్లే ప్రదర్శన ఏమంత గొప్పగా లేదు. కేవలం 14 వికెట్లను మాత్రమే పడగొట్టాడు.

-ప్రస్తుత ఆసియా కప్ జట్టులో ఉన్న రవీంద్ర జడేజా ఇప్పటి వరకు 14 వన్డేలు ఆడాడు. ఆల్‌రౌండర్ పాత్ర పోషించే జడ్డూ 157 పరుగులు, 19 వికెట్లు తీశాడు. ఈసారి కప్‌ను సాధించడంలో జడేజా కీలక పాత్ర పోషించాలని అభిమానులు ఆశిస్తున్నారు. అలాగే ఏడు టీ20లూ అడాడు.

-ప్రస్తుత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ (13)తోపాటు గౌతమ్ గంభీర్, సౌరభ్ గంగూలీ, వీరేంద్ర సెహ్వాగ్ కూడా పదమూడేసి మ్యాచ్‌లు ఆడాడు. ఇర్ఫాన్ పఠాన్ (12), దినేశ్ కార్తిక్ (12)లు తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

-టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 11 వన్డేలు ఆడాడు. మరో పది టీ20ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో కొన్ని మ్యాచ్‌లకుఉ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వన్డేల్లో మొత్తం 613 పరుగులు చేసిన విరాట్ ఈసారి మరింత దూకుడుగా ఆడతాడనడంలో సందేహం లేదు.

# ప్రపంచ పోలీసు క్రీడల్లో ఐదు పతకాలు సాధించిన మహిళా డిసిపి శ్రీబాల

## ఘనంగా సత్కరించిన డిజిపి అంజనీ కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కెనెడాలోని విన్నిపెగ్‌లో జూలై 28వ తేదీ నుంచి ఆగస్టు ఆరవ తేదీ వరకు జరిగిన ప్రపంచ పోలీసు, అగ్నిమాపక విభాగం క్రీడల్లో రాచకొండ కమిషనరేట్‌లో రోడ్ సేఫ్టీ విభాగం డిసిపిగా వున్న శ్రీబాల ఐదు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శ్రీబాలను మంగళవారం నాడు డిజిపి అంజ నీ కుమార్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. తెలంగాణకు చెందిన మహిళా డిసిపి ప్రపంచ పోలీసు క్రీడల్లో పోటీపడి ఐదు పతకాలు సాధించడంపై డిజిపి ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో శ్రీబాల మరిన్ని పతకాలు సాధించి తెలంగాణ పోలీసు శాఖ పేరును మరి ంత ఎత్తుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా డిజిపి ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన ఎనిమిది వేల మందికి పైగా పోలీసు, అగ్నిమాపక వి భాగాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో డిసిపి శ్రీబాల టేబుల్ టెన్నిస్‌లో 40 ఏళ్లు పైబడిన విభాగంలో మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకాలు, సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం, బ్యాట్మింటన్‌లో 40 ఏళ్లు పైబడిన విభాగంలో సింగిల్స్‌లో బంగారు పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించారు. కాగా 2022లో ప్రపంచ పోలీసు క్రీడల్లో శ్రీబాల టేబుల్ టెన్నిస్‌లో రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు సంక్షేమ క్రీడల విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



ఐదు పతకాలు సాధించిన మహిళా డిసిపి శ్రీబాలను సత్కరిస్తున్న తెలంగాణ డిజి పి అంజనీ కుమార్

# బైజూస్ నుంచి ఉన్నతోద్యోగులు ఔట్

**బెంగళూరు, ఆగస్టు 29:** ఆర్థిక కష్టాలతో సతమత మవుతున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. సంస్థ 'చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సిబిఒ)' ప్రత్యూష అగర్వాల్ సహా మరో ఇద్దరు ఉన్నతోద్యోగులు రాజీనామా చేశారు. బైజూస్ వ్యాపారం, కార్య కలాపాలను పునర్ వ్యవస్థీకరిస్తున్నట్లు కంపెనీ అధికార ప్రతినిధి మంగళవారం వెల్లడించారు. ప్రత్యూష 2022 ఫిబ్రవరిలో బైజూస్‌లో చేరారు. అంతకుముందు ఆమె జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేశారు. మరో ఇద్దరు ఉన్నతోద్యోగులు హిమాన్షు బజాజ్, ముకుట్ దీపక్ కూడా కంపెనీని వీడారు. ఒకప్పుడు భారత్‌లో అత్యంత విలువైన అంకుర సంస్థగా ఉన్న బైజూస్ గత కొంతకాలంగా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేస్తోంది. అందులో భాగంగా నాలుగు బిజినెస్ విభాగాలను కె–10, ఎగ్జామ్ ప్రెప్ అనే రెండు భాగాలుగా మార్చారు. గత కొంతకాలంగా ఆర్థిక కష్టాల తో పాటు పలు న్యాయపరమైన చిక్కులు కూడా బైజూస్‌ను చుట్టుముట్టాయి. కరోనా నుంచి కోలుకోవడంతో ఆన్‌లైన్ విద్యకు గిరాకీ తగ్గుతున్న తరుణంలో ఈ పరిణా మాలు చోటు చేసుకున్నాయి. దీంతో కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో ఈ యేడాది అనేక మంది ఉద్యోగులను కంపెనీ తొలగిం చింది. 2025 వరకు కొనసాగాల్సిన ఆడిట్ సంస్థ డెలాయిట్ కూడా మధ్యలోనే నిష్క్ర మించింది. అంతర్గతంగా పాలనాపరమైన లోపాల ను అధిగమించేందుకు ప్రముఖ వ్యాపారవేత్త మోహన్‌దాస్ పాయ్, ఎస్‌బిఐ, మాజీ చైర్మన్ రజనీష్ కుమార్‌తో కంపెనీ ఈ సలహా మండలిని ఏర్పాటు చేసింది.

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** విద్యుత్ వాహ నాలకు ఆదరణ పుంజుకుంటున్న నేపథ్యంలో వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సంస్థ నుంచి వచ్చే ప్రయాణికుల విద్యుత్ వాహనాను 'టాటాడాట్‌ఈవీ' పేరిట తీసుకు రానున్నట్లు ప్రకటించింది. 2026 నాటికి పది రకాల విద్యుత్ వాహనాలను విడు దల చేయాలని కంపెనీ ఇప్ప టికే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈవీలకు ఆదరణ పెరుగుతున్న నేప థ్యంలో వినియోగదారు లు కొత్తదనాన్ని కోరుకుం టున్నారని టాటా మోటార్స్ తెలిపింది. ఈనేపథ్యంలో బ్రాండ్ నుంచి కార్లలోని ఫీచర్ల వరకు అన్నీ కొత్తగా ఉండాలని ఆశిస్తున్నారని వివరించింది. టాటాడాట్‌ఈవీ అనే కొత్త బ్రాండ్ తమ విద్యుత్ వాహన వ్యాపారా నికి కొత్త గుర్తింపునిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. దీంతో తాము కొత్త శకంలోకి

## కొత్త బ్రాండ్‌తో టాటా 'ఈవీ'లు

అడుగుపెడుతున్నట్లు 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ' మార్కెటింగ్ విభాగాధిపతి వివేక్ శ్రీవాస్తవ అన్నారు. టాటా మోటార్స్‌కు అనుబంధ సంస్థగా ఉన్న 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్' 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా పది కొత్త విద్యుత్ వాహనాలను తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచించింది. వీటితో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ వాహనాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. 2023 నాటికి తమ వాహన విక్రయాల్లో సగం వాటా ఎలక్ట్రిక్ వాహనాలదే ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఈ కంపెనీ నెక్సాన్, టియాగో, టిగోర్, ఎక్స్‌ప్రెస్–టి వంటి మోడళ్లలో విద్యుత్ వేరియంట్లను విక్రయిస్తోంది.

**టోక్యో, ఆగస్టు 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా జపాన్‌లోని తమ 14 తయారీ కేంద్రాలను మంగళవారం మూసివేసింది. విడిభాగాల ఆర్డర్లను పర్యవేక్షించే కంప్యూటర్ వ్యవస్థలో లోపం తలెత్తడమే అందుకు కారణమని కంపెనీ తెలిపిం ది. ప్రాథమిక పరిశీలన తర్వాత ఇది

## టయోటా తయారీ ప్లాంట్ల మూసివేత..

సైబర్ దాడి కాకపోవచ్చునని సంస్థ ఓ అంచ నాకు వచ్చింది. అయితే ఈ సాంకేతిక లోపా నికి కారణ మేంటనే విషయంపై విచారణ జరుపు తున్నామని తెలిపింది. తయారీ కార్యకలాపాలను తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారనే విషయాన్ని మాత్రం టయోటా స్పష్టంగా వెల్లడించలేదు. ఏయే మోడల్ కార్ల తయారీ నిలిచి పోయిందో చెప్పడానికి నిరాకరించింది.



ఆసియాలో పలు దేశాల్లోని టయోటా తయారీ కేంద్రాల్లో ఇప్పటికే ఉత్పత్తి నెమ్మదిగా సాగుతోంది. కరోనా ఆంక్షలు, సెమీ కండక్టర్ల కొరతతో తయారీ నెమ్మదించింది. గతంలోనూ ఓ సారి టయోటా ఇదే తరహాలో తయారీని నిలిపి వేసింది. అప్పుడు దాదాపు 13వేల కార్లను తయారు చేయగలిగే సమయాన్ని నష్టపోయినట్లు కంపెనీ అప్పట్లో ప్రకటించింది. విడిభాగాలు సరఫరా చేసే ఓ కంపెనీ అంతర్గత సాఫ్ట్‌వేర్‌పై సైబర్‌దాడి జరగటమే అప్పటి మూసివేతకు కారణం.

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఈ యేడాది జనవరి నెలలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోప ణలపై సెబి విచారణ చేస్తోంది. ఇందులో అదానీ గ్రూప్ స్టాక్ మానిప్యులేషన్, మోసపూరిత లావాదేవీలు, ఇతర అంశాలను ఎత్తిచూపింది. ఈ విచారణపై ఆగస్టు 25న సెబి

# సుప్రీంలో అదానీ కేసు విచారణ వాయిదా!

కోర్టుకు తన స్టేటస్ రిపోర్ట్ సమర్పించిన విషయం విదితమే. అయితే మార్కెట్ రెగ్యులేటర్ సెబి సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌కు సంబంధించి అదానీ–హిండెన్‌బర్గ్ కేసులో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ దాఖలైన విచారణను కొనసాగిస్తోంది. తొలుత సుప్రీం ధర్మాసనం ఆగస్టు 14లోపు దర్యాప్తు నివేదికను సమర్పించాలని కోరగా, సెబి అందుకు అదనంగా మరో 15 రోజుల పాటు గడువును కోరింది. సెబి నివేదిక లోని అంశాలు ఇంతవరకు బహిరంగ పరచబడలేదు. అయితే అదానీ గ్రూప్ కార్యకలా పాల్లోని వివిధ అంశాలకు సంబంధించి మొత్తం 24 పరిశోధన లను కలిగి ఉన్న విస్తృతమైన దర్యాప్తు పురోగతిపై సెబి దర్యాప్తు పత్రం వెలుగునిస్తుందని వివిధ నివేదికలు తెలిపాయి. మొత్తం 24 పరిశోధనల్లో 22 ఇప్పటికే వాటి ముగింపుకు చేరుకున్నాయి. ఫలితంగా తుది విచారణ నివేదికలు జారీ చేయబడ్డాయి. సమ్మేళనంలో విదేశీ పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టడం వెనుక ఉన్న అసలు యజమానులపై 5 టాక్స్ హెవెన్స్ నుంచి అందాల్సిన సమాచారం కోసం వేచి ఉన్నట్లు సెబి సుప్రీంకోర్టుకు తెలిపింది. విదేశీ రెగ్యులేటర్ల నుంచి ముఖ్యమైన సమాచారాన్ని స్వీకరించడంపై మధ్యంతర నివేదికకు సంబంధించిన చర్య కొన సాగుతోంది. ఈ కీలకమైన విదేశీ డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత తన చర్యలను ఖరారు చేస్తామని సెబి వెల్లడించింది. సెబి దర్యాప్తు ప్రారంభ దశలో అదానీ సంస్థలకు సంబంధించిన 13 అంతర్జాతీయ సంస్థలపై దృష్టిసారించింది.



**ముంబై, ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాలతో ముగిసాయి. దీంతో వరుసగా రెండో రోజూ లాభాలు నమోదయ్యాయి. ఉదయమే స్వల్ప లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, చివరికి సెన్సెక్స్ 79.22 పాయింట్లు పెరిగి 65,075.82 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 36.60 పాయింట్లు పుంజుకొని 19,342.65 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ హిందూస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు, ఐటిసి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన 21.6 లక్షల షేర్లు మంగళవారం చేతులు మారాయి. కంపెనీ షేరు విలువ 5.98శాతం క్షీణించి రూ.86.55 వద్ద నిలిచింది. యుఎఇ కేంద్రంగా పనిచేస్తున్న వస్త్ర తయారీ కంపెనీ అట్రాకోను గోకల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్ 55 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనుంది. ఈ నేపథ్యంలో గోకల్ దాస్ షేరువిలువ 20శాతం పెరిగిరూ.735.35 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. హీరోమోటో కార్ప్ మంగళవారం కరిజ్మా ఎక్స్‌ఎంఆర్ బైక్‌ను విడుదల చేసింది. కంపెనీ షేరు 1.80 శాతం పెరిగి రూ.2,984.55 వద్ద నిలిచింది.





**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కరోనా పరిస్థితుల కారణంగా కార్పొరేట్ సంస్థలు ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోం చేసేందుకు అనుమతించాయి. ప్రస్తుతం కరోనా ప్రభావం తగ్గుముఖం పట్టడంతో వారు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని సంస్థలు సూచిస్తున్నాయి. అయితే కొన్ని సంస్థల ఉద్యోగులు మాత్రం కంపెనీ ఆదేశాలను పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే ఆయా సంస్థలు ఉద్యోగులకు ఆదేశాలు జారీచేస్తున్నాయి. తాజాగా అమెజాన్ సిఇఒ యాండీ జెస్సీ ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేశారు.

## వారానికి 3 రోజులు ఆఫీస్‌కు రావాల్సిందే: అమెజాన్ హెచ్చరిక

వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. 'ఇకపై వర్క్ ఫ్రమ్ హోం చేయడం కుదరదు. వారంలో మూడు రోజులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలి. ఇది సంస్థ నిబంధన. ఈ నియమావళి పాటించడం ఇష్టం లేని వారు సంస్థ నుంచి వెళ్లిపోవచ్చు' అని కంపెనీ అంతర్గత సమావేశంలో ఉద్యోగులకు హెచ్చరికలు జారీచేసింది. ఈ యేడాది ఫిబ్రవరిలోనే ఉద్యోగులు మే నెల నుంచి వారంలో మూడు రోజులు కార్యాలయాలకు రావాలని అమెజాన్ సూచించింది. అయితే కంపెనీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అప్పట్లో కొంత మంది ఉద్యోగులు రాజీనామా చేశారు. దీంతో కంపెనీ ఆ నిర్ణయంపై కాస్త వెనక్కి తగ్గినా, మరోసారి ఉద్యోగులు ఆఫీసుకు రావాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.